సాక్షి 24|7

భద్రాద్రి కొత్తగూడెం

శనివారం 6-1-2018

ఓసీలకు వ్యతిరేకంగా పోరు

ఓపెన్ కాస్ట్‌ల వ్యతిరేక పోరాట కమిటీ పిలుపు

-గుండాల

...వివరాలు 10లో



బిర్రులో కోడి పందెం వేస్తున్న దృశ్యం(ఫైల్)

ఈ నెల 3వ తేదీన కోడిపందేల విషయమై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. పందేలు జరగడానికి వీల్లేదని, కోర్టు ఆదేశాలంటే లెక్కలేకుండా పోయిందని వ్యాఖ్యానించింది. ఈ విషయమై పకడ్బందీగా వ్యవహరించాలని, చేతకాకుంటే జిల్లా ఉన్నతాధికారులను మార్చాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తామని తెలిపింది. అయినా పందేల నిరోధానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు కనిపించడంలేదు.

సంక్రాంతి వస్తోంది. బిర్రు పిలుస్తోంది. పందెంకోడి తరలిపోతోంది. జిల్లా సరిహద్దున ఉన్న పశ్చిమ గోదావరి(ఏపీ) జిల్లాలో నిర్వాహకులు డెన్‌లను సిద్ధం చేస్తున్నారు. బెట్టింగ్ బంగార్రాజులు రూ.కోట్లతో రెడీ అవుతున్నారు. నిరోధించాల్సిన అధికారులు చేష్టలుడిగి చూస్తున్నారు.

రంజు మీద పుంజు

- బిర్రులకు పందెంకోళ్లతో తరలివెళ్తున్న రాయుళ్లు
- అశ్వారావుపేట, దమ్మపేట నుంచి ఇప్పటికే 2 వేల పుంజులు..
- ప్రధాన రహదారి పక్క నుంచి స్థావరాలకు చేరిక
- హైకోర్టు ఆదేశించినా చర్యలు మొదలుపెట్టని అధికారులు

సాక్షి, కొత్తగూడెం:

సంక్రాంతి పండగకు ముందే జిల్లా సరిహద్దుల్లో కోడిపందేల సందడి షురువైంది. కోళ్లను అశ్వారావుపేట పరిసర ప్రాంతాల నుంచే ఎక్కువగా తీసుకెళ్తున్నారు. ప్రతీ సంవత్సరం పశ్చిమ గోదావరి జిల్లాలో భీమవరం మండలం వెంప గ్రామం వద్ద నిర్వహించే డెన్‌కు ఇక్కడి నుంచే 40 శాతం పందెం కోళ్లను తీసుకెళ్లడం గమనార్హం. జంగారెడ్డిగూడెం మండలం శ్రీనివాసపురం వద్ద

- మిగతా 2లో..



పాల్వంచ జూనియర్ కళాశాల తరగతి గదిలో మూలన ఉన్న ప్రయోగ సామగ్రి

ప్రయోగ పరీక్ష

- ప్రభుత్వ కళాశాలల్లో అరకొర వసతులతో ఇక్కట్లు
- ప్రైవేట్ కళాశాలల్లో నామమాత్రంగా బోధన
- ఫిబ్రవరి 1 నుంచి ప్రాక్టికల్స్ ప్రారంభం
- జిల్లాలో హాజరుకానున్న 4,937 మంది విద్యార్థులు

కొత్తగూడెం:

ఫిబ్రవరి 1 నుంచి జరగబోయే ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు విద్యార్థులకు పరీక్షగా మారనున్నాయి. జిల్లాలో 14 ప్రభుత్వ, 7 ట్రైబల్ వెల్ఫేర్, 4 సోషల్ వెల్ఫేర్, 40 ప్రైవేట్ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. వీటి నుంచి ప్రథమ సంవత్సరం విద్యార్థులు 2,502 మంది, ద్వితీయ సంవత్సర విద్యార్థులు 2,435 మంది.. మొత్తం 4,937 మంది ఈ పరీక్షలు రాయనున్నారు. ఇందుకోసం 24 కేంద్రాలు ఏర్పాటు చేశారు. అత్యధిక ప్రభుత్వ కళాశాలల్లో అరకొర వసతుల నడుమనే విద్యార్థులకు ప్రయోగ విద్యను

- మిగతా 2లో..

‘ఉపాధి’లో పారదర్శకత..

- పని ప్రదేశాల్లో సమగ్ర సమాచారం
- ఉపాధి బోర్డుల ఏర్పాటుకు శ్రీకారం

2లో



పని ప్రదేశంలో ఏర్పాటు చేసిన సమాచార బోర్డు –దుంపపల్లి

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ట్రైకార్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు



–దమ్మపేట

ఆదివాసీ వాలీబాల్ టోర్నీ షురూ..

-16లో

రంజు మీద పుంజు

ఏర్పాటు చేసే డెన్‌కు మొత్తం కోళ్ల అశ్వారావుపేట మండలం నుంచి వెళ్తాయి. భీమవరం, జంగారెడ్డిగూడెం మండలాలతో పాటు జీలుగుమిల్లి, బుట్టాయిగూడెం, చింతలపూడి, టి.నర్సాపురం, వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లో కూడా పందేలు జరుగుతాయి. ఈ డెన్‌లకు ఇప్పటికే భద్రాద్రి జిల్లా నుంచి ఈ వారంలో 2వేలకు పైగా కోళ్లను పందెంరాయుళ్లు తరలించినట్లు ఓ అంచనా. మరో 2వేలకు పైగా వెళ్లే అవకాశం ఉందని తెలుస్తోంది.

వెళ్లేదిలా..

అశ్వారావుపేట–రాజమండ్రి ప్రధాన రహదారికి సమాంతరంగా గ్రామీణ ప్రాంతాల నుంచి వెళ్లే అంతర్గత రహదారుల ద్వారా కోళ్లతో పాటు పందెంరాయుళ్లు తరలివెళుతున్నారు. గత ఏడాది అశ్వారావుపేట పోలీసులు పట్టుకోవడంతో ఈసారి ముందే తరలివెళ్తున్నారు. ఇక పందేలకు చివరి నిమిషంలో మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు, సెలబ్రిటీలు సైతం హాజరుకావడం సాధారణమే.

అశ్వారావుపేటలోనే పెంపకం..

పశ్చిమ గోదావరి జిల్లాలో ఉష్ణోగ్రత ఎక్కువగా ఉండడంతో పందెం కోళ్లను జిల్లాలోని అశ్వారావుపేట, దమ్మపేట మండలాలతో పాటు, ఆంధ్రాలో కలిసిన వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లో ఏడాది పొడవునా ప్రత్యేక పెంపకందారులు(పనివాళ్ల)తో పెంచుతారు. ఇక్కడ అటవీ ప్రాంతం ఎక్కువగా ఉండి చల్లటి వాతావరణం ఉండడంతో పెంపకానికి ఈ ప్రాంతం ఎంచుకుంటారు. ఇలా పెంచిన కోళ్లకు పౌరుషం ఎక్కువగా ఉంటుందని 'కుక్కుట శాస్త్రం' చెబుతోందని పందెంరాయుళ్లు అంటుంటారు. కోడిపందేల్లో గెలుపును ప్రతిష్టగా భావించే కొందరు భారీగా ఖర్చు చేసి వందల సంఖ్యలో కోళ్లను పెంచుతున్నారు.

డెన్ నిర్వాహకులకు పదిశాతం..

పందెం రాయుళ్లు పశ్చిమగోదావరి జిల్లాలో కోడిపందేల డెన్‌లకు వెళ్లి అక్కడ ఉన్నవాటిల్లో ప్రత్యేకంగా బిర్రు(కోళ్లు కొట్లాడుకునే స్థలం)ను కొనుగోలు చేస్తారు. పందెం కనీసం రూ.లక్ష ఉంటుంది. బిర్రును కొనుక్కునే ఇద్దరు వ్యక్తులు 100 జోడీలతో పందేలు వేసి రూ.కోటి జూదంలో పెడతారు. ఎవరు గెలిచినా డెన్ నిర్వాహకులకు 10శాతం ముట్టజెబుతారు. ఇక పందెంలో గెలిచిన కోడిని తరువాతి ఏడాదికి మళ్లీ మళ్లీ సిద్ధం చేస్తారు. గెలిచిన కోడిని మేలుకోడి అంటారు. ఓడిన కోడిని చావుకోడి అంటారు. ఓడిన కోడిని గెలిచినవాడికివ్వాలి. దీన్ని అక్కడే తింటారు. ఓడిన కోడి తొడమున్కను కోజా అంటారు. బరువు తక్కువ ఉన్న కోళ్లకు కత్తులు కట్టకుండా పందెం వేస్తారు. ఈ కోళ్లకు ధర ఎక్కువగా ఉంటుంది.

పెద్దల కోళ్లు.. పోలీసులకు దొరకవు..

భద్రాద్రి జిల్లా నుంచి ఆంధ్రప్రదేశ్‌కు తరలించే పందెం కోళ్ల పట్టివేతలోనూ మాయపేలాలే. చిన్న చిన్న పందేలు వేసే సాధారణ కోళ్లు తప్ప ఇప్పటివరకు బడాబాబులు పెంచిన కోళ్లను పోలీసులు పట్టుకున్న దాఖలాలు మాత్రం లేవు. బిర్రులో పందెం వేసేవారితో పాటు పైపందెం వేసేవాళ్ల సంఖ్య కోకొల్లలుగా ఉంటుంది. కోడి పందేలను చూడడానికి వెళ్లేవారు ఈ పైపందేలను వేస్తారు. ఈ పందేలు కనీసం రూ.2వేల నుంచి మొదలవుతాయి. పశ్చిమగోదావరి జిల్లాలో కోడిపందేల డెన్ వద్ద గెలిచిన ఆనందంలో ఖమ్మం పట్టణంలోని జూబ్లీపురాకు చెందిన దయాకర్ అనే వ్యక్తి ఎయిర్‌గన్‌ను గాలిలోకి పేల్చడంతో అక్కడ కేసు కూడా నమోదైంది.

'ఉపాధి'లో పారదర్శకత

చుంచుపల్లి: మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనుల్లో మరింత పారదర్శకత పాటించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే ప్రతీ సంవత్సరం పనులపై సామాజిక తనిఖీ చేపడుతున్నారు. గ్రామసభలు, మండల స్థాయిలో ప్రజావేదికలను నిర్వహిస్తున్నారు. అవినీతి అక్రమాలు జరిగితే గుర్తించి తగిన చర్యలు తీసుకుంటున్నారు. తాజాగా పని ప్రదేశాల్లో చేపట్టిన పనుల వివరాలను తెలిపే బోర్డులు ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలకు ఉపక్రమించారు. జిల్లాలో 2016–17, 2017–18 ఆర్థిక సంవత్సరాల్లో 2 లక్షల మంది కూలీలు ఉపాధి పనుల్లో పాల్గొన్నారు. వీరిలో 1,96,000 మంది కూలీలు జాబ్ కార్డులను కలిగి ఉన్నారు. 2017–18లో 54 లక్షల పని దినాలను కల్పించాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటి వరకు 36 లక్షల పని దినాలను పూర్తి చేశారు. మరో 18 లక్షల పనిదినాలు కల్పించాల్సి ఉంది. కేంద్రం సుమారు రూ.106.83 కోట్లు మంజూరు చేయగా గత నవంబర్ వరకు రూ.52.26 కోట్ల విలువైన పనులు చేపట్టారు. ఉపాధి హామీ కింద జిల్లాలో 89,111 మరుగుదొడ్లను నిర్మిస్తున్నారు. శ్మశాన వాటికల కోసం ఉపాధి నుంచి రూ.10 లక్షలు కేటాయించారు. జిల్లా వ్యాప్తంగా 79 శ్మశాన వాటికలు నిర్మించాల్సి ఉంది. 266 పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణాలు, వంటషెడ్లు నిర్మిస్తున్నారు. పలు గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టారు. ఇలా వివిధ రకాల పనుల్లో పారదర్శకత పెంచేందుకు ఉపాధి బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. ఏ రైతు పొలాల్లో ఏ పనులు చేపట్టారో అక్కడే దిమ్మెను ఏర్పాటు చేసి వివరాలను నమోదు చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ బోర్డులను రూ.3000, రూ.2000, రూ.1000, రూ.350 వ్యయంతో నాలుగు రకాలుగా ఏర్పాటు చేస్తున్నారు. ఈ బోర్డులో మొత్తం 8 నుంచి 12 అంశాలను నమోదు చేస్తున్నారు. ఈ బోర్డులపై గ్రామానికి జారీ చేసిన జాబ్‌కార్డుల సంఖ్య, గ్రామంలో మొత్తం ఉపాధి కూలీల సంఖ్య, శ్రమశక్తి సంఘాల వివరాలు,కూలీల సంఖ్య, గ్రామంలో చేపట్టిన పనులు,పని దినాల వివరాలు, గ్రామంలో కూలీలకు చెల్లింపుల నిధుల వివరాలు, వివిధ సామాగ్రికి ఖర్చులు, మొత్తం ఖర్చుల వివరాలను నమోదు చేస్తున్నారు.

వివరాలు అందుబాటులో ఉండేలా చర్యలు



జిల్లా వ్యాప్తంగా ఉపాధిహామీ పథకంలో చేపడుతున్న పనుల్లో పారదర్శకతను పెంచేందుకు గ్రామాల్లో సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నాం. సమాచారం ఏర్పాటుతో ప్రజల్లో అపోహలు తొలగిపోయి జవాబుదారీతనం ఏర్పడుతుంది. అన్ని పంచాయతీల్లో సమాచారం అందరికీ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం.

–పి జగత్‌కుమార్‌రెడ్డి, డీఆర్‌డీఓ

ప్రయోగ 'పరీక్ష'

▶మొదటి పేజీ తరువాయి

బోధిస్తున్నారు. పరికరాలు, ప్రయోగ సామగ్రి ఉన్నా కళాశాలలో బోధనకు తగిన గదులు లేవు. దీంతో పాల్వంచ, భద్రాచలం ఇతర కొన్ని కళాశాలల్లో తరగతి గదులలోనే మూలకు ప్రాక్టికల్ సామగ్రిని పడేశారు. మరికొన్ని చోట్ల ఆరుబయటే ఉంచటంతో దుమ్ము, ధూళి కొట్టుకొనిపోయి దర్శనమిస్తున్నాయి. ప్రైవేట్ కళాశాలల్లో వసతులు ఉన్నప్పటికీ ప్రయోగ విద్యను బోధించడంలేదని విమర్శలు ఉన్నాయి. ప్రాక్టికల్స్ కేవలం అత్యధిక మార్కులను సాధించేందుకు మాత్రమే పనికొచ్చే ఓ సూత్రంగా యాజమాన్యాలు భావిస్తుండటంతో ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులకు 'ప్రయోగ విద్య'అందని మిథ్యగానే మిగులుతోంది.

జంబ్లింగ్ పద్ధతి లేకుండానే..

ఈ ఏడాది ఫిబ్రవరి 21 నుంచి 08 ప్రభుత్వ కళాశాలలు, 16 ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసి, జంబ్లింగ్ లేకుండానే పరీక్షలు నిర్వహించనున్నారు. వీటన్నింటిలో అత్యధిక కేంద్రాలలో సీసీ కెమెరాలు లేవు. సెల్ఫ్ సెంటర్‌లను ఆయా కళాశాలలోనే కేటాయించటంపై అక్రమాలకు ప్రభుత్వమే దారి చూపినట్లుందని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రాక్టికల్స్ మార్కులలో వచ్చే ప్రతి మార్కు కీలకం కావడం, ఆ మార్కులే ర్యాంకులను ప్రభావితం చేస్తుండటంతో ప్రాక్టికల్స్‌పై 'ప్రైవేట్ యాజమాన్యాలు'ఆది నుంచి ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తాయి. ప్రతీ విద్యార్థికి ఆయా సబ్జెక్టుల్లో నూరుశాతం మార్కులు వేయిస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. ఇందుకోసం విద్యార్థుల నుంచి ప్రత్యేక ఫీజులను వసూలు చేస్తారనే ఆరోపణలు వెల్లడవుతున్నాయి. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి పరీక్షలకు పకడ్బందీగా నిర్వహించాలని పలువురు కోరుతున్నారు.



ఆరు బయట దుమ్ము, ధూళితో ఉన్న ప్రయోగశాల బల్లలు

సీసీ కెమెరాలను తప్పనిసరిగా అమర్చాలి

ప్రయోగ పరీక్షలకు కేటాయించిన కేంద్రాలలో సీసీ కెమెరాలను తప్పనిసరిగా అమర్చాలి. ప్రతీ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్నాం. ప్రయోగ పరీక్షలను అవకతవకలు లేకుండా నిర్వహిస్తాం. ప్రతిభ ఉన్న విద్యార్థులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం.

–సావిత్రి,
జిల్లా ఇంటర్ నోడల్ అధికారిణి

కోర్టులో పోలింగ్ సందడి



తమకు ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న అభ్యర్థులు

- న్యాయవాద సొసైటీకి 12మంది డైరెక్టర్ల ఎన్నిక
- గోగుల బ్రహ్మయ్యకు అత్యధిక మెజార్టీ
- నేడు చైర్మన్ ఎన్నిక

ఖమ్మంలీగల్: న్యాయవాద సంక్షేమసంఘానికి శుక్రవారం జరిగిన ఎన్నికల్లో 23 మంది బరిలో నిలవగా..12 మంది విజయం సాధించారు. సీనియర్ న్యాయవాది గోగుల బ్రహ్మయ్య 212 ఓట్లు పొంది అత్యధిక మెజార్టీ సాధించారు. మిగిలిన వారిలో బారు రామయ్య 192, కొండపల్లి జగన్ 187, యడ్లపల్లి రమేష్ 175, కొత్తా వెంకటేశ్వరరావు 172, పాముల దానయ్య 161, అమీర్‌ఖాన్ 159, రాజశేఖర్‌రెడ్డి 154, సరిత 152, అనంత కోటేశ్వరరావు 147, శ్రీనివాస చంద్రశేఖర్ 137, పసుపులేటి శ్రీనివాస్ 134 ఓట్లు సాధించి డైరెక్టర్లుగా ఎన్నికయ్యారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నం 2:30 గంటల వరకు కొనసాగింది. దాదాపు 97శాతం ఓట్లు పోలయ్యాయి. పోటీ రసవత్తరంగా సాగింది. మొత్తం 314 ఓట్లకు గాను 305 ఓట్లు పోలయ్యాయి. సాయంత్రం 4గంటలకు లెక్కింపు ప్రారంభమైంది. కొన్ని డైరెక్టర్ల స్థానాలకు లెక్కింపు సమయంలో ఉత్కంఠత ఏర్పడింది. విజయం సాధించిన వారికి న్యాయవాదులు శుభాకాంక్షలు తెలిపారు. మరోవైపు నేడు జరిగే చైర్మన్ ఎన్నిక రసవత్తరంగా మారే అవకాశముంది.

బాధిత మహిళలకు అండగా నిలవాలి

జిల్లా న్యాయ సేవాసంస్థ కార్యదర్శి వినోద్‌కుమార్

ఖమ్మంలీగల్: ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'సఖి' సంస్థ బాధ్యులు బాధిత మహిళలకు అండగా నిలవాలని జిల్లా న్యాయసేవాసంస్థ కార్యదర్శి వినోద్‌కుమార్ తెలిపారు. ఇటీవల నియమితులైన స్వచ్ఛంద సంస్థ బాధ్యులు శుక్రవారం న్యాయమూర్తిని కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..న్యాయ, పోలీసు, వైద్య సహాయం వంటివన్నీ 'సఖి' కేంద్రంలో లభ్యమవుతాయని తెలిపారు. సభ్యులు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. మహిళలకు, బాలికలకు అవసరమైనప్పుడు తక్షణం స్పందించి సాయం చేయాలని కోరారు. ఈ కేంద్రానికి సంబంధించి ఎలాంటి న్యాయసాయం అందించేందుకైనా న్యాయ సేవాసంస్థ సిద్ధంగా ఉంటుందన్నారు. 'సఖి' కేంద్రానికి వచ్చే కేసులకు సంబంధించి ఏమైనా కౌన్సెలింగ్ అవసరమైతే న్యాయ సేవాసంస్థకు పంపవచ్చని సూచించారు. కార్యక్రమంలో లలిత, సాయి సంగీత తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న న్యాయమూర్తి వినోద్‌కుమార్

గురువారం రాత్రి: 7.30 గంటల సమయం. ఆమె అప్పడే ఇల్లెందులో బస్సు దిగింది. కాకతీయ నగర్ వైపు నడుచుకుంటూ వెళుతోంది. ఆమెను ఆటో వెంబడించింది. కొలిమి కొట్టం వద్ద ఆమె పక్కగా ఆటో రావడం, అందులోని ఒకడు ఆమెను లోపలికి లాక్కోవడం, అది వేగంగా దూసుకెళ్లడం.. క్షణాల్లోనే జరిగింది. ఆమె పేరు బండారు పద్మ, వివాహిత, ప్రభుత్వ ఉద్యోగిని.

మొగుడు... యముడు..

శుక్రవారం ఉదయం: ఇల్లెందు–ఖమ్మం రహదారిలో ఐటీఐ ఉంది. దాని పక్క నుంచి మొట్లగూడెం రోడ్డులో కొంత దూరం వెళ్లాక, ఎడమవైపున మహిళ మృతదేహం ఉంది. ఆమె మరెవరో కాదు.. ముందు రోజు రాత్రి కిడ్నాపైన వివాహిత బండారు పద్మ. ఆమెను కిడ్నాప్ చేసింది, చంపింది మరెవరో కాదు.. కట్టుకున్న భర్తే. వాడికి బంధువులైన మరో ఇద్దరు సహకరించారు.



నిర్మానుష్య ప్రదేశంలో పద్మ మృతదేహం



మృతదేహాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ, సీఐ, ఎస్‌ఐలు

ఇల్లెందు:

ఇల్లెందులో దారుణం జరిగింది. వివాహితను ఆమె భర్తే కిడ్నాప్ చేసి, చంపేశాడు. రాత్రి వేళ అందరూ చూస్తుండగా మహిళను కిడ్నాప్ చేయడం, కిడ్నాపర్ ఆమె భర్తే కావడం, మరుసటి రోజున ఉదయం ఆమె మృతదేహం కనిపించడం.. ఇవన్నీ, ఇల్లెందు పట్టణంలో కలకలాన్ని, భయోత్పాతాన్ని సృష్టించాయి.

అసలేం జరిగింది..?

ఆమె పేరు బండారు పద్మ, భర్త పేరు బండారు ప్రభాకర్. ఖమ్మంలోని జిల్లాపరిషత్ కార్యాలయంలో ఆమె ఉద్యోగిని. రోజూ ఖమ్మం వెళ్లి వస్తోంది. ఈ దంపతుల మధ్య కొన్నాళ్లుగా గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే, ఆమె తన ఇద్దరు పిల్లలను తీసుకుని ఇల్లెందులోని కాకతీయ నగర్‌లోగల పుట్టింటిలో ఉంటోంది. గురువారం రాత్రి 7.00 గంటల సమయంలో ఖమ్మం బస్సులో వచ్చింది. ఇల్లెందులోని జగదాంబ సెంటర్‌లో దిగింది. కాకతీయ నగర్‌లోని తల్లి గారింటికి నడుచుకుంటూ వెళుతోంది. ఆమెను ఆటోలో ప్రభాకర్ వెంబడించాడు. అదే దారిలోగల కొలిమికొట్టం వద్ద ఆమెను ఆటోలోకి లాగేశాడు. ఆమె గట్టిగా కేకలు వేయడాన్ని, ఇందిరానగర్ వైపు ఆటో దూసుకెళ్లడాన్ని, ఆమె కాలికి ఉన్న కట్ షూ పడిపోవడాన్ని అక్కడున్న కొందరు గమనించి పోలీసులకు సమాచారమిచ్చారు.

రాత్రంతా పోలీసుల గాలింపు

ఇల్లెందు ఎస్సై కొమురెల్లి, పోలీసులు వేగంగా స్పందించారు. అన్నివైపులా విస్తృతంగా గాలించారు. ఆటో సమాచారం కోసం అడ్డాల్లో ఆరా తీశారు. వివరాలు తెలియలేదు. ఆమె పేరు పద్మ అని, భర్త పేరు ప్రభాకర్ అని, వారి మధ్య గొడవలు జరుగుతున్నాయని, ఆమెను అతడే కిడ్నాప్ చేశాడని.. ఇలా అన్ని వివరాలను వెంటనే సేకరించగలిగారు. ఆమెకు అతడు ప్రాణ హాని తలపెట్టే ప్రమాదముందని పసిగట్టారు. ఆమెను రక్షించేందుకు, కిడ్నాపర్‌ను పట్టుకునేందుకు రాత్రంతా ఇల్లెందు చుట్టుపక్కల అణువణువునా విస్తృతంగా గాలించారు.

నిర్మానుష్య ప్రదేశంలో మృతదేహం

పోలీసులు పసిగట్టినట్టే జరిగింది. ఆమెను వాడు చంపేశాడు. ఇల్లెందు–ఖమ్మం సరిహద్దుల్లో రోడ్డు పక్కన ఐటీఐ ఉంది. దాని పక్క నుంచి మొట్లగూడెం వైపు రోడ్డులో కొంత దూరం వెళ్లాక, ఎడమ వైపున దాదాపు వంద మీటర్ల దూరంలోగల నిర్మానుష్య ప్రదేశంలో పద్మ మృతదేహాన్ని పోలీసులు గురువారం ఉదయం గమనించారు. ఆ ప్రదేశాన్ని, మృతదేహాన్ని టేకులపల్లి సీఐ దోమల రమేష్, ఇల్లెందు ఎస్సై కొమురెల్లితో కలిసి డీఎస్పీ జి.ప్రకాశరావు పరిశీలించారు. అక్కడ విలేకరులతో ఆయన ఇలా చెప్పారు. ''పద్మ, ప్రభాకర్ మధ్య కొన్నాళ్లుగా గొడవలు జరుగుతున్నాయి. ఆమె తన పుట్టింటిలో ఉంటోంది. ఆమెపై అతడు కక్ష పెంచుకున్నాడు. మరో ఇద్దరితో కలిసి ఆమెను కిడ్నాప్ చేసి ఆటోలో తీసుకెళ్లాడు. ఆమె గట్టిగా కేకలు వేస్తుండడంతో ఆటోలోనే చున్నీతో మెడకు ఉరి బిగించి చంపి, ఇక్కడకు తీసుకొచ్చి పడేసి ఉంటారని భావిస్తున్నాం. నిందితులు పరారీలో ఉన్నారు. వారిని త్వరలోనే పట్టుకుంటాం''.

ప్రేమ - పెళ్లి - హత్య

- ఇల్లెందులోని కాకతీయ నగర్‌కు చెందిన పులిగండ్ల మల్లయ్య–పోషమ్మ దంపతుల కుమార్తె పద్మ. ప్రభుత్వ పాఠశాలలో ఆఫీస్ సబార్డినేట్(అటెండర్)గా పనిచేస్తున్న మల్లయ్య, అనారోగ్యంతో మృతిచెందటంతో ఆయన ఉద్యోగం కూతురు పద్మకు ప్రభుత్వ ఉద్యోగం (టేకులపల్లిలో పోస్టింగ్) వచ్చింది. రోజూ ఇల్లెందు నుంచి టేకులపల్లికి ఆటోలో వెళ్లి వస్తుండేది.
- ఈ క్రమంలోనే ఆటో డ్రైవర్ బండారు ప్రభాకర్‌తో ఏర్పడిన పరిచయం స్నేహంగా, ప్రేమగా మారింది. 12 ఏళ్ల క్రితం వీరికి ఇరు కుటుంబాల పెద్దలు వివాహం చేశారు. వీరికి ఇద్దరు పిల్లలు (జయేంద్ర, రిషిక) ఉన్నారు. కొన్నాళ్లకు టేకులపల్లి నుంచి ఖమ్మం జిల్లా పరిషత్ కార్యాలయానికి ఆమె బదిలీ అయింది.
- ''భార్య పద్మ సంపాదనతో అతడు ఖమ్మంలో రియల్ ఎస్టేట్ వ్యాపారంలోకి దిగాడు. ఒక అపార్ట్‌మెంట్, రెండు కార్లు కొన్నాడు. ఖమ్మంలోని ఓ మహిళతో అతడికి దాదాపుగా ఆరు నెలల కిందట వివాహేతర సంబంధం ఏర్పడింది. అప్పటి నుంచి అతడు తన భార్యను అనుమానిస్తూ, తరచుగా హింసించసాగాడు. ఆమె తట్టుకోలేక పోలీసులకు ఫిర్యాదు కూడా చేసింది. పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు. పెద్దలు కూడా పంచాయతీలు చేశారు. ఎవరెన్ని చెప్పినా, ఏం చేసినా ప్రభాకర్ మారలేదు. పద్మ తట్టుకోలేకపోయింది. అతడికి దూరంగా, ఇద్దరు పిల్లలతో కలిసి రెండు నెలల నుంచి తన పుట్టింటిలో ఉంటోంది. ఇక్కడి నుంచే ఖమ్మం రాకపోకలు సాగిస్తోంది. దీంతో భార్యపై కక్షగట్టాడు. తనతోపాటు ఉండకపోతే చంపేస్తానని బెదిరించాడు. అన్నంత పని చేశాడు'' (పద్మ తల్లి పోషమ్మ చెప్పిన వివరాలివి).

అమ్మను రోజూ కొట్టేవాడు

''ఖమ్మం జడ్పీ ఆఫీస్ వెనుక ఇంటిలో కిరాయికి ఉండేవాళ్లం. అక్కడ అమ్మను నాన్న రోజూ కొట్టేవాడు. మేం చూడలేకపోయేవాళ్లం. బడికి వెళ్లడం కూడా మానేశాం. బడికి రావట్లేదని టీచర్ అడిగితే సమాధానం చెప్పలేకపోయాం. అమ్మ బాధను చూడలేకపోయాం. ఎవరికి చెప్పాలో తెలియలేదు. ఒకసారి, ఇంట్లోని సామాన్లు ఎత్తుకెళ్లాడు. అప్పుడు, ఆ ఇల్లు ఖాళీ చేసి సామాన్లతో అమ్మమ్మ వద్దకు వచ్చాం. ఇక్కడికి వచ్చిన తరువాత కూడా అమ్మను, అమ్మమ్మను కొట్టాడు. డిసెంబర్ 31న, జనవరి1న కూడా వచ్చాడు. అప్పుడు కూడా గొడవపడ్డాడు. అమ్మను చంపుతానని ఆ రోజే చెప్పాడు. నిన్న (గురువారం) సాయంత్రం ఖమ్మంలో బస్ ఎక్కిన తర్వాత అమ్మ ఫోన్ చేసింది. బస్సు ఎక్కినట్లు చెప్పింది. మా అమ్మ మాతో మాట్లాడడం అదే ఆఖరు''– పద్మ పిల్లలు జయేంద్ర, రిషిక ఏడ్చుకుంటూ 'సాక్షి'కి చెప్పిన వివరాలివి. మార్చురీ వద్ద ఆ పిల్లలు, అమ్మమ్మ పోషమ్మ గుండెలవిసేలా రోదించారు.



మార్చురీ వద్ద పద్మ తల్లి పోషమ్మ, పిల్లలు జయేంద్ర, రిషిక

అదిగదిగో దొంగ.. పట్టేసింది కుక్క..!

నేలకొండపల్లి:

మండలంలో ఇటీవలి కాలంలో పెట్రోల్ దొంగల బెడద ఎక్కువైంది. ఇంటి ముందు,. ఇంటి ఆవరణలో నిలిపిన వాహనాల్లోని పెట్రోల్.. ఉదయానికి ఖాళీ అవుతోంది. అనేకమందికి ఇలా జరిగింది. పెట్రోలే కాబట్టి ఎవ్వరూ కూడా అంతగా పట్టించుకోలేదు, పోలీసులకు ఫిర్యాదు చేయలేదు. నేలకొండపల్లిలోగల పెట్రోల్ బంకులోకి గురువారం రాత్రి పెట్రోల్ దొంగలు చడీచప్పుడు చేయకుండా వచ్చారు. బంకులో నిలిపిన మూడు బైక్‌లలోని పెట్రోల్ తీశారు. బంక్ పక్కనున్న ఇంటి ఆవరణలోగల వాహనం నుంచి పెట్రోల్ తీస్తున్నారు. ఆ ఇంటి పక్కనే కొవ్వూరి రాము ఇల్లు ఉంది. పక్కింటిలోకి అర్ధరాత్రి వేళ ఎవరో రావడం, బైక్ వద్ద ఏదో చేస్తుండడాన్ని ఆ కుక్క గమనించింది. చుట్టుపక్కల పది ఇళ్లకు వినపడేలా గట్టిగా మొరగడం మొదలుపెట్టింది. కొవ్వూరి రాము మేల్కొన్నాడు. బయటికొచ్చి చూసేసరికి ఇద్దరు యువకులు పారిపోతున్నారు. ఆ కుక్క ఒక్క ఉదుటున ముందుకు ఉరికింది. వారిని ఆ చీకట్లో వెంబండించింది. ఆ ఇద్దరి లో ఒకడు చెట్ల పొదల్లో నక్కాడు. కుక్క గమనించింది. అక్కడే నిలుచుని మొరగసాగింది. ఇంతలో కొవ్వూరి రాము, చుట్టుపక్క ల జనం టార్చ్ లైట్లతో వచ్చారు. ఆ పొదల్లో వెతికారు. దొంగ దొరికాడు. ఇంకో దొంగ కూడా ఆ చుట్టుపక్కల ఉండగా స్థానికులు పట్టుకున్నారు. ఇద్దరినీ పోలీసులకు అప్పగించారు. దొంగలను పట్టించిన ఆ కుక్క వైపు అందరూ అభిమానంగా, ఆరాధనగా చూస్తూ.. ''భలే కుక్కను పెంచుతున్నావ్..!'' అంటూ, కొవ్వూరి రామును అభినందించారు. ఆ కుక్క మాత్రం.. వారందరి వైపు గుర్రుగా చూస్తూ..

మర్యాద.. మర్యాద..
'కుక్క' కాదు.. 'శునక మహారాజు' అనండి'
అన్నట్టుగా ఓ ఫోజిచ్చింది...!!!

మీకు దొంగల భయం ఉందా..? ఏ అర్ధరాత్రి వేళనో... ఏ మూల నుంచో దొంగలు వస్తారేమోనని భయపడుతున్నారా..? "మేముండగా మీకెందుకు చింత..? మమ్మల్ని నమ్ము కుంటే మీకంతా నిశ్చింత...!" అని భరోసా ఇస్తున్నాడొక 'భటుడు'..!! 'భటుడు' అనగానే 'పోలీసులేమో'నని అనుకుంటున్నారా..?! కాదు కాదు.. ఆ 'భటుడు' మరెవరో కాదు.. శునక (కుక్క) మహారాజు..!!!

దండెం తీగ.. ప్రాణం తీసింది



రాందాసు మృతదేహం

ఇల్లెందుఅర్బన్: విద్యుదాఘాతంతో సింగరేణి కార్మికుడు మృతిచెందాడు. ఇల్లెందు ఏరియా జేకే కాలనీలో గురువారం ఈ దుర్ఘటన జరిగింది. 21 ఇన్‌క్లైన్‌లో హ్యామర్‌మన్‌గా పనిచేస్తున్న గుగులోత్ రాందాసు(55), గురువారం ఉదయాన్నే స్నానం చేశాడు. తడి టవల్‌ను వరండాలోని దండెం తీగపై ఆరవేస్తుండగా విద్యుత్ షాక్ తగిలింది. గట్టిగా కేకలు వేయడంతో ఇంట గదిలో నుంచి భార్య పరుగెత్తుకొచ్చింది. దండెం తీగకు పట్టుకుని గిజగిజలాడుతుండడాన్ని గమనించి, కాపాడాలంటూ పెద్దగా అరిచింది. పక్కింటిలోని యువకుడు వచ్చి విద్యుత్ మెయిన్ స్విచ్ ఆఫ్ చేశాడు. ఆ వెంటనే రాందాసును స్థానిక ఏరియా ఆస్పత్రికి తీసుకెళ్లారు. అప్పటికే మృతిచెందినట్టు వైద్యులు చెప్పారు. మృతదేహాన్ని స్వగ్రామమైన కారేపల్లి మండలంలోని భాగ్యనగర్ తండాకు తరలించారు. ఇతడికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

వరండాలోని విద్యుత్ తీగల కారణంగానే...

వరండాలోని రేకుల షెడ్డు పైకప్పు ఇనుప కడ్డీకి ట్యూబ్‌లైట్, ఫ్యాన్ ఉన్నాయి. వాటి విద్యుత్ పాత తీగలకు పలుచోట్ల జాయింట్ల వద్ద ప్లాస్టర్లు ఉన్నాయి. కొన్నిచోట్ల ప్లాస్టర్ ఊడడంతో, కడ్డీకి విద్యుత్ తీగలు తగిలాయి. ఇనుప కడ్డీకి, దానికి కట్టిన దండెం తీగకు విద్యుత్ ప్రసరించింది. ప్రమాదం జరిగింది.

వాతావరణం

రానున్న 24 గంటల్లో పంజాబ్ నుంచి పశ్చిమబెంగాల్ మధ్య ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు కమ్ముకుని ఉంటుంది. అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరు వర్షం కురుస్తుంది. కేరళలో చెదురుమదురు వాన పడే అవకాశం ఉంది. రాజస్తాన్, మధ్యప్రదేశ్‌లలో చల్లని ఈదురు గాలు వీసే అవకాశం ఉంది.

ఖమ్మం జిల్లా వాతావరణం

గరిష్టం కనిష్టం

31.00/16.42°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	18.1	07.2
కోల్‌కతా	22.3	11.1
బెంగళూరు	27.2	15.5
ముంబై	29.6	16.8
చెన్నై	29.5	20.5

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
ఒంగోలు	31.3/20.1	తిరుపతి	29.9/14.2
కర్నూలు	31.2/18.1	విజయవాడ	29.7/17.0
మహబూబ్‌నగర్	31.2/16.6	ఏలూరు	29.6/19.0
కడప	31.1/15.5	రాజమండ్రి	29.6/19.0
ఖమ్మం	31.0/10.4	తాడేపల్లిగూడెం	29.6/19.0
ఆదిలాబాద్	31.0/06.0	నల్లగొండ	29.6/15.2
అనంతపురం	30.7/16.2	కరీంనగర్	29.6/10.7
నెల్లూరు	30.6/20.8	హైదరాబాద్	29.4/13.3
నిజామాబాద్	30.5/15.5	రంగారెడ్డి	29.4/13.3
మెదక్	30.5/11.0	కాకినాడ	29.0/18.4
వరంగల్	30.2/14.0	విశాఖపట్నం	28.2/19.2
గుంటూరు	30.0/16.2	శ్రీకాకుళం	27.7/15.5
చిత్తూరు	29.9/14.2	విజయనగరం	27.7/15.5

బుల్లితెర


W

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.00 న్యూస్ ఫీచర్
ఉ.08.30 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.30 న్యూస్ ఫీచర్
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.12.00 మూవీ మ్యాటర్స్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.00 రీజనల్ న్యూస్
రా.08.00 సాక్షి న్యూస్
రా.08.30 బతుకు చిత్రం
రా.09.00 న్యూస్ 360
రా.09.30 జ్యూక్ బాక్స్
రా.10.30 మూవీ మ్యాటర్స్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 సిరి సిరి మువ్వ
ఉ.09.30 సీతాకోకచిలుక
మ.12.00 రణధీర
సా.06.00 పెళ్లాంతో పనేంటి
రా.09.00 అదృష్టం




మూవీస్ నౌ
ఉ.10.20 శాన్ ఆండ్రియాస్
మ.12.35 క్యాసినో రాయల్
మ.03.30 ద యాక్సిడెంటల్ స్పై
సా.05.15 ఎపిక్ మూవీ
రా.09.00 జర్నీ 2



హెచ్‌బీవో
ఉ.07.28 ఆల్మోస్ట్ హీరోస్
ఉ.10.41 కొల్లాటరల్ బ్యూటీ
మ.12.27 ద డార్క్ నైట్ రైజెస్
సా.05.16 పుస్ ఇన్ బూట్స్
రా.09.00 ద కంజ్యూరింగ్



స్టార్ మూవీస్
ఉ.06.08 హోటల్ ట్రాన్సిల్వేనియా
ఉ.07.55 బేబీస్ డే ఔట్
మ.01.52 డాక్టర్ స్ట్రేంజ్
సా.04.11 చైనీస్ జోడియాక్
రా.09.00 థోర్ 2: ద డార్క్ వరల్డ్



మా మూవీస్
ఉ.09.30 దడ
మ.12.00 సాహసం
మ.03.00 రక్షణ
సా.06.00 మన్మథుడు
రా.09.00 ఉకొడతారా ఉలిక్కిపడతారా



జీ సినిమా
ఉ.04.45 బాంబే టు బ్యాంకాక్
ఉ.08.14 శివలింగ
ఉ.11.08 తారే జమీన్ పర్
మ.02.28 బాఘీ
రా.11.44 ఖేల్ పవర్ కా

తిరుమల సమాచారం

తిరుమలలో శుక్రవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 15 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	ఖాళీ లేవు
రూ.50 గదులు	–	ఖాళీ లేవు
రూ.100 గదులు	–	ఖాళీ లేవు
రూ.500 గదులు	–	ఖాళీ లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ	–	ఖాళీ లేవు
వసంతోత్సవం	–	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	ఖాళీ లేవు



భద్రాద్రి సమాచారం

తెల్లవారుజామున 4.30 గంటలకు దేవాలయం తెరచుట
5.30 నుంచి 7.00వరకు దర్శనం ఉండదు
7.00 నుంచి స్వామి వారి దర్శనం ప్రారంభం
7.00 నుంచి 8.00 వరకు అభిషేకం(భద్రుని మండపంలో)
9.00 నుంచి 11.30వరకు కళ్యాణ సహస్ర నామార్చన
మధ్యాహ్నం 1.00 నుంచి 3.00 వరకు ఆలయం మూసివేత
3.00 నుంచి 9.00 వరకు దైవదర్శనం
రాత్రి 7.00 నుంచి 8.00 వరకు దర్బారు సేవ
9.00గం.లకు ఆలయం మూసివేత

మార్కెట్ ధరలు

క్వింటాల్‌కి రూ.లలో

ఖమ్మం వ్యవసాయమార్కెట్‌లో శుక్రవారం పంట ఉత్పత్తుల ధరలు

	గరిష్ఠ	కనిష్ఠ
మొక్కజొన్న	1,160	1,160
పెసలు	4,500	1,900
కందులు	4,000	3,000
మినుములు	--	--
బొబ్బర్లు	--	--
వేరుశనగ	4,725	3,000
ఎండుమిర్చి	8,925	6,200
తాలు మిర్చి	4,000	3,500
పత్తి	5,050	4,000

–ఖమ్మం,వ్యవసాయం



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	158	185

పాడి-పంట


బీడు భూముల్లో సాగుకు..

ఆపిల్ బేర్ అనుకూలం



ఖమ్మంవ్యవసాయం:

ఆపిల్ బేర్‌ను బీడు భూముల్లో కూడా సాగు చేసుకోవచ్చు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల నేలలు ఈ పంట సాగుకు అనుకూలం. వర్షాదారంగా, ఆరుతడుల ద్వారా ఈ పంటను సాగు చేసుకోవచ్చు. ఉత్తర భారత దేశంలో ఈ పంటను విస్తారంగా సాగు చేస్తున్నారు. ఈ మధ్య కాలంలో మన రాష్ట్రంలో కూడా ఈ పంటను సాగు చేస్తున్నారు. ఉమ్మడి జల్లాలో ఈ పంట సాగుకు ప్రాధాన్యం దక్కుతోంది. దీనిని థాయిలాండ్ ఆపిల్, థాయిలాండ్ రేగు అని కూడా పిలుస్తారు. చూడటానికి రేగు రకాల కన్నా పెద్దదిగా, ఆకుపచ్చ వర్ణంలో తీపిదనంతో ఉంటుంది. దమ్మపేట, అశ్వారావుపేట, పినపాక, ఖమ్మం, కూసుమంచి తదితర మండలాల్లో ఈ పంటను సాగు చేస్తున్నారు. ఆపిల్ బేర్ పంట, సాగుపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉద్యాన శాఖ అధికారి జినుగు మరియన్న (83744 49065) వివరించారు.





ఆపిల్ బేర్ తోటను పరిశీలిస్తున్న ఉద్యాన జిల్లా అధికారి మరియన్న

ఆపిల్‌బేర్ గురించి..

- నాటిన 6–8 నెలలకు కాపుకు వస్తుంది. సరైన యాజమాన్యం చేస్తే ఏడాదికి రెండు పంటలు సాధించవచ్చు.
- మొదటి ఏడాది చెట్టుకు సగటున 20–25 కిలోలు వస్తుంది. తరువాత 50 – 100 కిలోల దిగుబడి వస్తుంది.
- ఇది వ్యాధి నిరోధక శక్తిని కలిగి 40 ఏళ్ల వరకు దిగుబడులను ఇస్తుంది.
- ధర పరంగా చూస్తే సంప్రదాయ రేగు కన్నా ఎక్కువ ధరను రైతులు పొందవచ్చు.
- ఒక ఆపిల్ బేర్‌పండు 50–200 గ్రాముల బరువు ఉండి, ఎక్కువ రోజులు నిల్వ ఉండే సామర్థ్యం కలిగి ఉంటుంది.
- ఆపిల్ బేర్‌కు ముళ్లు ఉండవు. కోతకు అనుకూలం.

సాగు వివరాలు:

- **నేల, వాతావరణం:** అన్ని రకాల నేలల్లో సాగు చేసుకోవచ్చు. తీవ్రమైన చలిని, అధిక ఉష్ణోగ్రతలను తట్టుకుంటుంది. వాతావరణంలో తేమ ఎక్కువైన కొద్ది దీని పెరుగుదలకు ఆటంకం కలుగుతుంది. గాలిలో తేమ తక్కువ గల ప్రాంతాలు ఈ పంట సాగుకు అనుకూలం. మెట్ట పరిస్థితులు కూడా అనుకూలం.
- **నేల తయారీ:** నేలను దుక్కి చేసి 60'' 60'' 60 సెం.మీ గుంతలను తొవ్వి, మగ్గిన పశువుల ఎరువును, 1 కిలో సింగిల్ సూపర్ పాస్పేట్, చెదల నివారణకు 50 గ్రాముల హెప్టాక్లోర్‌ను మెత్తని మట్టిలో కలిపి గోతులను పూడ్చాలి. తరువాత మొగ్గంట్లను గుంతల మధ్యలో అంటు భాగం భూమిపైకి ఉండేలా నాటుకోవాలి. జనవరి నుంచి ఫిబ్రవరి వరకు నాటుకోవడానికి అనువైన సమయం.
- **నాటే దూరం:** వర్షాధారంగా పండించే నేలల్లో మొక్కకు, మొక్కకు మధ్య 6 మీ. వరుసల మధ్య దూరం 6 మీ. ఉండేలా చూసుకోవాలి. నీటి వసతి గల ప్రాంతాల్లో మొక్కకు, మొక్కకు మధ్య 8 మీ. వరుసల మధ్య 8 మీ.లు ఉండే విధంగా చూసుకోవాలి.

నీటి యాజమాన్యం

వర్షాధారంగా సాగు చేసినప్పుడు మొదటి 23 సంవత్సరాలు పిచ్చరు(కుండ) పద్ధతిలో నీరు పెట్టాలి. ఈ పద్ధతిలో 20 లీటర్ల నీరు పట్టే కుండలను లేదా కడువలను డ్రిప్ సర్కిల్ భూమిలో పాతిపెట్టాలి. ఈ విధంగా ప్రతి మొక్కకు అమర్చాలి. కుండకు కింది బాగాన రంధ్రం చేసి గుడ్డ వత్తిని అమర్చి, కుండ నిండా నీరు పోయాలి. నీరు ఆవిరిగాకుండా మూత పెట్టాలి. దీంతో తక్కువ నీటితో, తక్కువ ఖర్చుతో ఎక్కువ చెట్లను బతికించవచ్చు. నీటి వసతి ఉంటే డ్రిప్ పద్ధతిలో నీటిని పారించటం వలన 50–60 శాతం నీరు ఆదా అవుతుంది. అంతేగాక 20–30 శాతం ఎరువులు కూడా ఆదా అవుతాయి. పూత దశలో ఉన్నప్పుడు నీరు ఎక్కువగా పెట్టరాదు. నీరు పెడితే పూత రాలిపోతుంది. కాయలు పెరిగే దశలో నీటి వసతిని కల్పించాలి. వేరుశనగ పొట్టు లేదా ప్లాస్టిక్‌తో కూడిన మల్చింగ్ చేయవచ్చు.

- **కత్తిరింపులు:** వేరుమూలంపై వచ్చే చిగుళ్లను ఎప్పటికప్పుడు కత్తిరించాలి. చెట్టు నిటారుగా పెరిగేందుకు కర్రను ఊతమివ్వాలి. 1 మీ. పెరిగాక 4, 5 కొమ్మలు పెరిగేలా చూడాలి. ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెలలో కత్తిరింపులు చేయాలి. ప్రతి కొమ్మ 15–20 కణుపుల నుంచి కత్తిరించాలి.
- **ఫెర్టిగేషన్:** నీటిలో కరిగే ఎరువులను వాడాలి. ఇచ్చే ఎరువును పంటకాలంలో విభజించి వారానికి 10 రోజులకు అవసరాన్ని బట్టి ఇవ్వాలి. ఫెర్టిగేషన్ పద్ధతిలో ఎరువులను వాడితే ఖర్చు ఆదాఅవుతుంది. నాణ్యమైన దిగుబడులు కూడా సాధించవచ్చు.
- **దిగుబడి:** ఆపిల్ బేర్ జూన్–జూలై నెలల్లో పూతకు వచ్చి నవంబర్– డిసెంబర్ నెలల్లో కోతకు వస్తాయి. చెట్టుకు 50–100 కిలోల దిగుబడి వస్తుంది.

భవిష్యం

మేషం: ముఖ్య నిర్ణయాలలో మార్పులు వచ్చే అవకాశం ఉంది. అనుకోని ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. దైవ దర్శనాలు చేసుకుంటారు. వృత్తి, వ్యాపారాలు మందగిస్తాయి.

వృషభం: పనుల్లో స్వల్ప అవరోధాలు. ప్రయాణాలు చేయాల్సి వస్తుంది. ఆరోగ్య భంగం. రుణాలు చేయాల్సి వస్తుంది. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశ.



మిథునం: బాకీలు వసూలు అవుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. పరిచయాలు పెరుగుతాయి. ఇంటాబయటా అనుకూలం. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు హోదాలు.

కర్కాటకం: కుటుంబ సమస్యలు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

సింహం: అప్రయత్న కార్యసిద్ధి. పోటీపరీక్షల్లో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం. వృత్తి, వ్యాపారాలలో అనుకూల పరిస్థితులు.

కన్య: కొత్త రుణాలు చేస్తారు. దూర ప్రయాణాలు చేసే అవకాశం ఉంది. ఆరోగ్య భంగం. బంధువులతో మాటపట్టింపులు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిళ్లు.

తుల: ఉద్యోగయత్నాలు కలసివస్తాయి. సంఘంలో గౌరవం. కుటుంబంలో శుభకార్యాలు. ఆర్థికాభివృద్ధి. వృత్తి, వ్యాపారాలు సజావుగా కొనసాగుతాయి.

వృశ్చికం: నూతన ఉద్యోగ యోగం. ముఖ్య నిర్ణయాలు. మీ ఆశయాలు నెరవేరతాయి. స్థిరాస్తి లాభం. వ్యాపారులకు ఊహించని లాభాలు. ఉద్యోగులకు ప్రమోషన్లు.

ధనుస్సు: శ్రమకు ఫలితం కనిపించదు. ఉద్యోగ యత్నాలు నిరాశ కలిగిస్తాయి. ముఖ్యమైన పనులు ముందుకు సాగవు. వ్యాపార, ఉద్యోగాలు నిరుత్సాహపరుస్తాయి.

మకరం: బంధువుల నుంచి సమస్యలు. ఆర్థిక ఇబ్బందులు. ప్రయాణాలు వాయిదా వేస్తారు. వ్యాపారాలలో గందరగోళం. ఉద్యోగులకు బాధ్యతలు పెరుగుతాయి.

కుంభం: కొత్త మిత్రులు పరిచయం అవుతారు. శుభవార్తలు అందుతాయి. వ్యవహారాలలో అనుకూలత. సంఘంలో గౌరవం పెరుగుతుంది. వ్యాపార, ఉద్యోగాలలో సమస్యలు అధిగమిస్తారు.

మీనం: విద్యార్థులు శుభవార్తలు అందుకునే అవకాశం ఉంది. వ్యవహార విజయం. ఆహ్వానాలు, గ్రీటింగ్‌లు అందుతాయి. దైవ దర్శనాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఉత్సాహవంతంగా ఉంటుంది.

– సింహంభట్ల సుబ్బారావు



త్రినేత్రం..



- పెరిగిన సీసీ కెమెరాల వినియోగం
- నేర పరిశోధనలో ఇవే కీలకం

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన దృశ్యం

సుజాతనగర్: ఒకప్పుడు నగరాలకే పరిమితమైన సీసీ కెమెరాల వినియోగం ప్రస్తుతం పల్లెలకూ పాకింది. గతంలో పెద్ద పెద్ద షాపింగ్ మాల్స్‌లోనే సీసీ కెమెరాలు కనిపించేవి. కానీ చిన్న చిన్న దుకాణాల్లో సైతం వీటిని అమర్చుకునేందుకు వ్యాపారులు ఆసక్తి కనబరుస్తున్నారు. నేర పరిశోధనలో కీలకంగా మారుతున్న సీసీ కెమెరాలు ప్రధాన కూడళ్లతో గస్తీ నిర్వహిస్తున్నాయి. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు కళాశాలలు, ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థలు, దుకాణాలు, పోలీస్‌స్టేషన్లు, హోటళ్లు, ఆలయాలు సీసీ కెమెరాల నిఘా నీడలో ఉంటున్నాయి. వాహన రాకపోకలు, పలు ప్రమాద సంఘటనలు, అనుమాన వ్యక్తుల సమాచారాన్ని సీసీ కెమెరాల ద్వారా గమనించే అవకాశముంది. ట్రాఫిక్ సమస్య తలెత్తినప్పుడు సదరు స్టేషన్ ఆఫీసర్ సిబ్బందికి వెంటనే సూచనలు అందించే సౌలభ్యం కూడా కెమెరాల ద్వారానే సాధ్యమవుతోంది. దొంగతనాలు, హత్యలు, మహిళల వేధింపులు లంచాల ముడుపుల వంటి నేరాల్లో సీసీల్లో నమోదైన సీసీ పుటేజీతోనే నిందితులు చిక్కుతున్నారు.

> **సీసీల ఏర్పాటు అభినందనీయం..**
>
> 
>
> పోలీసుల నేర పరిశోధనలో సీసీ కెమెరాలు ఉపయోగపడుతున్నాయి. నేర పరిశోధనలో పోలీసులతో ప్రజలు కలిసి ముందుకు రావాలి. దుకాణాలు, షాపింగ్ మాల్స్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ఉత్తమం.
>
> –రతీష్, ఎస్సై

నేర పరిశోధనలో ..

అత్యాధునిక టెక్నాలజీ కలిగిన సీసీ కెమెరాలు నేర పరిశోధనలో కీలకంగా మారుతున్నాయి. ఇటీవల అన్నపురెడ్డిపల్లి మండలం ఎర్రగుంటలో జరిగిన కాంగ్రెస్ నాయకుని హత్యలో నిందితుల దాడి ఘటన సమీపంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల్లో రికార్డు అయినట్లు గుర్తించారు.

న్యూస్‌బాక్స్

పెద్దమ్మతల్లికి పంచామృతాభిషేక పూజలు

పాల్వంచరూరల్: పెద్దమ్మతల్లికి పంచామృతాలతో వైభవంగా అభిషేక పూజలు నిర్వహించారు. మండలంలోని కనకదుర్గ (పెద్దమ్మతల్లి) ఆలయంలో శుక్రవారం అమ్మవారికి అర్చకులు వైభవంగా పంచామృతాలతో అభిషేక పూజలు జరిపారు. మేళ తాళాలతో అమ్మవారి జన్మస్థలం వద్ద, మూలవిరాట్‌కు, పంచామృతాలు, పసుపు, కుంకుమ, గాజులు, హారతి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి అధ్యక్షుడు కోడి బాలశౌరి, ధర్మకర్త పోతురాజు వెంకటేశ్వర్లుపాల్గొన్నారు.

మరుగుదొడ్ల బిల్లుల అందజేత

సుజాతనగర్: సుజాతనగర్ పంచాయతీ పరిధిలో మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తిచేసుకున్న లబ్ధిదారులకు శుక్రవారం సర్పంచ్ సత్యనారాయణ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటిలో వ్యక్తిగత మరుగుదొడ్డిని తప్పకుండా నిర్మించుకొని ప్రభుత్వం అందజేసే ఆర్థిక సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో మానిటరింగ్

జూలూరుపాడు: మండలంలోని పాపకొల్లు, గుండెపుడి జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో, జూలూరుపాడు సెయింట్ ఆంటోనియస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం మానటరింగ్ జరిగింది. ఈ సందర్భంగా మానటరింగ్ టీమ్ లీడర్ ఆదినారాయణ ఆధ్వర్యంలోని సభ్యులు మానటరింగ్ చేశారు. పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన ఎఫ్ఏ 1, 2, 3, 4 పరీక్ష పేపర్లు, ఎస్ఏ1 పరీక్ష పేపర్ల మూల్యాంకనం ఉపాధ్యాయులు ఎలా చేశారో పరిశీలించారు. ఆరు నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థుల సామర్థ్యాలను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మానిటరింగ్ బృందం సభ్యులు కేవీకే శర్మ, ఆర్.శ్రీనివాసరావు, లక్ష్మణ్, జహంగీర్, బాలక్రిష్ణ, సత్యం, సాయిబాబా, విజయలక్ష్మీ, ఎంఈఓ గుగులోత్ వెంకట్, పాపకొల్లు ప్రధానోపాధ్యాయుడు బాబూలాల్, గుండెపుడి హెచ్ఎం లలితా భవానీ, ప్రిన్స్‌పాల్ అర్పిత పాల్గొన్నారు.

పాదయాత్రను విజయవంతం చేయాలి

పాల్వంచ: ఈ నెల 8,9 తేదీల్లో భద్రాచలం నుంచి కొత్తగూడెం వరకు జరిగే నిరుద్యోగ పాదయాత్రను విజయవంతం చేయాలని టీ జేఏసీ జిల్లా కన్వీనర్ బరగడి దేవదానం పిలుపు నిచ్చారు. శుక్రవారం స్థానిక అంబేడ్కర్ సెంటర్ వద్ద టీ జేఏసీ నిరుద్యోగ పాదయాత్ర వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేవదానం మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎస్కే నబీ సాహెబ్, పురుషోత్తం, కడికాలు అంజనేయులు, జె.కొండల్‌రావు, కె.సంధ్య,ఈ.అశోక్, కె.హనుమంత్, బి.ప్రేమ్ కుమార్, వి.వైష్ణవి, ఈ.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు సేఫ్టీ బిల్లుకు నిరసనగా ధర్నా

చుంచుపల్లి: కేంద్రం తీసుక రాబోతున్న రోడ్డు సేఫ్టీ బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలని కోరుతూ శుక్రవారం స్థానిక ఆర్టీసీ బస్ డిపో ఎదుట వివిధ సంఘాల నాయకులు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు యూనియన్ నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకరాబోతున్న బిల్లు మూలంగా ఆర్టీసీ కార్మికులకు తీవ్ర అన్యాయం జరగడమే కాకుండా, ఆర్టీసీ నిర్వీర్యం అయ్యే ప్రమాదం ఉందన్నారు. అమెరికాలో అవలంబిస్తున్న విధానాలను ప్రభుత్వం ఇక్కడ అమలు పరిచే విధంగా పావులు కదపుతుందని ఆరోపించారు. తక్షణమే ప్రభుత్వం ఈ విధానాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో పలు యూనియన్ల నాయకులు వజ్రాల శ్రీనివాసరావు, జాకబ్, చిట్టిబాబు, శేషుబాబు, కోటేశ్వరరావు,ఇస్తాక్ రావు, తదితరులు పాల్గొన్నారు.

ఫీజు బకాయిలు విడుదల చేయాలని ప్రదర్శన

పాల్వంచరూరల్: పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను, ఉపకార వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం పీడీఎస్‌యూ విద్యార్థులు పట్టణంలో ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకురాలు సంధ్య మాట్లాడారు. ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన విద్యార్థుల ఉన్నత చదువుల కోసం అందిస్తున్న ఉపకార వేతనాలు ఏళ్లు గడుస్తున్నా నేటికి ఫీజు బకాయిలు అందకపోవడంతో కళాశాల యాజమాన్యాలు విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు ఆమె ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రేమ్‌కుమార్, హనుమాన్, నాగేశ్వర రావు, వైష్ణవి, చందు, పవన్, ముఖేశ్, కిరణ్, రాజు కుమార్ పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న పీడీఎస్‌యూ విద్యార్థులు

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

జూలూరుపాడు: క్షేత్రస్థాయిలో కాంగ్రెస్‌ను బలోపేతం చేసేందుకు పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు కృషి చేయాలని ఆ పార్టీ నియోజకవర్గ నాయకులు బాదావత్ సైదులు నాయక్ పిలుపు నిచ్చారు. శుక్రవారం జూలూరుపాడులో జరిగిన కార్యక్రమంలో క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను విజయం ఖాయమన్నారు. దీనికి కోసం కార్యకర్తలు, నాయకులు, అభిమానులు సమష్టిగా పని చేయాలన్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ నాయకత్వంలో కేంద్రం, రాష్ట్రంలో అధికారంలోకి రావడం తథ్యమన్నారు. ఎన్నికల్లో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు. ఆ తరువాత ఆయన జూలూరుపాడు, దండుమిట్టతండా, పడమటనర్సాపురం, మాచినేనిపేటతండా, కొమ్ముగూడెం, కరివారిగూడెం, పంతులుతండా, భేతాళపాడు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి క్యాలెండర్లను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ఆళ్ల ప్రవీణ్ కుమార్, తాటికొండ కృష్ణారావు, దుద్దుకూరి శ్రీనివాసరావు, సున్నా కృష్ణయ్య,పాల్గొన్నారు.



క్యాలెండర్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

రోటరీ ఆధ్వర్యంలో ఎముకల ధృడత్వ పరీక్షలు

కొత్తగూడెం: రోటరీ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో రోటరీ లింబ్ సెంటర్‌లో శుక్రవారం ఉచిత ఎముకల ధృడత్వ పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ పులి గీత మాట్లాడుతూ.. కొత్తగూడెం ఏరియాలో క్లబ్ చేస్తున్న సేవలను కొనియాడారు. రోటరీ జిల్లా గవర్నర్ జములుముడి అబ్రహం మాట్లాడుతూ.. ఈ శిబిరంలో సుమారు రూ. 2వేల విలువ చేసే పరీక్షలను ఉచితంగా చేయటం జరుగుతుందని పేర్కొన్నారు. దీని వలన ఎముకలు గుల్లబారటం వలన వచ్చే వ్యాధులను గుర్తించి నివారించుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామకోటేశ్వరరావు, శ్రీరామనేని చలపతిరావు, పాపన్న, సత్యనారాయణ, శేషగిరి రావు, శివప్రసాద్, డా. నయీంపాషా, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పులి గీత

'వ్యవసాయ ఉత్పత్తి దారుల సంఘ సభ్యులకు అవగాహన'

జూలూరుపాడు: మండల కేంద్రంలో వ్యవసాయ ఉత్పత్తిదారుల సంఘాల సభ్యులకు శుక్రవారం అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సెర్ప్ ఏపీఎం సత్యనారాయణరాజు సంఘాల సభ్యులకు వ్యవసాయ ఉత్పత్తులు ఎలా పెంచాలి. ఉత్పత్తులను మార్కెటింగ్ ఎలా చేయాలో వివరించారు. సంఘం సభ్యులు సభ్యత్వ రుసుము రూ.100లు, వాటా ధనం రూ.500లు చెల్లించాలని ఆయన సూచించారు. అదేవిధంగా సభ్యులు సాగు చేస్తున్న కూరగాయ, ఆకుకూర తోటలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ సీసీ డి.నాగేశ్వరరావు, గ్రామ సమాఖ్య సభ్యురాలు సున్నా లక్ష్మీ, సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

జిల్లా కళాకారులకు బీమా కార్డులు

పాల్వంచ: రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వం బీమా కార్డులు అందించిందని జిల్లా అధ్యక్షుడు సిద్దెల హుస్సేన్ అన్నారు. శుక్రవారం సిద్దెల హుస్సేన్ విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల రవీంద్ర భారతీలో శాసన మండలి చైర్మన్ స్వామిగౌడ్, ప్రభుత్వ సలహాదారు కేవీ రమణాచారి చేతుల మీదుగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులకు బీమా కార్డులు అందించారని, వీటిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు 63 మందికి అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మండల అధ్యక్షుడు ఎస్కే బాషా, లక్ష్మీదేవిపల్లి అధ్యక్షుడు బానోత్ దశ్‌సింగ్, తేజ, శంకర్, రవి శంకర్, జంపన్న, డి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



బీమా కార్డులు అందుకుంటున్న జిల్లా కళాకారులు

మంటల్లో పూరిల్లు..
లోపల చిన్నారులు..



కాలుతున్న పూరిల్లు

అదొక పూరిల్లు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఒక్కసారిగా మంటలు లేచాయి. ఇల్లంతా వ్యాపించాయి. దూలానికి కట్టిన ఉయ్యాలలో ఆరు నెలల పసికందు. అక్కడే ఆడుకుంటూ రెండేళ్ల చిన్నారి. ఉయ్యాలకు కూడా మంటలు అంటుకున్నాయి. ఒకవైపు వేడి.. ఇంకోవైపు పొగ.. ఉయ్యాల్లోని పసికందు గుక్కపట్టాడు. ఇంకోపిల్లాడు భయంతో వణుకుతున్నాడు, గట్టిగా ఏడుస్తున్నాడు. ఆ తర్వాతేం జరిగింది...?

నేలకొండపల్లి: మండలంలోని సుర్దేపల్లి గ్రామంలో శుక్రవారం ఇది జరిగింది. షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధమైంది. ఆ సమయంలో ఆ ఇంటి ఇల్లాలు, పిల్లల తల్లి కర్నాటి మానస, వంట చేస్తోంది. ఆమె భర్త శ్రీకాంత్ లేడు. ఒకవైపు మంటలు, ఇంకోవైపు పిల్లలు. ఉయ్యాలకు కూడా అప్పుడే మంటలు అంటుకున్నాయి. ఆమె క్షణం కూడా ఆలస్యం చేయలేదు. ఉయ్యాల్లోని పసికందును ఒక భుజాన, రెండేళ్ల చిన్నారిని మరో భుజాన వేసుకుని, గట్టిగా కేకలు వేస్తూ బయటకు పరుగు పెట్టింది. చుట్టుపక్కల జనమంతా బిందెలతో నీళ్లు తెచ్చి మంటలను అతి కష్టంగా అదుపులోకి తెచ్చారు. అప్పటికే దాదాపుగా ఇల్లంతా కాలిపోయింది. కొద్దిసేపటి తరువాత ఫైరింజన్ వచ్చి, మంటలను పూర్తిగా ఆర్పేసింది. ఇంట్లోని విలువైన వస్తువులను చుట్టుపక్కల ప్రజలు బయటకు తీసుకొచ్చారు. ఇద్దరు పిల్లలను కాపాడుకున్నావంటే ఆ తల్లి మానసను అందరూ అభినందించారు.

రూ.97,766 మాయం

కూసుమంచి: మండలంలోని కొత్తూరు పంచాయతీ శివారు ఎర్రగడ్డ తండాకు చెందిన కిరాణా వ్యాపారి గరిణె రామకృష్ణ బ్యాంక్ ఖాతా నుంచి రూ.97,766 నగదు మాయమైంది. అతడు శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఇతడికి పాలేరులోని ఆంధ్రాబ్యాంక్‌లో ఖాతా ఉంది. అతని ఖాతాలో 3వ తేదీ నాటికి రూ.99,651 నగదు ఉంది. ఈ నెల 4వ తేదీన మధ్యాహ్నం అతని సెల్ ఫోన్‌కు 76349 43254 నెంబర్ నుంచి కాల్ వచ్చింది. ''నేను బ్యాంక్ నుంచి మాట్లాడుతున్నాను. జీఎస్‌టీ అమలవుతోంది. మీ అకౌంట్‌కు ఆధార్ లింక్ చేయాలి. ఆధార్ నెంబర్ కావాలి'' అని అడిగాడు. రామకృష్ణ పూర్తిగా నమ్మేశాడు. ఆధార్ నెంబర్ ఇచ్చాడు. కొద్దిసేపటి తరువాత ఆ ఆగంతకుడు మళ్లీ ఫోన్ చేశాడు. ''మీ సెల్‌కు ఓటీపీ మెసేజ్ వచ్చింది. చూసి చెప్పండి'' అన్నాడు. రామకృష్ణ ఆ నంబర్ చెప్పాడు. కొద్దిసేపటి తరువాత, ఆ ఖాతా నుంచి విడతలవారీగా మొత్తం రూ.97,766 డ్రా చేసినట్టుగా మెసేజ్‌లు వచ్చాయి. ఆ వ్యాపారి లబోదిబోమంటూ బ్యాంకుకు పరుగెత్తాడు. జరిగిందంతా అక్కడి అధికారికి చెప్పాడు. ''బ్యాంక్ నుంచి ఎప్పుడూ, ఎవ్వరూ ఫోన్ చేయరు. ఇలా బ్యాంక్ అకౌంట్ నంబర్, ఏటీఎం నంబర్, సీవీవీ నంబర్, ఆధార్ నంబర్ గట్రా వివరాలేవీ అడగరు. ఆన్‌లైన్ మోసగాళ్లు మాత్రమే అడుగుతారు. వివరాలన్నీ చెప్పేస్తే... ఖాతాలోని డబ్బంతా మాయమైనట్టే'' అని వివరించారు. అతడు పోలీసులను ఆశ్రయించాడు.

భద్రాద్రి రామాలయం ద్వారానికి ఇత్తడి తాపడం

భద్రాచలం: భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి గర్భాలయ పడమట ద్వారానికి ఇత్తడి తాపడం పనులను దేవస్థానం అధికారులు శుక్రవారం ప్రారంభించారు.



పూజలు చేస్తున్న అర్చకులు

భక్తుల ఉచిత దర్శనం క్యూ లైన్ నుంచి గర్భాలయంలోకి ప్రవేశించే ద్వారానికి ఇత్తడి తాపడం, ద్వారం వద్దనున్న జయ విజయ విగ్రహాలకు ఇత్తడి మండపం చేయిస్తున్నారు. ఇందుకు సుమారుగా రూ.21 లక్షలు ఖర్చవుతుందని అంచనా వేశారు. ఈ మొత్తాన్ని ఇచ్చేందుకు శ్రీ చక్ర సిమెంట్స్ అధినేత నేంద్రగంటి కృష్ణమోహన్ ముందుకొచ్చారు. ఈ పనులను ఏపీలోని భీమవరానికి చెందిన నిపుణులు చేస్తున్నారు. ప్రత్యేక పూజల అనంతరం ఈ పనులు మొదలయ్యాయి.

రామయ్యకు స్వర్ణ కవచాలంకరణ

భద్రాచలం: భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారికి అర్చకులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్వాంగ స్వర్ణ కవచాలతో అలంకరించారు. నిత్య కల్యాణోత్సవాన్ని వైభవోపేతంగా జరిపించారు. ఆలయ ప్రాంగణంలోని భద్రుని మండపంలో స్వామి వారికి స్నపన తిరుమంజనం జరిపించారు. గర్భ గుడిలో స్వామి వారికి తెల్లవారుఝామున సుప్రభాత సేవ, సేవాకాలం, ఆరాధన తదితర పూజలు చేశారు. గోదావరి పుణ్య జలాలతో భద్రుని గుడిలో స్వామి వారి పాదుకలను అభిషేకించారు. అంతరాలయంలో పూజల అనంతరం స్వామి వారిని ప్రత్యేక పల్లకిపై మేళతాళాలతో ఊరేగింపుగా ఆలయ ప్రాకార మండపానికి తీసుకొచ్చారు. విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం చేశారు. ప్రత్యేక పూజలు జరిపించారు. స్వామి వారికి కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, అమ్మవారికి కంకణధారణ, యోత్రధారణగావించారు. భక్తుల గోత్ర నామాలను స్వామి వారికి విన్నవించారు. వేద మంత్రోచ్చారణల మధ్య అర్చకులు అత్యంత వైభవోపేతంగా రామయ్యకు నిత్య కల్యాణం జరిపించారు. భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

కల్కి అవతారంలో భద్రాద్రి రామయ్య

భద్రాచలం: భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారు శుక్రవారం కల్కి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి వారికి అర్చకులు రాపత్తు సేవను రామాలయ సమీపంలోగల విశ్రాంత మండపంలో వైభవోపేతంగా జరిపించారు. దీనిని భక్తులు పెద్ద సంఖ్యలో తిలకించారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

చివరికి నిరాశే..

- దోమ పోటుతో కుదేలైన అన్నదాత
- ఎకరానికి 15 నుంచి 20 బస్తాలే..
- తెగుళ్లు,అతివృష్టితోతగ్గిన ధాన్యం దిగుబడి

భద్రాద్రి జిల్లాలో వరిసాగు వివరాలు..

మండలం	సాధారణ సాగు విస్తీర్ణం (హెక్టార్లలో)	ప్రస్తుత సాగు విస్తీర్ణం (హెక్టార్లలో)
కొత్తగూడెం	125	82
సుజాతనగర్	1075	1068
చుంచుపల్లి	425	425
లక్ష్మీదేవిపల్లి	537	543
జూలూరుపాడు	1116	1123
పాల్వంచ	1733	1688
ఇల్లందు	910	889
టేకులపల్లి	1301	1284
అశ్వారావుపేట	2377	2396
దమ్మపేట	3179	3248
ములకలపల్లి	2085	2214
చంద్రుగొండ	1738	1922
అన్నపురెడ్డిపల్లి	2280	2394
మణుగూరు	2722	2817
పినపాక	3798	3869
కరకగూడెం	1983	1967
గుండాల	941	996
ఆళ్లపల్లి	389	456
అశ్వాపురం	2383	2357
బూర్గంపాడు	1316	1384
భద్రాచలం	29	32
దుమ్ముగూడెం	5798	5986
చర్ల	5956	5984
మొత్తం	44246	45124





వరి పొలం కోస్తున్న కూలీలు, (ఇన్‌సెట్) దోమకాటు, తెగుళ్లు సోకిన వరిపంట

పాల్వంచరూరల్: ఎన్నో ఆశలతో ఖరీఫ్‌లో రైతులు సాగు చేసిన సన్న రకం వరి పంట చివరికి నిరాశ పరిచింది. వాతావరణం అనుకూలంగా ఉందని రైతులు సాగు చేసిన వరి పంటకు తర్వాత వాతావరణంలో వచ్చిన మార్పులు అతి వృష్టి, వరి పంటకు దోమపోటు కారణంగా దిగుబడి గణనీయంగా తగ్గడంతో రైతులను తీవ్రంగా నష్టాన్ని చవి చూడాల్సి వచ్చింది. ఈ ఏడాది ఖరీఫ్‌లో జిల్లాలో 45,469 హెక్టార్లలో రైతులు వరి సాగు చేశారు. వరి పంట కంకిపెట్టిన తర్వాత నవంబర్‌లో సుడి దోమకాటు తెగులు తో పాటు అగ్గి తెగులు, కాండ తొలుచు పురుగు, ఆకు చుట్టు పురుగు వంటి తెగుళ్లు ఆశించాయి. ఈ తెగుళ్లు అన్ని మండలాల్లో వ్యాపించింది. దీంతో వరిపంట దాదాపు 60 శాతం పంటను నష్ట పరిచింది. ఏలాంటి తెగుళ్లు ఆశించని వరిపంట ఎకరానికి 30నుంచి 35 బస్తాల దిగుబడులు వస్తాయి. తెగుళ్ల కారణంగా ఈ సారి సన్నరకం సాంబమసూరి వరిఎకరానికి కేవలం 15 నుంచి 20 బస్తాల దిగుబడులు వచ్చా యని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పెట్టిన పెట్టుబడిరాలేదు..



తాను అయిదెకరాల్లో వరి సాగు చేశాను. రూ.80 వేలు అప్పులు చేసి పెట్టుబడి పెట్టాను, ఎకరానికి 15 నుంచి 20 బస్తాల దిగుబడి వచ్చింది. వడ్లకు ఆశించిన ధర కూడా లేక పోవడంతో పెట్టిన పెట్టుబడి కూడా రాలేదు.
–వెంకట్‌రెడ్డి, రెడ్డిగూడెం

దిగుబడి తగ్గి నష్టం వచ్చింది..



ఖరీఫ్‌లో తాను నాలుగెకరాలు సాగు చేశాను. రూ.34 వేల ఖర్చు అయింది. దోమ పోటుకారణంగా వరి పంట దిగుబడి కేవలం ఎకరానికి 20 బస్తాల లోపు వచ్చింది. దీంతో పెట్టిన పెట్టుబడి పూడ లేదు.
– సామా వీరారెడ్డి, రైతు

కిన్నెరసానిలో పెరిగిన ప్రవేశ రుసుం

పాల్వంచరూరల్: పర్యాటక ప్రాంతమైన కిన్నెరసానిలో పర్యాటకుల ప్రవేశానికి వైల్డ్‌లైఫ్‌శాఖ అధికారులు ప్రవేశ రుసుం చార్జీలను పెంచారు. శుక్రవారం నుంచి పెరిగిన ఛార్జీలు అమల్లోకి వచ్చినట్లు వైల్డ్‌లైఫ్ సిబ్బంది తెలిపారు. కిన్నెరసానిలోకి ప్రవేశించే పర్యాటకులకు ప్రవేశ రుసుం గత ఏడాది రూ.15 ఉండగా ఈ ఏడాది రూ.20 పెరిగింది. అదేవిదంగా చిన్నారులకు ప్రవేశ రుసుము గతేడాది ఏడాది రూ.5 ఉండగా ఈ ఏడాది రూ.10లు వసూలు చేయనున్నట్లు తెలిపారు.

సదరం శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

దళారుల మాటలు నమ్మొద్దు: టీవీపీఎస్



మాట్లాడుతున్న గండపనేని సతీష్

సూపర్‌బజార్(కొత్తగూడెం): మూడు నెలల తరువాత కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో శనివారం జరగనున్న సదరం శిబిరం వికలాంగులు సద్వినియోగం చేసుకోవాలని, దళారుల మాటలను నమ్మి మోసపోవద్దని తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘం(టీవీపీఎస్) అధ్యక్షుడు గుండపనేని సతీష్ కోరారు. శుక్రవారం సంఘ కార్యాలయంలో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మా ట్లాడారు. గతంలో అనర్హులుగా గుర్తించిన వారు మళ్లీమళ్లీ రావడం వల్ల అర్హులకు ఇబ్బందిగా ఉంటుందని, కాబట్టి గతంలో డాక్టర్లతో అనర్హులుగా గుర్తించబడి సర్టిఫికెట్ పొందినవారు శిబిరానికి రావొద్దని సూచించారు. కొత్తగూడెం తప్ప మిగిలిన మండలాల నుంచి వచ్చే వికలాంగులు ఆయా మండలాల వెలుగు (ఐకేపీ) కార్యాలయం నుంచి టోకెన్ తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశంలో పాల్వంచ గౌరవ సలహాదారు రామ య్య, ఇల్లందు మండల అధ్యక్షుడు శ్రీను, కొత్తగూడెం సభ్యులు కళాబాబులు పాల్గొన్నారు.

వికలాంగులకు పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ

కొత్తగూడెంఅర్బన్: వికలాంగులకు ఉద్యోగ పోటీపరీక్షల కోచింగ్ ఉచితంగా శిక్షణ పొందేందుకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా సంక్షేమ శాఖా అధికారిని ఝాన్సీలక్ష్మీబాయి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. 40 శాతం పైబడి సదరం ధ్రువీకరణ పత్రం కలిగిన శారీరక, అంధుల నుంచి తెలంగాణ కో ఆపరేటీవ్ కార్పోరేషన్ హైదరాబాదు వారు ఈ నెల 20తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవచ్చునని పేర్కొన్నారు. ఆసక్తి గలవారు WWW.tvcc.te a nfa na.gov.in/www.wdrc.te a nfa na.i n నందు జిల్లా సంక్షేమ శాఖా కార్యాలయం, విద్యానగర్, హైదరాబాద్ పంపించాలని ఆమె తెలిపారు. వివరాలకు 99485 86757ను సంప్రదించాలన్నారు. ఆమె ఆ ప్రకటనలో సూచించారు.

కేటీపీఎస్ 7వ దశలో ప్రమాదవశాత్తు ఒకరికి గాయాలు

పాల్వంచ: కేటీపీఎస్ 7వ దశ నిర్మాణంలో పనిచేస్తున్న కార్మికుడికి ప్రమాదవ శాత్తు గాయాలయ్యాయి. స్థానికులు కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. జార్ఖండ్‌కు చెందిన పల్గుణ అనే కార్మికుడు కేటీపీఎస్ 7వ దశ నిర్మాణంలో ఓ ప్రయివేట్ కంపెనీలో పనిచేస్తున్నాడు. శుక్రవారం ఎప్డీ ఫ్యాన్ నిర్మాణం వద్ద పది మీటర్ల ఎత్తైన ప్రదేశం నుంచి జారి పడటంతో కాలు విరిగింది. దీంతో వెంటనే స్థానిక ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం భద్రాచలం తరలించారు.

జెన్‌కో సీఎండీకి 1535 నాయకుల అభినందన



సీఎండీకి పుష్పగుచ్ఛం అందిస్తున్న దృశ్యం

పాల్వంచ: కేంద్ర ప్రభుత్వం చే సీపీఐబి అవార్డు అందుకోవడం పట్ల టీఎస్ జెన్‌కో సీఎండీ ప్రభాకర్ రావును తెలంగాణా స్టేట్ పవర్ ఎంప్లాయీస్ యూనియన్ (1535) నాయకులు అభినందనలు తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ లోని విద్యుత్ సౌదలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఏ ఎం.ఎ.వజీర్ జెన్‌కో సీఎండీని కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. జెన్‌కోను ప్రపంచంలోనే నంబర్ వన్‌గా నిలపాలని కోరారు. సీఎండీని కలిసిన వారిలో రాష్ట్ర సహాయ కార్యదర్శి సయ్యద్ సులేమాన్ తదితరులు ఉన్నారు.

టీ20 లీగ్ గ్రామీణ క్రీడాకారులకు వరం

ముగింపు సభలో వక్తలు

సూపర్‌బజార్(కొత్తగూడెం): తెలంగాణ టీ20 లీగ్ మ్యాచ్‌లతో ష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతిభ కలిగిన క్రికెట్ క్రీడాకారులు వెలుగులోకి వచ్చే అవకాశం ఏర్పడిందని కొత్తగూడెం డీఎస్పీ ఎస్ఎం.అలీ, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు జీవీ కే మనోహర్ అన్నారు. ప్రకాశం స్టేడియంలో శుక్రవారం జరిగిన ముగింపు సభకు వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో ఇలాంటి లీగ్ మ్యాచ్‌లు జరగడం క్రికెట్ క్రీడాకారులకు భవిష్యత్ మీద భరోసా ఏర్పడిందన్నారు. సంకల్పంతో ఎదిగితే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో కూడా ఆడటానికి అవకాశాలు లభిస్తాయని వ్యాఖ్యానించారు. లీగ్ మ్యాచ్‌లలో పాల్గొంటున్న క్రీడాకారులు తమ ప్రతిభకు మరింత పదునుపెట్టి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదిగేందుకు కృషి చేయాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఉమ్మడి జిల్లా క్రికెట్ అసోసియేషన్ గౌరవ కార్యదర్శి చేకూరి వెంకట్ మాట్లాడుతూ జి.వెంకటస్వామి మెమోరియల్ పేరిట తెలంగాణ వ్యాప్తంగా నిర్వహిస్తున్న లీగ్ మ్యాచ్‌లను రాష్ట్ర మంత్రి కె.తారకరామారావు, ప్రభుత్వ సలహాదారు జి.వివేక్‌లు డిసెంబర్ 22న హైదరాబాద్‌లో ప్రారంభించారని తెలిపారు. ఈనెలలోనే సిద్ధిపేటలో వరంగల్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఎంపిక చేసిన జట్టుతో సెమీఫైనల్స్ జరుగుతుందని వివరించారు. దీంతో పాత పది జిల్లాల నుంచి 10 జట్లును ఎంపిక చేసి ఫేజ్ 2లో హైదరాబాద్ నుంచి ఆరుగురు క్రీడాకారులను కలుపుకుని ఐపీఎల్ మాదిరిగా మ్యాచ్‌లు జనవరి 22 నుంచి ఫిబ్రవరి 15 వరకు నిర్వహిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో లీగ్ మ్యాచ్‌లకు అంపైర్లుగా వ్యవహరించిన మాలిక్, శేషు, వ్యాఖ్యాతలుగా వ్యవహరించిన పవన్, బండి విజయ్‌భాస్కర్, ఖాలిద్, స్కోరర్ సన్నిసోబర్స్‌లు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను విస్మరించిన కేసీఆర్

- విద్యార్థుల త్యాగం, సకల జనుల పోరాటమే తెలంగాణ
- ప్రజలపై భారం మోపిన ప్రధాని
- మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి స్పష్టీకరణ



మాట్లాడుతున్న రాంరెడ్డి దామోదర్‌రెడ్డి

ఇల్లెందు: గత ఎన్నికల ముందు టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన ఎన్నికల హామీలను విస్మరించిందని రాష్ట్ర మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి విమర్శించారు. ఇల్లెందు వచ్చిన ఆయన తొలుత ప్రముఖ విద్యావేత్త డి. వెంకటేశ్వరరావును పరామర్శించారు. అనంతరం పట్టణ అధ్యక్షుడు ఎస్కే జానీ గ్యార్మీ ఫంక్షన్‌కు హాజరై దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అంతకు ముందు పార్టీ కార్యాలయంలో ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మా ట్లాడతూ కోటి ఉద్యోగాలు ఇస్తానని ప్రకటించిన మోడీ మూడేళ్లలో ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదన్నారు. ప్రజలపై పెను భారం మోపేం దుకు మోడీ వెనుకాడలేదన్నారు. నల్లధనం వెలికి తీయకపోగా జీఎస్టీ, పెద్ద నోట్ల రద్దుతో ప్రజలపై పెను భారం పడిందన్నారు. తెలంగాణలో 1200మంది విద్యార్థుల త్యాగంతో చలిం చిన సోనియాగాంధీ తెలంగాణ ప్రకటించిందన్నారు. కేసీఆర్ వల్లనో, టీఆర్ఎస్ వల్లనో తెలంగాణ రాలేదన్నారు. రాష్ట్రంలో కేసీఆర్‌ది గారడీ ప్రభుత్వంగా అభివర్ణించారు. మూడేళ్ల పాలన ప్రజలకు అర్థమైందన్నారు. కేజీ టూ పీజీ, దళితులకు, గిరిజనులకు, మైనార్టీలకు రిజర్వేషన్ పెంపు అడ్రస్ లేకుండా పోయిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించి పార్టీని బలోపేతం చేస్తామన్నారు. బూత్ లెవల్ నుంచి కాంగ్రెస్ బలోపేతం చేస్తామని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు దిశగా పయనించేలా అన్ని గ్రూపులను సమాయత్తం చేస్తున్నట్లు తెలిపారు. టీఆర్ఎస్ నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్‌లోకి చేరేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఆయన వెంట సోదరుడు రాంరెడ్డి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ నేతలు చీమల వెంకటేశ్వర్లు, బి. రాం చందర్ నాయక్, బానోతు హరిప్రియ, అజ్మీరా మంజ్యా శ్రీనునాయక్, భూక్యా దళ్ సింగ్ నాయక్, మండల అధ్యక్షుడు పోషం వెంకటేశ్వర్లు, సుదర్శన్ కోరీ, జీవీ భద్రం, నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు.



సైదులు పెంచుతున్న వివిధ రకాల మొక్కలు

పడేయకుండీ..!

పనికిరాని ప్లాస్టిక్ డబ్బాల్లో మొక్కల పెంపకం • చిరుద్యోగి సైదులు 'పచ్చటి' ప్రయత్నం

అశ్వారావుపేటరూరల్:

కాదేదీ వ్యర్థం అన్నట్లు..వినియోగించిన ప్లాస్టిక్ డబ్బాలను ఎంచక్కా పూలకుండీలుగా చేసేశారు. వాటిల్లో పచ్చటి మొక్కలను పెంచి..ఆహ్లాదాన్ని పంచుతున్నారు అశ్వారావుపేట ఐటీడీఏ సబ్ డివిజన్ కార్యాలయంలో అటెండర్‌గా పని చేస్తున్న ఎం.సైదులు. ఈయన ఆఫీస్ సమీపంలోని ప్రభుత్వ క్వార్టర్‌లో నివాసం ఉంటూ..వృథాగా పడి ఉన్న మంచినూనె క్యాన్లు, పాడైన మినరల్ వాటర్ క్యాన్లు, పగిలిన టబ్, పనికిరాని ప్లాస్టిక్ బకెట్లు, చెత్త వేసుకునే డస్ట్ బిన్లు, ప్లాస్టిక్ జగ్గులు, పెద్దపెద్ద మూతలు, వృథా పైపులు, చిన్నపాటి రేకు డబ్బాలను పూలకుండీలుగా మార్చారు. పూలు, పండ్ల మొక్కలు, ఔషధ, క్రోటాన్ మొక్కలను సంరక్షిస్తున్నారు. కలబంద, కనకాంబరాలు, గోరింటాకు, బంతి పూల మొక్కలు, పామాయిల్, నిమ్మ, జామ, కరివేపాకు, మందారం, సీతాఫలం, గూలాబీ, పనస, బొప్పాయి ఇలా తీరొక్క మొక్కలు చక్కగా పెరుగుతున్నాయి. మనసు పెడితే..ఏదీ నిరుపయోగం కాదని, మన ఇళ్లల్లో ఉండే ప్లాస్టిక్ డబ్బాలను పడేయకుండా ఎంచక్కా మొక్కలు పెంచేయండని ఆయన సూచిస్తున్నారు.



ప్లాస్టిక్ ఖాళీ నూనె డబ్బాల్లో..



మట్టి కుండలో మొక్క..



డస్ట్‌బిన్లలో..



మూలన పడేసిన మినరల్ వాటర్ క్యాన్‌లో..



ఇంటి వద్ద ఖాళీ ప్రదేశంలో..

డబ్బు ఆదా..ఆనందం

ఖాళీ డబ్బాల్లో చాలాకాలంగా మొక్కలు పెంచుతున్నా. అవి పెరిగి పూలు పూస్తుంటే ఎంతో ఆనందంగా అనిపిస్తోంది. డబ్బు పెట్టి కొనకుండానే పూల కుండీలుగా మనమే చేసుకోవచ్చు. మొక్కలు పెరిగితే ఇంటి ముందు చాలా మంచిగా అనిపిస్తుంది.

– ఎం.సైదులు, ఐటీడీఏ చిరుద్యోగి, అశ్వారావుపేట



అనారోగ్యం

గప్



తారని వైద్యులు సూచిస్తున
కలు మోగిస్తున్న


కొత్తగూడెంటౌన్:

ఇటీవల కాలంలో కొన్ని రకాల చిప్స్ ప్యాకె ట్లలో వివిధ రకాల ఆట బొమ్మలు వస్తున్నాయి. వీటితో ఆడుకునేందుకు పిల్లలు పదేపదే ఆ ప్యాకె ట్లను కొనేలా ఆయా కంపెనీలు మరింత వ్యాపారం పెంచుకుంటున్నాయి. బడా కంపెనీలను పోలిన ట్లే..స్థానికంగా కొందరు రంగురంగుల ప్యాకెట్లలో చిప్స్, వివిధ బిర్యానీల పేరిట తిను బండారాలను అమ్మేస్తున్నారు. రూపాయి నుంచి మొదలైన ప్యాకెట్ ధర రూ.2, రూ.5, రూ.10 చొప్పున విక్ర యిస్తున్నారు. చిన్నారులు ఏడు స్తున్నారని పెద్దలు కూడా ఆయా చిప్స్ ప్యాకె ట్లను అమ్ముతు న్నారు. కానీ.. చాలా మంది పిల్లలు ఆడు కుంటూ ఆట వస్తు వులను మింగేస్తు న్నారు. అవి కడు



జాగ్రత్తలు ఇలా..

- పిల్లలు ఆడుకునేప్పుడు వారి నోటికంటే కొంచెం పెద్దసైజులో ఉండే ఆట వస్తువులు ఇవ్వాలి.
- తినుబండారాలతో వచ్చే ఆట వస్తువులను కొద్ది సేపు ఆడుకోనిచ్చి, వాటిని దూరంగా పడేయాలి.
- పిల్లలు ఆడుకునేప్పుడు తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు వారిని గమనిస్తుండాలి.
- చిన్న,చిన్న వస్తువులను ఇళ్లల్లో పిల్లలకు అందకుండా, ఎత్తులో దాయాలి.
- చిన్నారులు నోట్లో ఆటవస్తువులు పెట్టుకున్నప్పుడల్లా వారిని వారించాలి.



చిన్నారి అన్నవాహికలో ఇరుక్కున్న



...ప్స్‌గా..

బొమ్మలు కలిగిన చిప్స్ ప్యాకెట్లు

ఆటబొమ్మలు..ప్రమాద ఘంటికలు

పిల్లల గొంతులో, కడుపులో ఇరుక్కుపోయి చిక్కులు

చిప్స్ కావాలి..పిల్లలు ఒక్కటే మారాం. అందులో ఉండే..ఆటవస్తువుల కోసం ఏడిచిమరీ కొనమంటారు. రకరకాల నాణేలు, విజిల్లు, ఉంగరాలు, కార్టూన్ బొమ్మలు చేతబట్టి ఆడుకునే క్రమంలో మింగేస్తున్నారు. గొంతులో ఇరుక్కొని ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారు. కొన్నిరకాల నాసిరకం చిప్స్ తిని అనారోగ్యం పాలవుతున్నారు. తల్లిదండ్రుల అప్రమత్తతతోనే పిల్లలను కాపాడుకోగలుగుతారు. ఆటబొమ్మలు కాస్తా..ప్రమాద ఘంటికలుగా మారుతున్న తీరుపై 'సాక్షి' ప్రత్యేక కథనం.



...ల్లో ఇరుకుపోయి..పిల్లలను అల్లడంతల్లడం చేస్తున్నాయి. ముఖ్యంగా స్పిన్నింగ్ వీల్స్ దగ్గర నుంచి కాయిన్లు, విజిల్లు, చేతి ఉంగరాలు, వాచ్ బ్యాటరీలు, కార్టూన్ బొమ్మలు, ఇతర పలు రకాల ఆటవస్తువులు చిప్స్ ప్యాకెట్లలో వస్తున్నాయి. చిప్స్, ఇతర తినుబండారాలు తిన్నాక ఆట వస్తువులను నోట్లో పెట్టుకుని ఆడుకుంటూ తెలిసో, తెలియకో మింగేస్తున్నారు. బొమ్మలు రెండు నుంచి మూడు అంగులాల సైజ్‌లో ఉండడం, తినుబండారాల రుచి వాటికి కూడా అంటుకుని ఉంటుండడంతో కావాలనే కొన్నిసార్లు నోట్లో వేసుకుంటున్నారు. ఇవి ఇరుక్కుపోయి మాట రాకపోవడం, బలవంతంగా దగ్గు వస్తుండటం, ఆయాసం రావడం, గాలి కష్టంగా పీల్చడం వంటి లక్షణాలను గుర్తిస్తే వెంటనే ప్రాథమిక చికిత్స అందించాలి. ప్రమాదాన్ని గుర్తించిన వెంటనే చిన్నారులను వెనుకభాగం నుంచి పొట్టపై చేతులుపెట్టి, గట్టిగా అధిమి పట్టుకుని నొక్కాలి. మరో విధానంలో పిల్లలను తల కిందులుగా వేలాడదీసి ఉంచడం వల్ల గొంతులోగానీ, అన్నవాహికలోగానీ ఇరుక్కుపోయిన వస్తువులు బయటకొస్తాయి.



...జెం ఎక్స్‌రే



చిన్నారి ఊపిరితిత్తుల్లోకి వెళ్లిన ఆట వస్తువు

ఇవి ప్రమాదకరమే..

ఇటీవల చిన్నపిల్లలు ఆట వస్తువులను నోట్లో పెట్టుకుని అనుకోకుండా మింగేస్తున్నారు. దీంతో వారు ప్రమాదాలకు గురవుతున్నారు. కాయిన్స్ మింగారని, ఆట వస్తువులు గొంతులోకి, కడుపులోకి జారిపోయాయని మా ఆస్పత్రికి ఇలాంటి కేసులు తరచుగా వస్తూనే ఉన్నాయి. తల్లిదండ్రులే తమ పిల్లలను పర్యవేక్షించుకోవాలి. ఒకవేళ మింగితే వెంటనే ఆస్పత్రికి తేవాలి. ఈ చిప్స్ ప్యాకెట్లలోని వస్తువులు చిన్నారులకు ప్రమాదకరంగా మారుతున్నాయి.

– డాక్టర్ జి.రవిబాబునాయక్, ఈఎన్‌టీ స్పెషలిస్ట్, కొత్తగూడెం



దేవుడ్రా

ఏటీఎంలు పనిచేయక, డబ్బులు రాక జనం తిప్పలు

చుంచుపల్లి: బ్యాంకుల ఏటీఎం కేంద్రాల్లో వినియోగదారులు డబ్బులు తీసుకునేందుకు వెళితే నిరాశే ఎదురవుతోంది. ముఖ్యమైన బ్యాంకుల ఏటీఎం సెంటర్ల వద్ద 'ఔట్ ఆఫ్ సర్వీస్' అనో, 'క్యాష్ నాట్ అవైలబుల్ ' అనో కనిపిస్తోంది. కొన్ని కేంద్రాలయితే చాలా కాలంగా ఉపయోగంలోనే ఉండట్లేదు. అత్యవసరంగా నగదు తీసుకోవాల్సిన వారు..సమయానికి ఇవి పనిచేయక, చేతిలో పైసలు లేక దేవుడా..అని ఆవేదన చెందుతున్నారు. కొత్తగూడెం పట్టణ పరిసర ప్రాంతాల్లో 20కిపైగా ఏటీఎంలలో సరైన నగదు నిల్వలు లేవు. నగదు జమ చేసే సిబ్బందిపై పర్యవేక్షణ లేక ఈ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. కొత్తగూడెం హెడ్డాఫీస్, చిట్టి రామవరం, రామవరం, పోస్టాఫీస్ సెంటర్, సూపర్‌బజార్, ఎస్‌బీహెచ్ పోస్టాఫీస్, గణేష్ టెంపుల్, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి సెంటర్లలో గల వివిధ బ్యాంకుల ఏటీఎంలలో డబ్బు నిల్వలు లేవు. నిత్యం రద్దీగా ఉండే రామవరం ప్రధాన సెంటర్ ఏటీఎం పూర్తిగా పనిచేయట్లేదు.

ఎంతకని తిరగాలి..?



నగదు డ్రా చేయడానికి పట్టణంలోని అన్ని ఏటీఎంల వద్దకు వెళ్లాను. ఎక్కడ చూసినా డబ్బులే లేవు. అసలు కొన్నిచోట్ల పనిచేయడమే లేదు. బ్యాంకు అధికారులు స్పందించాలి. ఖాతాదారులకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరుతున్నా.

– పి.రవిరాజు, కొత్తగూడెం

ఎప్పుడూ రద్దీగా ఉండే హెడ్డాఫీస్ ఏటీఎం వెలవెలబోతూ..



సింగరేణి హెడ్డాఫీస్ వద్ద నగదు లేని ఏటీఎంలు





రామవరంలో నగదు నిల్వలు లేని ఎస్‌బీఐ ఏటీఎం





ఖమ్మం బైపాస్‌రోడ్డు ఏటీఎం పనిచేయక.. పైపులు పెట్టుకున్న దుకాణదారుడు

ఖమ్మంలో మొరాయింపు..

ఒకవైపు పండుగ సీజన్ మొదలైంది. మరోవైపు నెలలో మొదటి వారం జీతాలు తీసుకునే సమయం. అయినా ఖమ్మం నగరంలోని ఏటీఎంలు పనిచేయట్లేదు. కొన్నింటిలో నగదు లేదని చెబుతుండగా..మరికొన్ని సాంకేతిక సమస్యలతో నిరుత్సాహ పరుస్తున్నాయి. నగరంలో చాలా ఏటీఎంలలో ఇదే పరిస్థితి కనిపిస్తోంది.

– సాక్షిఫొటో జర్నలిస్ట్, ఖమ్మం

ఇబ్బంది పడ్డా..



కొత్తగూడెం ఏటీఎంలలో డబ్బులు లేక చాలా ఇబ్బంది పడ్డా. పొద్దటి పూట ఏ సెంటర్‌కు పోయినా..డ్రా చేసుకునే చాన్సే ఉండడం లేదు. ఇలా అయితే..మేమేం చేయాలి. ఎప్పటికప్పుడు డబ్బు నిల్వలు జమ చేసేలా చూడాలి.

– కె.దేవాదానం

లక్ష్యంమేర ఉత్పత్తి చేయాలి

సింగరేణి సీఎండీ శ్రీధర్



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న సీఎండీ శ్రీధర్

గోదావరిఖని(పెద్దపల్లి జిల్లా), కోల్‌బెల్ట్ (భూపాలపల్లి జిల్లా), సింగరేణి (కొత్తగూడెం):

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మిగిలిన మూడు నెలల కాలంలో లక్ష్యాల మేర బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలని సింగరేణి సీఎండీ ఎన్.శ్రీధర్ సంస్థలోని 11 ఏరియాల జీఎంలను ఆదేశించారు. రానున్న మూడేళ్లలో ప్రారంభం చేయాల్సిన కొత్త గనులపై కూడా ఏరియాల వారీగా హైదరాబాద్ లోని సింగరేణి భవన్‌లో శుక్రవారం ఆయన ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. డిసెంబర్ నెలతో ముగిసిన తొమ్మిది నెలల కాలంలో సాధించిన ప్రగతిని సమీక్షించారు. మిగిలిన మూడు నెలల కాలంలో రోజుకు 2.10లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా జరపాలని సూచించారు. నిర్దేశిత వార్షిక లక్ష్యాలను సాధించి తద్వారా పెరిగిన రాష్ట్ర విద్యుత్ అవసరాలకు తగినంత బొగ్గు అం దించాలన్నారు. డిసెంబర్‌తో ముగిసిన తొమ్మి ది నెలల్లో 420 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేశామని, మార్చి నాటికి మిగిలిన 90 రోజుల్లో మరో 200 లక్షల టన్నుల బొగ్గు ఉత్ప త్తి జరగాలని అన్నారు. డిసెంబర్ చివరి నాటికి గత ఏడాది కన్నా 9శాతం వృద్ధితో 467 లక్షల టన్నుల రవాణా చేశామని, ఇంకా మిగిలిన మూడు నెలల కాలంలో ఇంకా 193 లక్షల టన్నుల రవాణా చేసేందుకు ప్రణాళికలు రూ పొందించాలన్నారు. డిసెంబర్ నెలాఖరుకు గత ఏడాదిపై 28 శాతం వృద్ధితో 282.9 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓబీని తొలగించామని, మిగిలిన మూడు నెలల కాలంలో రోజుకు 14లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ తొలగించాలని చెప్పారు. త్వరలో ప్రారంభించనున్న కొత్త గనులపై కూడా సమీక్ష నిర్వహించారు. ఒడిశా రాష్ట్రంలోని నైనీ బొగ్గు గని ప్రారంభానికి సంబంధించిన ఏర్పాట్లపై కూడా నైనీ బ్లాకు జీఎం విజయరావుకు ఆదేశాలు జారీ చేశారు. పీఅండ్‌పీ డైరెక్టర్ బి.భాస్కర్ రావు, ఆపరేషన్స్ డైరెక్టర్ ఎస్. చంద్రశేఖర్, ఈఅండ్‌ఎం డైరెక్టర్ ఎస్.శంకర్, మార్కెటింగ్ జీఎం బి.కిషన్‌రావు, పీఅండ్‌పీ జీఎం ఆంథోని రాజా, సీడీఎస్ జీఎం జె.నాగయ్య, మెటీరియల్ ప్రొక్యూర్‌మెంట్ జీఎం టి.నాగేశ్వర్‌రావు, జీఎం వై.రాజేశ్వర్‌రెడ్డి, జీఎంలు వైజీకే మూర్తి, టి.వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

రవాణాలో అగ్రగామి కొత్తగూడెం



ఆర్‌సీహెచ్‌పీలో బొగ్గు లోడింగ్ దృశ్యం

- రైలు మార్గంలో 53.81 లక్షల టన్నుల బొగ్గు తరలింపు
- రోడ్డుమార్గంలో 15.41 లక్షల టన్నులు..

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెం ఏరియా బొగ్గు ఉత్పత్తితోపాటు బొగ్గు రవాణాలో కూడ సింగరేణి వ్యాప్తంగా అగ్రగామిగా నిలుస్తోంది. ఒక్క డిసెంబర్ మాసంలో 10.18 లక్షల టన్ను ల ఉత్పత్తిచేసి రికార్డ్ నెలకొల్పింది. 2017–18 ఆర్థిక సంవత్సరంలో గత ఏప్రిల్ మాసం నుంచి డిసెంబర్ వరకు(9 నెలల కాలంలో) రైలు మార్గం ద్వారా 53, 81,92,858 టన్నులను, రోడ్డు (లారీల ద్వారా) 15,41, 56,052 లక్షల టన్నులు... మొత్తం 69,23, 48,910 టన్నుల బొగ్గును రుద్రంపూర్‌లోని కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ ద్వారా తరలించారు.

బొగ్గు రవాణా వివరాలు

ఏరియాల పేర్లు	రైలు మార్గం ద్వారా రవాణా	రోడ్డు మార్గం ద్వారా..
కొత్తగూడెం	53,81,92,858	15,41,56,052
ఇల్లెందు	22,56,454	8,54,037
మణుగూరు	42,28,809	8,67.300
బెల్లంపల్లి	36,39,73,178	7,67,30.014
మందమర్రి	20,74,06,424	7,33,37,176
శ్రీరాంపూర్	22,29,15,346	18,68,98.349
ఆర్జీ–1	36,07,85,194	26,75,44.415
ఆర్జీ–2	4,45,20,011	3,42,71,414
ఆర్జీ–3	0	0
భూపాలపల్లి	0	25,22,61,572
అడ్రియాల ప్రాజెక్ట్	0	88,273
మొత్తం	27,96,99,941	1,22,62,04,992

16న ఈపీ ఆపరేటర్లకు ఆన్‌లైన్ కౌన్సెలింగ్

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణిలో ఉన్న ఆపరేటర్ 105 పోస్టులకు ఈ నెల 16న వివిధ ఏరియాలలో ఆన్‌లైన్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు, ఈ కౌన్సెలింగ్ టీబీజీకేఎస్ ఒత్తిడి వలనే యాజమాన్యం నిర్వహించనున్నదని టీబీజీకేఎస్ నాయకులు, ఆకునూరి కనకరాజు తెలిపారు. శుక్రవారం ఆయన 'సాక్షి'తో మాట్లాడుతూ బీ,సీ,డీ గ్రేడ్ ల వారీగా సీనియర్లకు ఉదయం 11.30 గంటలకు, జూనియర్లకు అదేరోజు మధ్యాహ్నం 2.30 గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆన్‌లైన్ కౌన్సెలింగ్ కొత్తగూడెం కార్పొరేట్ ఏరియాలోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో, ఆర్‌జీ– 1 ఏరియాలోని టీటీసీ సెంటర్‌లో, శ్రీరాంపూర్ ఏరియాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

7న సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరం

సింగరేణి(కొత్తగూడెం): ఈ నెల 7న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 రెండు గంటల వరకు కొత్తగూడెంలోని సింగరేణి ప్రధానాస్పత్రిలో సూపర్ స్పెషాలిటీ వైద్యులు వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు జీఎం పర్సనల్ ఏ.ఆనందరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లోని కామినేని, యశోద, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల కార్డియాలజిస్ట్, న్యూరాలజిస్ట్, యురాలజిస్ట్, నెఫ్రాలజిస్ట్, గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్, అంకాలజిస్ట్ తదితర వైద్య నిపుణులు శిబిరానికి హాజరవుతారని పేర్కొన్నారు. సింగరేణీయులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఓసీలకు వ్యతిరేకంగా పోరాడుదాం

ఓపెన్ కాస్టుల వ్యతిరేక పోరాట కమిటీ సమావేశంలో అఖిలపక్షం పిలుపు



సదస్సుకు హాజరైన ప్రజలు



మాట్లాడుతున్న న్యూడెమోక్రసీ నేత మధు

గుండాల(భద్రాద్రి కొత్తగూడెం): గుండాల నుంచి భూపాలపల్లి వరకు విస్తరిస్తున్న ఓపెన్ కాస్టులకు వ్యతిరేకంగా ఉద్యమించాలని అఖిల పక్ష రాజకీయ నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం గుండాలలో జరిగిన ఓపెన్ కాస్టుల వ్యతిరేక పోరాట కమిటీ సమావేశంలో న్యూడెమోక్రసీ, సీపీఎం రాష్ట్ర నాయకులు ఆవునూరి మధు, పోతినేని సుదర్శన్‌రావు మాట్లాడారు. అభివృద్ధి, అవసరాల పేరుతో పాలకులు విధ్వంసపు విధానాలను అవలంబిస్తున్నారని విమర్శించారు. ఓపెన్‌కాస్టుల ద్వారా బొగ్గు వెలికితీస్తే తీవ్రమైన నష్టాలుంటాయని పర్యావరణ వేత్తలు, శాస్త్రవేత్తలు సూచించినా పాలకులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం గుండాల నుంచి భూపాలపల్లి వరకు ఓపెన్‌కాస్టులకు విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందిస్తోందన్నారు. సీపీఐ, సీపీఎం జిల్లా కార్యదర్శులు ఎస్‌కె సాబీర్‌పాషా, అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ ఓసీలతో సహజసిద్ధమైన అడువులు, గోదావరిలోయ పరీవాహక ప్రాంతంలోని సారవంతమైన పచ్చని పంటపొలాలు విధ్వంసమవుతాయని అన్నారు. లక్షలాది ఎకరాల్లో వ్యవసాయం, వందలాధి గ్రామాలు కనుమరుగు అవుతాయన్నారు. ప్రజలు సర్వస్వం కోల్పోతారన్నారు. టీడీపీ నాయకులు వట్టం నారాయణ, తుడుందెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి జవాజీ లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ నాయకులు పోషం నర్సింహారావు, తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్, అఖిలపక్ష నాయకులు బీ.శ్రీను, నిత్యానందం, వి.చంద్రయ్య, కొమరం శాంతయ్య, కోరం సీతారాములు పాల్గొన్నారు.

ర్యాలీకి అనుమతించని పోలీసులు

గుండాల మండల కేంద్రంలో ఓపెన్‌కాస్టుల వ్యతిరేక పోరాట కమిటీ ర్యాలీకి పోలీసులు అనుమతి నిరాకరించారు. 144 సెక్షన్ నేపథ్యంలో ర్యాలీ నిర్వహించొద్దంటూ అడ్డుకున్నారు. దీంతో నాయకులు సదస్సు నిర్వ హించుకుని వెనుదిరిగారు.

బాస్కెట్‌బాల్ పోటీలు ప్రారంభం

కోల్‌బెల్ట్(భూపాలపల్లి జిల్లా): భూపాలపల్లి ఏరియాలో డిపార్ట్‌మెంటల్ స్థాయి బాస్కెట్ బాల్ పోటీలను శుక్రవారం పర్సనల్ మేనేజర్ డాక్టర్ రాజేంద్రకుమార్ ప్రారంభించారు. ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో ఈ పోటీలను నిర్వహిస్తున్నారు. కేటీకే 1, 5, కేఎల్‌పీ, ఓసీపీ జట్ల మధ్య మ్యాచ్‌లు జరిగాయి. తొలుత పర్సనల్ మేనేజర్ క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో క్రీడల గౌరవ కార్యదర్శి ఎండీ మధార్ సాహెబ్, స్పోర్ట్స్ ఆఫీసర్ పర్స శ్రీనివాస్, కో–ఆర్డినేటర్ బానోతు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి విద్యార్థుల విరాళం

ఇల్లెందుఅర్బన్: హైదరాబాద్‌లోని ఓ అనాథాశ్రమంలోని వికలాంగులకు ఇల్లెందుఏరియా సింగరేణి ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆర్థిక సాయం చేశారు. రూ 56,600 విరాళాలు సేకరించి ఇటీవల వారికి అందజేసి వారి సేవా దృక్పథం చాటుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాల కరస్పాడెంట్, ఏరియా పర్సనల్‌మేనేజర్ లక్ష్మీనారాయణ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం నిర్మలరాణి, ఉపాధ్యాయులు నారయణ,వీరభద్రం, లక్ష్మీ,రజిత, రవి, తదితరులు పాల్గొన్నారు.



ప్రశంస పత్రాలతో విద్యార్థులు, పాఠశాల యాజమాన్యం

మరోమారు ఉద్యమానికి రె'ఢీ'

దేవుడు వరమిచ్చినా.. పూజారి కనికరించట్లేదు అన్న చందమే పూజారులకు ఎదురవుతుంది. తమ సమస్యల పరిష్కారానికి సీఎం కేసీఆర్ చొరవ చూపి కనికరించినా.. దేవాదాయశాఖ అధికారులు మాత్రం కనికరించేలా కనబడటం లేదు. దీంతో చేసేది లేక మరోసారి అర్చక, ఉద్యోగులు ఆర్జిత సేవలు నిలిపివేసి ఉద్యమబాట పట్టనున్నారు. దీనిలో భాగంగా శనివారం ఖమ్మంలో రాష్ట్ర స్థాయి అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు.

- సగం వేతనం ఇవ్వడంపై అర్చక, ఉద్యోగుల ఆందోళన
- ఆర్జిత సేవలు నిలిపేయాలని నిర్ణయం!
- నేడు ఖమ్మంలో రాష్ట్ర స్థాయి అత్యవసర సమావేశం

ఖమ్మంకల్చరల్:

రాష్ట్రంలోని 6ఏ, 6బీ, 6సీ కింద ఉన్న సుమారు 654 దేవాలయాల్లో పనిచేస్తున్న సుమారు 5,625 మంది అర్చక, ఉద్యోగులందరికీ ట్రెజరీ ద్వారా జీతాలను జనవరి 1 నాటికి చెల్లించాలని జీఓ జారీ చేసినా దేవాదాయశాఖ అధికారులు మాత్రం దాన్ని పరిగణలోకి తీసుకోవడం లేదు. కేవలం 738 మందికి మాత్రమే ట్రెజరీ ద్వారా జీతాలను అందజేస్తున్నారు. స్కేలు ప్రకారం పూర్తి వేతనాన్ని చెల్లించకుండా సగం జీతం మాత్రమే చెల్లిస్తున్నారు. మిగిలిన మొత్తాన్ని సంబంధిత ఆలయం నుంచి తీసుకోవాలని సూచిస్తున్నారు. ఇదిలా ఉండగా 738 కాకుండా మిగిలిన అర్చక, ఉద్యోగులకు ఆ సగం జీతం కూడా చెల్లించకపోవడం శోచనీయం.

దీంతో దేవాదాయశాఖ అధికారుల తీరుపై అర్చక, ఉద్యోగులు మండిపడుతూ మరోమారు ఉద్యమం చేసేందుకు రె'ఢీ' అంటున్నారు.

2005కు ముందు నియామకం అయిన వారికే వేతనాలు

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని దేవాలయాల్లో 2300 మంది పర్మినెంట్ సిబ్బంది ఉండగా, 3 వేల మందికి పైగా ఉద్యోగులు కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, ఇతర విధానాల్లో పనిచేస్తున్నారు. అయితే ఆందోళన నేపథ్యంలో వీరందరినీ రెగ్యులరైజ్ చేస్తూ 2015 పీఆర్సీ ప్రకారం వేతనాలు చెల్లించాలని సీఎం కేసీఆర్ ఆదేశించారు. అయితే అధికారులు మాత్రం 2005కు ముందు నియామకమైనా 738 మంది ఉద్యోగులుకు మాత్రమే పెరిగిన జీతాన్ని ట్రెజరీ ద్వారా అందిస్తూ అంతకుముందు ఉన్న వేతనాన్ని ఆలయాల నుంచి తీసుకోవాలని చెబుతున్నారు. మిగిలిన అర్చక, ఉద్యోగులకు ఆ సగం వేతనం కూడా అందించకపోవడంపై అర్చక, ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అయోమయంలో ఈఓలు, మేనేజర్లు

రాష్ట్ర దేవాదాయశాఖ ప్రవర్తిస్తున్న తీరు ఆయా జిల్లాల్లోని ఈఓలు, మేనేజర్లను సైతం అయోమయానికి గురిచేస్తున్నాయి. వారు సగం జీతం మాత్రమే చెల్లించి మిగిలిన సగాన్ని ఆలయాల ఈవోలు, మేనేజర్లను అర్చక, ఉద్యోగులకు చెల్లించాలని సూచించారు. అయితే ఇందుకు సంబంధించిన ఎటువంటి ఆర్డర్స్ అమల్లోకి రాకపోవడం ఆలయ ఈఓలు, మేనేజర్లు పలు ప్రాంతాల్లో అర్చక, ఉద్యోగులకు పాత జీతాలను చెల్లించడానికి నిరాకరిస్తున్నారు.


భిక్షాటనలో అర్చక, ఉద్యోగులు (ఫైల్)

సహనం కోల్పోయి ఉద్యమంలోకి

జీతం పెరిగిందన్నా ఆనందం ఏ ఒక్కరికి లేదని, 738 మందికి ఇస్తున్నాం అని చెబుతున్నప్పటికీ అది కూడా సగం జీతం చెల్లిస్తున్నారు.. మిగిలిన జీతానికి దేవాలయాల నుంచే తీసుకోవాలని కొర్రి పెట్టారు. ఇంకా ఇలాంటి సమస్యలు ఎన్నో ఉన్నాయని వీటన్నింటిని పరిష్కరించాలని ఎవరికీ చెప్పినా ఫలితం ఉండదని భావించి మరోమారు ఉద్యమంలోకి దిగుతున్నట్లు అర్చక, ఉద్యోగులు పేర్కొంటున్నారు. శనివారం ఖమ్మంలో రాష్ట్ర స్థాయి అర్చక, ఉద్యోగుల సమావేశాన్ని నిర్వహించేందుకు నిర్ణయించారు. సమావేశంలో ఆర్జిత సేవలు నిలిపివేసి ఉద్యమం తీవ్రతరం చేయాలనే మొదలైన తీర్మానాలను తీసుకోవాలనే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

సమావేశానికి హాజరుకావాలి



నగరంలోని గుంటు మల్లేశ్వరస్వామి ఆలయంలో శనివారం జరిగే అర్చక, ఉద్యోగుల సమావేశానికి అందరూ హాజరుకావాలి. మాటిమాటికీ అధికారుల చుట్టూ తిరిగినా, మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్నా పట్టించుకోవట్లేదు. ఇక చేసేది లేక మరోమారు ఉద్యమానికి సిద్ధమవుతున్నాం. ఇందుకు అన్ని ప్రజా సంఘాల వారు సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం.

– అర్చక, ఉద్యోగుల రాష్ట్ర జేఏసీ నేత డీవీఆర్ శర్మ

నేడు ఉమ్మడి జిల్లాలో మంత్రి తుమ్మల పర్యటన

సాక్షిప్రతినిధి, ఖమ్మం: రోడ్లు భవనాలు, స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మిషన్‌భగీరథ వైస్ చైర్మన్ వి.ప్రశాంత్‌రెడ్డితో కలిసి శనివారం భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో పర్యటించనున్నారు. హెలీకాప్టర్ ద్వారా వీరు ఉదయం 8.30 గంటలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని రథంగుట్టకు చేరుకుని ఇన్‌టేక్‌వెల్‌ను సందర్శిస్తారు. అనంతరం 10.15 గంటలకు మరిపెడ గురుకులాన్ని సందర్శిస్తారు. 11 గంటలకు తిరుమలాయపాలెం మండలం మాదిరిపురంలో మిషన్ భగీరథ పనులపై సమీక్ష నిర్వహిస్తారు. అనంతరం అక్కడి నుంచి హెలీకాప్టర్‌లో కరీంనగర్ వెళతారు.

నేటి నుంచి ఎంపీ పొంగులేటి..

ఖమ్మం: ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి శని, ఆదివారాల్లో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పర్యటించనున్నట్లు క్యాంపు కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదలైంది. శనివారం ఉదయం రఘునాథపాలెం మండలంలో ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్‌తో కలిసి లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తారు. అనంతరం మామిళ్లగూడెంలోని గాయత్రీభవన్‌లో జరుగుతున్న రుద్రస్వాహాకార పూర్వక చండీయాగానికి హాజరవుతారు. తరువాత తన క్యాంపు కార్యాలయంలో 2018 క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తారు. మధ్యాహ్నం నుంచి క్యాంపు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు. సాయంత్రం నగరంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని జరుగుతున్న ముగ్గుల పోటీలను ప్రారంభిస్తారు. ఆదివారం ఉదయం 10 గంటలకు క్యాంపు కార్యాలయంలో గ్రానైట్ వర్కర్స్ అసోసియేషన్ డైరీని ఆవిష్కరిస్తారు. అనంతరం షాదీఖానాలో జాతీయస్థాయి కరాటే పోటీలను ప్రారంభిస్తారు. 12 గంటలకు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగే సీఆర్‌పీ అసోసియేషన్ ఎడ్యుకేషనల్ సెమినార్‌కు హాజరై సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన డైరీలను ఆవిష్కరిస్తారు. మధ్యాహ్నం ఒంటి గంటకు సత్తుపల్లిలో కేసీఆర్ గౌతమ్ స్కూల్ ఆధ్వర్యంలో జరిగే పదోతరగతి ప్రతిభా పరీక్షను ప్రారంభిస్తారు. సాయంత్రం 4 గంటలకు కొత్తగూడెంలోని రైటర్‌బస్తీలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు.

మహిళను మోసం చేసిన కేసులో 6 నెలల జైలు

ఖమ్మంలీగల్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం అచ్యుతాపురానికి చెందిన కుర్సం బాబూరావు పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేసిన కేసులో 6 నెలల కఠిన కారాగార శిక్ష, రూ.10 వేల జరిమానా విధి స్తూ ఖమ్మం ప్రత్యేక మహిళా సెషన్స్ న్యాయస్థానం న్యాయమూర్తి ఎం.లక్ష్మణ్ శుక్రవారం తీర్పు చెప్పారు. జరిమానా చెల్లించకపోతే ఒక నెల సాధారణ జైలు శిక్ష విధించారు. కేసులోని వివరాలిలా ఉన్నాయి. ఫిర్యాదితో నిందితుడు పరిచయం పెంచుకుని పెళ్లి చేసుకుంటానని చెప్పి శారీరకంగా లోబరుచుకున్నాడు. తీరా పెళ్లి చేసుకోకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారు. సాక్షులను విచారించిన న్యాయమూర్తి ముద్దాయిపై నేరం రుజువైనందున శిక్ష విధించారు. ప్రాసిక్యూషన్ తరుపున అడిషనల్ పీపీ కర్లపూడి శ్రీనివాస్ వాదించగా లైజన్ ఆఫీసర్ నవీన్, కోర్టు కానిస్టేబుల్ నరసింహారావు, హోం గార్డు అయూబ్ సహకరించారు.

రేపు పొంగులేటి ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతిభా పరీక్ష

సత్తుపల్లి: సత్తుపల్లి, అశ్వారావుపేట నియోజకవర్గాల స్థాయిలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 10వ తరగతి చదివే విద్యార్థులకు ఈనెల 7న సత్తుపల్లిలోని కేపీఆర్ గౌతమ్ స్కూల్‌లో పొంగులేటి స్వరాజ్యం, రాఘవరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతిభా పరీక్ష నిర్వహించనున్నట్లు కేపీఆర్ స్కూల్ నిర్వాహకులు కొప్పుల ప్రసాద్‌రెడ్డి, మందపాటి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. సత్తుపల్లిలోని కేపీఆర్ పాఠశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పరీక్షకు రెండు నియోజకవర్గాల్లోని 140 పాఠశాలల నుంచి 2వేల మంది విద్యార్థుల వరకు హాజరవుతారని తెలిపారు. ఉదయం 11 నుంచి 12.30 గంటల వరకు పరీక్ష ఉంటుందని, అదేరోజు మధ్యాహ్నం 3 గంటలకు బహుమతి ప్రదానం ఉంటుందని తెలిపారు. మొదటి బహుమతిగా రూ.50,116, రెండో బహుమతిగా రూ.25,116, మూడో బహుమతిగా రూ.15,116, నాల్గవ బహుమతిగా రూ.10,116, ఐదో బహుమతిగా రూ.5,116తోపాటు కన్సోలేషన్ బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. సమావేశంలో ప్రిన్సిపాల్ కిరణ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కొప్పుల ప్రసాద్‌రెడ్డి

మాధారం డోలమైట్ మైన్ ఎదుట కార్మికుల ధర్నా


డోలమైట్ కర్మాగారం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న కార్మికులు

కారేపల్లి:

విశాఖ స్టీల్ ప్లాంట్ అనుబంధ మాధారం డోలమైట్ మైన్ ఎదుట ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, సీఐటీయూ, ఇఫ్టూల ఆధ్వర్యంలో సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కార్మికులు శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే జనరల్ షిప్టుకు కార్మికులు ఎవరూ హాజరుకాకుండా మైన్ ప్రధాన గేటు ముందు ధర్నా నిర్వహిస్తూ ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. సుమారు గంటపాటు విధులకు హాజరుకాకుండా నిరసన వెల్లిబుచ్చారు. నాయకులు మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్‌కు సొంత గనులను కేటాయించాలని, ఆర్ఐఎన్‌సీ 10 శాతం వాటాను అమ్మకాన్ని యాజమాన్యాలు విరమించుకోవాలని డిమాండ్ చేశారు. మాధారం నుంచి ఇల్లెందు–మహబూబాబాద్ ప్రధాన రహదారిని కలిసే ఒడ్డుగూడెం వరకు డబుల్‌రోడ్డు నిర్మాణాన్ని వీఎస్పీ యాజమాన్యం చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ధర్నాలో వివిధ కార్మిక సంఘాల నాయకులు జి నరసంహారావు, గుర్రం వెంకటేశ్వర్లు, బి వీరూ, కొల్లి వీరయ్య, నరహరి, శ్యాంసుందర్, బాలా జీ, కేవీ ప్రసాద్, వెంకటేష్, మంగీలాల్, తదితరులు పాల్గొన్నారు.





తెలుగు:
ఆక్సిజన్: మహేశ్వరి, ఎ/సి, డీటీఎస్ (కొత్తగూడెం),
లచ్చి: విశ్వరూపా, డీటీఎస్ (కొత్తగూడెం). జవాన్: దుర్గా, ఎ/సి, డీటీఎస్ (కొత్తగూడెం), ఖాకీ: శ్రీవెంకటేశ్వర, (పాల్వంచ), సప్తగిరి ఎల్ఎల్బీ: శ్రీపూర్ణ (కొత్తగూడెం), గృహం: వేణుగోపాల్ (పాల్వంచ), లండన్ బాబులు శాంతి, (పాల్వంచ), తొలి పరిచయం: పరమేశ్వరి (కొత్తగూడెం)

‘సీతారామ’ కెనాల్ స్థలం పరిశీలన


పాపకొల్లు అటవీ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న అధికారులు

జూలూరుపాడు: జూలూరుపాడు రేంజ్ పరిధిలోని పాపకొల్లు అటవీ ప్రాంతంలో నిర్మించనున్న సీతారామ ప్రాజెక్టు కెనాల్ నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని చెన్నై అడిషన్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు (ఏసీసీఎఫ్) సత్యాన్, ఖమ్మం డీఎఫ్ఓ సునీల్ హిరామత్ శుక్రవారం పరిశీలించారు. పాపకొల్లు అటవీ సెక్షన్ పరిధిలో సీతారామ ప్రాజెక్టు కెనాల్ నిర్మాణంతో 144.42 హెక్టార్ల రిజ్వర్డ్ ఫారెస్టు కేటాయించారు. ఖమ్మం జిల్లా కారేపల్లి అటవీ రేంజ్ పరిధిలోని చీమలపాడు అటవీ బీట్లో కెనాల్ నిర్మాణానికి గుట్ట అడ్డు వచ్చింది. దీంతో 1.9 కిలోమీటర్ల మేర సొరంగ మార్గం ద్వారా కెనాల్ నిర్మించాల్సి రావడంతో ఆ గుట్టను ఏసీసీఎఫ్, డీఎఫ్ఓలు పరిశీలించారు. కెనాల్ కోసం కేటాయించిన అటవీ ప్రాంతాన్ని అటవీశాఖాధికారులు, సీతారామ ప్రాజెక్టు ఇంజినీరింగ్ శాఖాధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీతారామ ప్రాజెక్టు ఈఈ శ్రీనివాసాచారి, డీఈ రాందాస్, జేఈ పద్మరాజు, ఫారెస్టు సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

పాల్వంచరూరల్: మొండికట్ట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మాడుగుల చిన్న భద్రయ్య కుటుంబానికి పునుకుల గ్రామస్తులు ఆర్థిక సాయం అందజేశారు. శుక్రవారం మృతుని కుటుంబ సభ్యులకు రూ.5 వేల ఆరిథ్క సాయాన్ని సమిరెడ్డి జనార్ధన్రెడ్డి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మూడిక శ్రీనివాస్, ఆవుల మధు, స్థానికులు, పాల్గొన్నారు.

అడవికి వెళ్లిన వ్యక్తి మృతి


వెంకటేశ్వర్లు మృతదేహం

పాల్వంచరూరల్: కట్టెల కోసం అటడవికి వెళ్లిన వ్యక్తి ప్రమాదవశాత్తు మృతిచెందిన సంఘటన నర్సంపేట అటవీ ప్రాంతంలో శుక్రవారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండల పరిధిలోని పాండురంగాపురానికి చెందిన కోన వెంకటేశ్వర్లు (46)తోపాటు మరో 9 మంది శుక్రవారం కట్టెల నిమిత్తం నర్సంపేట అటవీ ప్రాంతానికి వెళ్లారు. అక్కడ కట్టెలు కొడుతున్న క్రమంలో గొడ్డలి వెంకటేశ్వర్లు మర్మవయవాలకు తగిలి స్పృహతప్పి పడిపోయాడు. వెంకటేశ్వర్లుతోపాటు వెళ్లిన వారు గమనించి వెళ్లి చూడగా మృతిచెంది కన్పించాడు. భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నిరుద్యోగుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

కొత్తగూడెం: ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం కింద 2017–18 ఏడాదికి గానూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో యూనిట్లు నెలకొల్పటానికి జిల్లాలోని అన్ని గ్రామీణ, పట్టణ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ కే అజయ్ కుమార్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పథకాన్ని జిల్లాలో జిల్లా పరిశ్రమల కేంద్రం, ఖాదీ బోర్డు, ఖాదీ కమిషన్ వారి సంయుక్త ఆధ్వర్యలో అమలు చేయనున్నట్లు, అర్హత కలిగిన యువతీ యువకులు రూ. 25 లక్షల లోపు ఏదేని తయారీ, రూ.10 లక్షల లోపు సేవా రంగ యూనిట్లు స్థాపించుటకు అవకాశం కలదని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన వారు ఫొటో, విద్యార్హత, కుల ధ్రువీకరణ పత్రాలను సంబంధిత ప్రాజెక్ట్ రిపోర్టు, గ్రామ జనాభా ధృవీకరణ పత్రాలను ఆన్లైన్లో వెబ్సైట్లో ఈ నెల 20 లోపు అప్లోడ్ చేసి దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. వివరాలకు జిల్లా కార్యాలయానికి సంప్రదించాలని తెలిపారు.

గిరిజనేతరులు, ఆదివాసీల మధ్య భూ వివాదం

కొత్తగూడెంరూరల్: చాతకొండ పంచాయతీలోని చాటివారిగూడెంలో చాటివారి గూడెంలో ఆదివాసీల భూములల్లో గిరిజనేతురులు సేద్యం చేయటానికి ఆదివాసీలు శుక్రవారం అడ్డుకున్నారు. తమకు ఇచ్చినా భూములలో గిరిజనేతురులు వ్యవసాయం చేస్తున్నారని, వారితో వాగ్వాదానికి దిగారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్సై ముత్యం రమేష్, తహసీల్దార్ సునీల్ రెడ్డి సంఘటన స్థలం వద్దకు చేరుకుని ఆదివాసీలు, గిరిజనేతరులతో మాట్లాడారు.. ఆదివాసీలు 48 నెంబర్ సర్వేలో ఉన్న భూములకు ప్రభుత్వం పట్టాలు ఇచ్చారని, మా భూములలో గిరిజనేతరులు వ్యవసాయం చేస్తున్నారని అదికారులకు వివరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సునీల్రెడ్డి 48 సర్వే నెంబర్లో భూములను సర్వే చేసి, రెండు నెలలో ఆ భూములు ఎవరైతే వారికి అప్పగిస్తామని, అప్పటి వరకు ఇరువురు సహకరించాలని కోరారు. దీంతో ఆదివాసీలు, గిరిజనేతరులు గొడవ సద్దుమణిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఆదివాసీలు, గిరిజనేతరులు తదితరులు పాల్గొన్నారు.

వివాహితను మోసగించిన కండక్టర్పై ఫిర్యాదు

పాల్వంచరూరల్: వివాహితను మోసగించిన కండక్టర్పై పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైన సంఘటన చోటు చేసుకుంది. పాల్వంచ మండలం దంతలబోరుకు చెందిన మహిళకు నాలుగేళ్ల క్రితం కుక్కునూరు మండలం మిట్టగూడేనికి చెందిన వ్యక్తితో వివాహం జరిగింది. ఇదిలా ఉండగా వీరి ఇంటి ఎదురుగా భద్రాచలం ఆర్టీసీ డిపోలో కండక్టర్గా పనిచేస్తున్న గాడిద శ్రీను సదరు వివాహితను లోబరుచుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న భర్త ఆ వివాహితను వదిలేశాడు. అప్పటి నుంచి వివాహితతో అక్రమ సంబంధం నెరపుతూ కండక్టర్ ఆమెను వివాహం చేసుకుంటానని నమ్మబలికాడు. కాగా ప్రస్తుతం వివాహిత ఆరునెలల గర్భిణి కావడం, పెళ్లి చేసుకోమని కోరడంతో అందుకు కండక్టర్ నిరాకరించాడు. దీంతో శుక్రవారం వివాహిత శ్రీనుకు దేహశుద్ధి చేసి పాల్వంచ పోలీసులకు అప్పగించి ఫిర్యాదు చేసింది.

లంబాడీ సేన జిల్లా కార్యదర్శిగా రవీందర్ నాయక్



రవీందర్ నాయక్కు నియామక పత్రం అందజేస్తున్న దృశ్యం

కొత్తగూడెంటౌన్: లంబాడీ సేనా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శిగా లావుడ్యా రవీందర్ నాయక్ను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు బోడా మోహన్ నాయక్, ప్రధాన కార్యదర్శి బానోతు రవికుమార్ శుక్రవారం పేర్కొన్నారు. స్థానిక బాబు క్యాంపులోని ? లంబాడి సేనా కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి బోడా మోహన్ నాయక్, బానోత్ రవికుమార్ పాల్గొని మాట్లాడారు. ఈ మేరకు లంబాడీలపై ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై పోరాటాన్ని చేసి లంబాడీల హక్కులు, సమస్యల సాధనతో పాటు పోరాటంలో ముందుండాలని పిలుపునిచ్చారు. అనంతరం లంబాడీ సేన జిల్లా కార్యదర్శిగా లావుడ్యా రవీందర్ నాయక్ను నియమిస్తున్నట్లు నియామక పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో లంబాడీ సేన నాయకులు సురేష్ నాయక్, దేవిలాల్ నాయక్, బాలు నాయక్, బాలాజీ, హనుమంతు, హచ్చిరాం తదితరులు పాల్గొన్నారు.

త్రిబుల్ రైడ్, హెల్మెట్ లేకుంటే జరిమానా

ట్రాఫిక్ ఎస్సై రామకృష్ణ


త్రిబుల్ రైడ్, హెల్మెట్ లేని వారికి కౌన్సిలింగ్ ఇస్తున్న దృశ్యం

కొత్తగూడెంఅర్బన్: ద్విచక్ర వాహనంపై ముగ్గురు ఉండి, హెల్మెట్స్ లేకుండా వాహనాలు నడిపితే జరిమానాలు విధిస్తామని ట్రాఫిక్ ఎస్సై రామకృష్ణ అన్నారు. కొత్తగూడెం ట్రాఫిక్ పోలీసు స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు డీఎస్పీ ఎస్ఎం.అలీ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. హెల్మెట్, లైసెన్సులు, త్రిబుల్ రైడ్, వాహన పత్రాలు లేని 40 వ్యక్తులకు ఎంవీ యాక్టు ప్రకారం వారికి రూ.12,100 జరిమానా విధించారు. సూపర్ బజారు సెంటర్, ఎంజీ రోడ్డు, లేపాక్షి రోడ్, ఓల్డ్ డిపో సెంటర్లలో త్రిబుల్ రైడ్ వెళ్తున్న 13 వాహనాలను పట్టుకొని కౌన్సిలింగ్ నిర్వహించి వారికి రూ.5600 జరిమానా విధించారు. అంతేకాకుండా హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపిన 27 మందికి రూ. 6500 జరిమానా విధించి కౌన్సిలింగ్ నిర్వహించారు. ట్రాఫిక్ ఎస్సై రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

Zone Guide

కాంగ్రెస్ మైనారిటీ పట్టణ అధ్యక్ష, ఉపాధ్యక్షుల నియామకం

కొత్తగూడెంరూరల్: కాంగ్రెస్ ముస్లిం మైనారిటీ కొత్తగూడెం పట్టణ అధ్యక్ష, ఉపాధ్యక్షులను నియమిస్తూ జిల్లా మైనారిటీ సెల్ డిపార్ట్మెంట్ చైర్మన్ మహ్మద్ తాజుద్దీన్ నియామక పత్రాలు విడుదల చేశారు. అధ్యక్షునిగా షేక్ జానిపాషా, ఉపాధ్యక్షునిగా సయ్యద్ హైమద్ను నియమించారు. పార్టీ సిద్ధాంతాలను, పార్టీని పటిష్టం చేయాలని కోరారు. ఈ సందర్భంగా జానీపాషా, హైమద్ ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ, పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్కుమార్రెడ్డి, భట్టి విక్రమార్క, ఫక్రుద్దీన్, అయితం సత్యంతోపాటు జిల్లా చైర్మన్ తాజుద్దీన్కు ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

నేడు మిషన్ భగీరథ పనులు పరిశీలించనున్న మంత్రి

కొత్తగూడెం: జిల్లాలోని మణుగూరు రథంగుట్ట వద్ద జరుగుతున్న మిషన్ భగీరథ పనులను రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ప్రతాప్రెడ్డి శనివారం పరిశీలించనున్నారు. ఈ మేరకు ఆ వివరాలను జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 గంటలకు మణుగూరు చేరుకుంటారని, 8.30 గంటలకు రథంగుట్టకు చేరుకొని పనులను పరిశీలిస్తారని పేర్కొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కొత్తగూడెంటౌన్: పట్టణ పరిధిలోని పలు ఏరియాల్లో శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని అందుకు ప్రజలు సహకరించాలని ఎండీ రహీముల్ హుస్సేన్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొ న్నారు. శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు ఏఈ తెలిపారు.

పాల్వంచ: రోడ్డు వెడల్పు పనులు జరుగుతున్నందున పట్టణంలోని నవభారత్, సంజయ్ నగర్, పాలకోయ తండా, మంచికంటి నగర్, శేఖరం బంజర, సోనియా నగర్లలో విద్యుత్ సరఫరాను శనివారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4గంటల వరకు నిలిపిస్తున్నట్లు ఏఈ నరేష్ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.


‘దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి’

పాల్వంచ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్కీం వర్కర్ల పట్ల అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 17వ తేదీన చేపట్టనున్న దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎంవీ అప్పారావు అన్నారు. శుక్రవారం స్థానిక అల్లూరి సెంటర్లో ఏర్పాటు చేసిన పట్టణ కమిటీ సమావేశంలో అప్పారావు మాట్లాడారు. ప్రభుత్వ స్కీంల్లో పనిచేస్తున్న కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా కార్మికులకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి గూడెపూరి రాజు, ఉపాధ్యక్షులు టి.కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యాల సాధనకు దేశం అమలు చేసే నిబంధనల రాజపత్రం



బొమ్మనబోయిన శ్రీనివాస్,
సీనియర్ ఫ్యాకల్టీ, హన్మకొండ



స్వతంత్ర భారత రాజ్యాంగ నిర్మాణం

పరిచయం: రాజ్యం మనుగడకు ప్రధాన ఆధారం.. రాజ్యాంగం. ప్రతి ప్రజాస్వామ్య దేశానికి రాజ్యాంగం అత్యవసరం. ఒక దేశ ప్రభుత్వ యంత్రాంగ రథచక్రాలు సాఫీగా సాగేందుకు రాజ్యాంగ సూత్రాలు మార్గదర్శకాలుగా పనిచేస్తాయి. రాజ్యాంగం అంటే.. దేశ పాలనా స్వభావం, లక్ష్యాల సాధన కోసం దేశం అమలు చేసే నిబంధనల రాజపత్రం. ప్రజల ఆశలు, ఆశయాలు, ఆకాంక్షలు, ఆసక్తులు, ఆదర్శాలను రాజ్యాంగం ప్రతిబింబిస్తుంది. స్వతంత్ర భారత రాజ్యాంగ నిర్మాణాన్ని, రాజ్యాంగ సభ ఉద్దేశాలను, భారత రాజ్యాంగ విశిష్ట లక్షణాలను ఈ పాఠం స్థూలంగా వివరిస్తుంది. ఈ పాఠ్యాంశ అధ్యయనం ద్వారా విద్యార్థులు భారత రాజ్యాంగ ప్రాథమిక స్వరూపాన్ని సంపూర్ణంగా అవగాహన చేసుకుంటారు.

- బ్రిటీష్ సామ్రాజ్యవాద, వలసవాద పాలన నుంచి భారతదేశం 1947, ఆగస్టు 15న స్వాతంత్ర్యం పొందింది. అయితే స్వాతంత్ర్యానికి ముందే స్వతంత్ర భారత ప్రభుత్వ పాలనా విధానాల రూపకల్పన (రాజ్యాంగం) అవసరాన్ని గుర్తించారు. అందులో భాగంగా రాజ్యాంగ రచనకు 389 మంది మేధావులతో 1946, ఆగస్టులో రాజ్యాంగ సభ (పరిషత్తు) ఏర్పడింది. వీరిలో 292 మంది వివిధ రాష్ట్రాల నుంచి, 93 మంది స్వదేశీ సంస్థానాల నుంచి, 4 గురు చీఫ్ కమిషనర్ (కేంద్రపాలిత) ప్రాంతాల నుంచి ఎన్నికయ్యారు. రాజ్యాంగ సభకు ఎన్నికైన వారిలో వివిధ వర్గాలు, ప్రాంతాలు, పార్టీలకు చెందినవారు ఉన్నారు. రాజ్యాంగ సభకు ఎన్నికైన వారిలో 26 మంది షెడ్యూల్డ్ కులాలకు చెందినవారితోపాటు 9 మంది మహిళలు కూడా ఉన్నారు. మెజార్టీ సభ్యులు మాత్రం భారత జాతీయ కాంగ్రెస్‌కు చెందినవారు కాగా, తర్వాత స్థానంలో ముస్లింలీగ్ పార్టీకి చెందినవారు ఉన్నారు. అయితే 1947, ఆగస్టు 14న దేశ విభజన జరిగి పాకిస్తాన్ ఆవిర్భవించింది. దాంతో పాకిస్తాన్‌కు చెందిన 90 మంది సభ్యులు తగ్గి, రాజ్యాంగ సభ సభ్యుల సంఖ్య 299కు చేరింది. రాజ్యాంగ సభ సభ్యులంతా ప్రజలతో ప్రత్యక్షంగా ఎన్నికవ్వలేదు. అయినప్పటికీ దేశ ప్రజలందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని రాజ్యాంగాన్ని రచించారు. రాజ్యాంగ సభ అధ్యక్షుడిగా బాబూ రాజేంద్రప్రసాద్ ఎన్నికయ్యారు.

ముఖ్యాంశాలు

- రాజ్యాంగంలో పొందుపరచాల్సిన వివిధ అంశాల అధ్యయనానికి కొన్ని కమిటీలను ఏర్పాటు చేశారు. వాటిలో రాజ్యాంగ ముసాయిదా (డ్రాఫ్టింగ్) కమిటీ అతి ముఖ్యమైంది. దీన్ని 1947, ఆగస్టు 29న ఏర్పాటు చేశారు. డా.బి.ఆర్.అంబేద్కర్ నాయకత్వంలోని 6 గురు సభ్యులు గల ఈ కమిటీ రాజ్యాంగ సభ సమావేశాల చర్చల ఆధారంగా రాజ్యాంగాన్ని రూపొందించింది. రాజ్యాంగం 1949, నవంబర్ 26న రాజ్యాంగ సభతో ఆమోదం పొంది 1950, జనవరి 26 నుంచి పూర్తిగా అమల్లోకి వచ్చింది. దీనికి గుర్తుగా ఏటా జనవరి 26న గణతంత్ర (రిపబ్లిక్) దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నాం.
- ముసాయిదా రాజ్యాంగంలో 315 అధికరణలు, 8 షెడ్యూళ్లు ఉండగా, రాజ్యాంగం ఆమోదం పొందే సమయానికి 395 అధికరణలు, 8 షెడ్యూళ్లు ఉన్నాయి. తర్వాత కాలంలో రాజ్యాంగానికి వివిధ సవరణలు చేయడంతో రాజ్యాంగ అధికరణల సంఖ్య 448కు, షెడ్యూళ్ల సంఖ్య 12కు చేరుకున్నాయి. రాజ్యాంగ రచనకు 2 సంవత్సరాల, 11 నెలల, 18 రోజుల సమయం పట్టింది.
- ప్రపంచంలో రెండు రకాల ప్రభుత్వాలు ఉన్నాయి. అవి.. పార్లమెంటరీ తరహా ప్రభుత్వ వ్యవస్థ, అధ్యక్ష తరహా ప్రభుత్వ వ్యవస్థ. ఇండియాలో మొదటి పద్ధతి అమల్లో ఉంది. రెండో తరహా వ్యవస్థకు అమెరికా మంచి ఉదాహరణ.
- ఏకీకృత విధానం (ఏకకేంద్ర), సమాఖ్య విధానమనే రెండు రకాల రాజ్యాంగ రూపాలు ఉన్నాయి. భారత రాజ్యాంగం.. సమాఖ్య లక్షణాలతోపాటు ఏకీకృత లక్షణాలు కూడా కలిగుంది. భారతదేశ రాజ్యాంగంలో అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా దేశాల రాజ్యాంగాల్లో ఉన్న మంచి సమాఖ్య లక్షణాలు లేవు. అదే సమయంలో బ్రిటన్‌లో ఉన్న పూర్తి ఏకీకృత లక్షణాలు కూడా లేవు.
- భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం.
- భారత రాజ్యాంగం అంటరానితనాన్ని నిషేధించింది. సమాజంలోని అన్ని వర్గాలు సమానంగా అభివృద్ధి చెందాలనే సంకల్పంతో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లను కల్పించారు.
- పరిస్థితులకు అనుగుణంగా నిబంధనల ప్రకారం రాజ్యాంగాన్ని సవరించొచ్చు. 1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా రాజ్యాంగ ప్రవేశికలో 'సామ్యవాదం, లౌకికత్వం, సమగ్రత' పదాలను చేర్చారు. ఇది రాజ్యాంగ ప్రవేశికకు చేసిన ఏకైక సవరణ.
- కేశవానంద భారతి వర్సెస్ కేరళ (1973) కేసులో సుప్రీంకోర్టు రాజ్యాంగ మౌలిక సూత్రాల గురించి ప్రస్తావించింది. వీటిని సవరించే అధికారం పార్లమెంట్‌కు లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

4 మార్కుల ప్రశ్న

1. రాజ్యాంగంలో మౌలిక సూత్రాలుంటాయి. అయితే ప్రజలు వ్యవస్థతో తలపడినప్పుడే సామాజిక మార్పు వస్తుంది. ఈ వ్యాఖ్యతో మీరు ఏకీభవిస్తారా? మీ కారణాలను పేర్కొనండి?

(సమకాలీన అంశాలపై ప్రతిస్పందన – ప్రశ్నించడం)

జ: పై వ్యాఖ్యతో నేను పూర్తిగా ఏకీభవిస్తాను. ఏ దేశ రాజ్యాంగంలోఅయినా కొన్ని మౌలిక సూత్రాలుంటాయి. అవి.. రాజ్యాంగ స్వరూపాన్ని, ఉద్దేశాలను ప్రతిబింబిస్తాయి. రాజ్యాంగ ప్రవేశికలో పొందుపర్చిన మౌలిక సూత్రాల లక్ష్యాలకు అనుగుణంగా వ్యవస్థలో మార్పులు రావాలి. దీంతోపాటు ప్రజల ఆకాంక్షలు నెరవేరాల్సిన అవసరం కూడా ఉంది. ప్రజలు రాజ్యాంగ పద్ధతిలో వ్యవస్థతో తలపడినప్పుడే ఈ సామాజిక మార్పు సాధ్యమవుతుంది. నేను ఈ వాస్తవాలతో ఏకీభవించడానికి కారణాలు..

- దేశ సార్వభౌమాధికారం ప్రజల చేతిలో ఉంటుంది. ప్రజలే పాలకులు, ప్రజల కోసం ప్రజలే చట్టాలు చేసుకుంటారు. ప్రజలతో కూడిందే వ్యవస్థ. ఇలాంటి వ్యవస్థలో అభివృద్ధి పూర్వక మార్పులకు ప్రజలు సిద్ధపడాలి.
- లౌకిక, సామ్యవాద సూత్రాలు జాతీయ సమైక్యతను, ప్రజల సంక్షేమాన్ని పెంపొందిస్తాయి. పాలనా వ్యవస్థ వీటిని అమలు చేయాలి. ప్రజలు జాగరూకులై అభివృద్ధి ఫలాలను అందుకోవాలి. పాలనా వ్యవస్థ ప్రజల కోరికలు, ఆకాంక్షలను పట్టించుకోనప్పుడు ప్రజలే ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి.
- రాజ్యాంగ సూత్రాల ప్రకారం పౌరులందరికీ సామాజిక, ఆర్థిక రాజకీయ న్యాయాన్ని అందించాలి. అలాగే పౌరుల్లో సమానత్వం, సౌభ్రాతృత్వాలను పెంపొందించాలి. వీటి ఆధారంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. అప్పుడే ప్రజల జీవితాల్లో ఫలప్రదమైన మార్పులు సంభవిస్తాయి. తద్వారా సామాజిక మార్పును ఆశించవచ్చు.
- రాజ్యాంగ మౌలిక సూత్రాలను పాలనా వ్యవస్థ విస్మరించినప్పుడు ప్రజలు సమూహంగా ఏర్పడి సామాజిక వ్యవస్థలో మార్పు కోసం ప్రజాప్రతినిధులతో కూడిన పాలనా వ్యవస్థతో తలపడాల్సి వస్తుంది. రాజ్యాంగం కూడా దీన్నే కోరుకుంటుంది. పాలనా వ్యవస్థకు సామాజిక వ్యవస్థే ఆధారం.

2 మార్కుల ప్రశ్నలు

1. 73వ రాజ్యాంగ సవరణ ద్వారా గ్రామాలకు ఎలాంటి స్వయంప్రతిపత్తి కల్పించారో తెలపండి.

(సమాచార సేకరణ నైపుణ్యం)

జ: భారత రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాల్లో పేర్కొన్న 40వ ప్రకరణ.. పంచాయతీరాజ్ వ్యవస్థ ఏర్పాటు, గ్రామాలకు స్వయం పాలనాధికారాల గురించి ప్రస్తావించింది. దానికి అనుగుణంగా పార్లమెంట్ 1992లో 73వ రాజ్యాంగ సవరణ చేసింది. ఇది 1993, ఏప్రిల్ 24 నుంచి అమల్లోకి వచ్చింది. 73వ రాజ్యాంగ సవరణ.. గ్రామ పంచాయతీలకు స్వయం ప్రతిపత్తిని కల్పించింది. దీంతోపాటు గ్రామ స్వయంపాలనకు అవసరమైన అధికారాలు, విధులు, బాధ్యతలను పంచాయతీ వ్యవస్థలకు కల్పించింది. వాటిలో ముఖ్యమైనవి.. గ్రామసభ ఏర్పాటు, ప్రత్యక్ష ఎన్నికలు, సీట్ల రిజర్వేషన్, మూడంచెల వ్యవస్థ, రాష్ట్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ఆర్థిక సంఘం ఏర్పాటు, నిర్దేశిత పదవీకాలం తదితరాలు.

2. భారత్, అమెరికా సమాఖ్య వ్యవస్థల మధ్య ముఖ్య భేదాలను పేర్కొనండి. *(విషయావగాహన)*

జ: అమెరికా, ఇండియాల్లో సమాఖ్య వ్యవస్థ అమల్లో ఉంది. ఈ దేశాల్లో అనుసరిస్తున్న సమాఖ్య విధానాల్లో స్పష్టమైన తేడాలున్నాయి. అవి..

భారత సమాఖ్య వ్యవస్థ: 1. ఏక పౌరసత్వం, ద్వంద్వ ప్రభుత్వాలు, ఏక న్యాయ వ్యవస్థ, 2. సివిల్, క్రిమినల్ చట్టాల్లో సారూప్యత, ఏక విధానం, 3. అఖిల భారత సర్వీసులు.

అమెరికా సమాఖ్య వ్యవస్థ:
1. ద్వంద్వ పౌరసత్వం, ద్వంద్వ ప్రభుత్వాలు, ప్రత్యేక న్యాయ వ్యవస్థలు. 2. చట్టాల్లో సారూప్యత, ఏక విధానం లేదు 3. ప్రత్యేకంగా వేర్వేరు సర్వీసులు.

3. అధ్యక్ష తరహా, పార్లమెంటరీ తరహా వ్యవస్థల మధ్య తేడా ఏమిటి?

జ: అధ్యక్ష తరహా వ్యవస్థ: దేశ పరిపాలనాధికారాలన్నీ అధ్యక్షుడి చేతిలోనే ఉండే ప్రభుత్వ వ్యవస్థ. అధ్యక్షుణ్ని ప్రభుత్వాధినేత, దేశాధినేత అని కూడా పిలుస్తారు. అధ్యక్షుడు ప్రభుత్వ వాస్తవ కార్యనిర్వహణాధికారిగా ఉంటాడు. **ఉదా:** అమెరికా

పార్లమెంటరీ తరహా వ్యవస్థ: పార్లమెంట్‌లో ప్రజాస్వామ్యబద్ధంగా మెజారిటీ సీట్లు పొందిన పార్టీ లేదా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది. ప్రభుత్వ కార్యనిర్వాహక అధికారాలను మంత్రిమండలి నిర్వర్తిస్తుంది. ఈ విధంగా శాసననిర్మాణ శాఖ, కార్యనిర్వాహక శాఖల అధికారాల సమన్వయంతో కూడిన వ్యవస్థను పార్లమెంటరీ తరహా ప్రభుత్వ వ్యవస్థ అంటారు. మంత్రిమండలి నాయకుడిని ప్రధానమంత్రి అంటారు. ఆయనే ప్రభుత్వాధినేతగా ఉంటారు. ఆయన సలహాలు, సూచనల మేరకే దేశాధినేత అయిన అధ్యక్షుడు (రాష్ట్రపతి) నడచుకోవాల్సి ఉంటుంది. ఈ వ్యవస్థలో వాస్తవ కార్యనిర్వాహణాధికారి ప్రధానమంత్రి.
ఉదా: బ్రిటన్, ఇండియా

1 మార్కు ప్రశ్నలు

1. రాజ్యాంగ ముసాయిదా సంఘం అంటే ఏమిటి? దాని చైర్మన్ ఎవరు?

జ: రాజ్యాంగ సభ నియమించిన వివిధ కమిటీల నివేదికలపై రాజ్యాంగ సభ తీసుకున్న నిర్ణయాల సారాంశం ఆధారంగా రాజ్యాంగాన్ని రూపొందించే మేధావుల బృందం (కమిటీ). భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్ డా.బి.ఆర్. అంబేద్కర్.

2. రాజ్యాంగ ప్రవేశిక అంటే ఏమిటి?

జ: రాజ్యాంగ స్థూల స్వరూపాన్ని క్లుప్తంగా పరిచయ వాక్యాలతో చెప్పే పత్రమే రాజ్యాంగ ప్రవేశిక. ఇది రాజ్యాంగ మౌలిక సూత్రాలను తెలుపుతోంది. దీన్ని రాజ్యాంగానికి దర్పణంగా, ముందుమాటగా కూడా పేర్కొంటారు.

3. ఏకీకృత విధానం, సమాఖ్య విధానం మధ్య ప్రధానమైన తేడా ఏమిటి?

జ: ఏకీకృత విధానం: దేశ పాలనాధికారాలన్నీ కేంద్ర ప్రభుత్వానికి మాత్రమే ఉండటం. ఇది ఏకకేంద్ర ప్రభుత్వ వ్యవస్థ ముఖ్య లక్షణం. **ఉదా:** బ్రిటన్.
సమాఖ్య విధానం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అధికారాలు స్పష్టంగా విభజితమై ఉండటం.
ఉదా: అమెరికా, ఇండియా మొదలైనవి.

4. ఉమ్మడి జాబితా అంటే ఏమిటో తెలపండి.

జ: ఉమ్మడి జాబితా: కేంద్రానికి, రాష్ట్రాలకు ఉమ్మడిగా గల అధికారాలను తెలిపే అంశాల జాబితాను ఉమ్మడి జాబితా అంటారు. సమాఖ్య వ్యవస్థలో కేంద్రం, రాష్ట్రాల మధ్య చట్టాలు చేసే అధికారాలు విభజితమై ఉంటాయి. **ఉదా:** భారత రాజ్యాంగంలోని ఉమ్మడి జాబితాలో 47 అంశాలను పేర్కొన్నారు.

5. రాజ్యాంగ సవరణ అంటే ఏమిటి?

జ: రాజ్యాంగబద్ధంగా దేశ మౌలిక రాజ్యాంగంలో చేసే అవసరమైన మార్పునే రాజ్యాంగ సవరణ అంటారు. సవరణ అంటే రాజ్యాంగంలో అప్పటికే ఉన్న అధికరణలను తొలగించవచ్చు లేదా మార్చవచ్చు, కొత్తవాటిని చేర్చవచ్చు. దేశాభివృద్ధికి అవసరమైన రాజ్యాంగ సవరణలను చట్టసభలు ఆమోదిస్తాయి.

'నాదేశం నశించే పరిస్థితుల్లో నేను జన్మించాను'



మగ్గం వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
నాగార్జున ప్రభుత్వ డిగ్రీ
కళాశాల, నల్లగొండ

మాదిరి ప్రశ్నలు

1. కింది వాటిలో 'అక్షరాజ్య కూటమి'లోని దేశాలేవి?
   1) నార్వే, స్వీడన్, డెన్మార్క్
   2) ఇటలీ, జర్మనీ, జపాన్
   3) అమెరికా, చైనా, స్పెయిన్
   4) రష్యా, ఫ్రాన్స్, బ్రిటన్
2. 'కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ చైనా' తొలి సమావేశం ఎక్కడ జరిగింది?
   1) బీజింగ్ 2) నాన్‌కింగ్
   3) షాంఘై 4) పెకింగ్
3. ఇటలీ ఏకీకరణోద్యమంలో కీలక పాత్ర పోషించిన గారీబాల్డీ ఎక్కడ జన్మించాడు?
   1) నైస్ 2) టస్కనీ
   3) సార్డీనియా 4) వెనిస్
4. ముస్తాఫ కెమాల్ పాషాకు ఉన్న బిరుదు అయిన 'కెమాల్' అంటే?
   1) వేగు చుక్క 2) పరిపూర్ణుడు
   3) రక్షకుడు 4) విమోచకుడు
5. కింది వాటిలో సరైన జత ఏది?
   1) హిట్లర్ ఆత్మహత్య -1945
   2) ఐక్యరాజ్య సమితి సచివాలయం – న్యూయార్క్
   3) ఉదయించే సూర్యుడి భూమి – జపాన్
   4) పైవన్నీ సరైనవే
6. అడాల్ఫ్ హిట్లర్ ఎవరి తత్వ సిద్ధాంతాలకు ప్రభావితుడయ్యాడు?
   1) హిడెన్‌బర్గ్ 2) ముత్సుహిటో
   3) జోసెఫ్ గోబెల్స్ 4) నీషే
7. కింది వాటిలో నల్లమందు యుద్ధాలు ఏయే దేశాల మధ్య జరిగాయి?
   1) చైనా – బ్రిటన్
   2) జర్మనీ – ఆస్ట్రియా
   3) జపాన్ – అమెరికా
   4) ఫ్రాన్స్ – ఇటలీ
8. 'చైనా జాతి పిత' అని ఎవరిని పిలిచారు?
   1) సన్ యెట్ సేన్ 2) చౌ ఎన్ లై
   3) చూటే 4) మావో సే టుంగ్
9. రెండో విక్టర్ ఇమ్మాన్యుయేల్ ఏ ప్రాంత పాలకుడిగా కీర్తిగాంచి నిజాయితీపరుడైన రాజుగా ప్రసిద్ధి చెందాడు?
   1) సార్డీనియా 2) ఫ్లారెన్స్
   3) వెనిస్ 4) సెవాయ్
10. 'నల్లచేయి' అనే గుర్తు ఉన్న 'నరోదా ఒబ్రానా సంస్థ' ఏ దేశ విప్లవ సంస్థ?
    1) బోస్నియా 2) సెర్బియా
    3) ఆస్ట్రియా 4) మొరాకో
11. కౌంట్ కవూర్ స్థాపించిన పత్రిక ఏది?
    1) పీపుల్స్ అబ్జర్వర్
    2) ఇల్ రిసార్జిమెంటో
    3) ఇస్క్రా 4) అవంతి
12. 'మతం లేని రాజ్యం దిక్సూచి లేని నౌక లాంటిది' అని అన్నదెవరు?
    1) మెటర్నిక్ 2) ఆటోవాన్ బిస్మార్క్
    3) మొదటి విలియం
    4) నెపోలియన్ బోనాపార్టే
13. ఆస్ట్రియా యువరాజు 'ఆర్చ్‌డ్యూక్ ఫెర్డినాండ్'ను ఎక్కడ హత్య చేశారు?
    1) సరాజెవో 2) వార్సా
    3) బెర్న్ 4) జెనీవా
14. ఫ్రాన్స్ చక్రవర్తి నెపోలియన్ బోనా పార్టే 'కంకార్డేట్' అనే మత ఒప్పందం ఎవరితో చేసుకున్నాడు?
    1) పోప్ 10వ లియో
    2) పోప్ 6వ అలెగ్జాండర్
    3) పోప్ 7వ పయిస్
    4) పోప్ 5వ పయిస్
15. వర్సయిల్స్ సంధి సమావేశంలో పాల్గొన్న ఇటలీ ప్రధాన మంత్రి ఎవరు?
    1) ఆర్లాండో 2) జార్జ్ క్లెమెన్సో
    3) లాయిడ్ జార్జ్ 4) ఉడ్రో విల్సన్
16. 'యుద్ధం ప్రపంచ జాతీయ పరిశ్రమ' అని అన్నదెవరు?
    1) డాంటన్ 2) మిరాబూ
    3) రాబిస్పియర్ 4) లఫాయితే
17. కింది వాటిలో జోసెఫ్ మాజినీ స్థాపించిన సంస్థ?
    1) ఎర్ర చొక్కాల దళం
    2) నల్ల చొక్కాల దళం
    3) తుంగ్ మెంగ్ హుయి విప్లవ సంస్థ
    4) యంగ్ ఇటలీ సంస్థ
18. జపాన్‌లో 'షింటో' ప్రాచీన మతం. 'షింటో' అంటే?
    1) విప్లవ భూమి 2) పవిత్ర భూమి
    3) దేవతల మార్గం
    4) దైవ శాపగ్రస్త దేశం
19. నెపోలియన్ బోనా పార్టే ఏ తేదీన జన్మించాడు?
    1) 1769 ఆగస్టు 15
    2) 1779 జనవరి 26
    3) 1789 మార్చి 19
    4) 1766 అక్టోబర్ 14
20. 'ఆసియా ఆసియావాసులకే' అనే నినాదం ఏ దేశానిది?
    1) జపాన్ 2) చైనా
    3) భారత్ 4) శ్రీలంక
21. నెపోలియన్ బోనాపార్టేకి సంబంధించి కింది వాటిలో సరైంది?
    1) 1804లో ఫ్రాన్స్ చక్రవర్తిగా అధికారం చేపట్టాడు
    2) రెండో జస్టీనియన్‌గా కీర్తి పొందాడు
    3) 1815లో వాటర్లూ యుద్ధం చేశాడు
    4) పైవన్నీ సరైనవే
22. వ్యాపార నిమిత్తం చైనాలో అడుగుపెట్టిన తొలి ఐరోపావాసులు ఎవరు?
    1) బ్రిటిషర్లు 2) ఫ్రెంచ్‌వారు
    3) పోర్చుగీస్‌వారు 4) డచ్చివారు
23. నెపోలియన్ బోనాపార్టే 'భూఖండ విధానం' ఏ దేశానికి వ్యతిరేకంగా చేపట్టాడు?
    1) ప్రష్యా 2) ఇంగ్లండ్
    3) రష్యా 3) ఆస్ట్రియా
24. మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో 21 డిమాండ్ల పత్రాన్ని జపాన్ ఏ దేశానికి పంపింది?
    1) ఇంగ్లండ్ 2) రష్యా
    3) ఫ్రాన్స్ 4) చైనా
25. టర్కీ.. నానాజాతి సమితిలో ఎప్పుడు సభ్యత్వం పొందింది?
    1) 1932 2) 1934
    3) 1936 4) 1938
26. 'బ్లడ్ అండ్ ఐరన్ పాలసీ సృష్టికర్త ఎవరు?
    1) జోసెఫ్ మాజినీ
    2) డాక్టర్ సన్‌యేట్‌సేన్
    3) ఆటోవాన్ బిస్మార్క్
    4) మూడో నెపోలియన్
27. 'స్త్రీ సంపూర్ణ వ్యక్తిత్వానికి మాతృత్వం ఎలాంటిదో, సంపూర్ణ వికాసానికి యుద్ధం అలాంటిది' అని అన్నదెవరు?
    1) లెనిన్ 2) స్టాలిన్
    3) అడాల్ఫ్ హిట్లర్
    4) బెనిటో ముస్సోలినీ
28. నానాజాతి సమితి సచివాలయం కేంద్ర కార్యాలయం ఎక్కడ ఉంది?
    1) జెనీవా 2) న్యూయార్క్




పోటీ పరీక్షల ప్రత్యేకం
వరల్డ్ హిస్టరీ

    3) బెర్లిన్ 4) మాస్కో
29. అడాల్ఫ్ హిట్లర్ స్థాపించిన 'రహస్య పోలీస్ దళం' ఏది?
    1) రీచ్‌స్టాగ్ 2) థర్డ్ సెక్షన్
    3) గెస్టాపో 4) అగ్‌పూ
30. నానాజాతి సమితిని ఎప్పుడు స్థాపించారు?
    1) 1918 2) 1920
    3) 1922 4) 1924
31. 'ప్రాచ్య విజ్ఞాన కోశం' అని ఏ దేశాన్ని పిలుస్తారు?
    1) శ్రీలంక 2) జపాన్
    3) చైనా 4) బర్మా
32. కింది వాటిలో అడాల్ఫ్ హిట్లర్ రాసిన గ్రంథం ఏది?
    1) ఏప్రిల్ థీసిస్ 2) మీన్‌కాంఫ్
    3) ద స్టడీ ఆఫ్ ఫిజికల్ కల్చర్
    4) దాస్ కాపిటల్
33. బెనిటో ముస్సోలిని.. ఫాసిస్ట్ పార్టీని ఎక్కడ స్థాపించాడు?
    1) వెనిస్ 2) మిలాన్
    3) ఫ్లారెన్స్ 4) రోమ్
34. 'కార్బోనరీ' అంటే?
    1) సంగీత బృందం 2) గ్రామీణ రైతులు
    3) బొగ్గును కాల్చేవారు
    4) యుద్ధ ఖైదీలు
35. 'టర్కీ టర్కులకే' అనే నినాదం ఇచ్చిందెవరు?
    1) ఇస్మత్ ఇనోను
    2) ముస్తాఫ కెమాల్ పాషా
    3) అలీ ఫతేహ్ ఒక్యార్
    4) జెనిటో జౌరక్
36. ఐరోపా ఖండంలో వియన్నా కాంగ్రెస్ సమావేశం ఎప్పుడు జరిగింది?
    1) 1815 2) 1817
    3) 1819 4) 1821
37. కింది వాటిలో సరైన జత ఏది?
    1) ఫ్యూరర్ – అడాల్ఫ్ హిట్లర్
    2) ఇల్‌డ్యూస్ – బెనిటో ముస్సోలిని
    3) అటాటర్క్ – ముస్తాఫా కెమాల్ పాషా
    4) పైవన్నీ సరైనవే
38. పెరల్ హార్బర్ సంఘటన ఏ తేదీన జరిగింది?
    1) 1941 డిసెంబర్ 7
    2) 1942 డిసెంబర్ 17
    3) 1943 ఆగస్టు 16
    4) 1944 మార్చి 19
39. ఫాసిస్ట్ పార్టీ చిహ్నాలు ఏవి?
    1) సూర్యుడు, నాగలి
    2) స్వస్తిక్, నక్షత్రం 3) పావురం, పులి
    4) పుల్లల మోపు, గొడ్డలి
40. 'ఇటలీ జాతీయోద్యమానికి ఆత్మ' అని ఎవరిని పేర్కొంటారు?
    1) మాజినీ 2) గారీబాల్డీ
    3) కౌంట్‌కవూర్ 4) విన్సెంట్ జియోబర్టీ
41. చైనాలో 'బాక్సర్ తిరుగుబాటు' ఎప్పుడు జరిగింది?
    1) 1900 2) 1902
    3) 1904 4) 1906
42. కింది వాటిలో సరైన జత ఏది?
    1) సమురాయ్ – సైన్యాధికార వర్గం (జపాన్)
    2) మంచూ – చైనాను పాలించిన చివరి రాజవంశం
    3) 20వ శతాబ్దపు కన్ఫ్యూషియస్ – సన్‌యెట్‌సేన్
    4) పైవన్నీ సరైనవే
43. అడాల్ఫ్ హిట్లర్ తన ఆర్థికమంత్రిగా ఎవరిని నియమించాడు?
    1) లియోపోల్డ్ 2) బెనెడెట్టి
    3) షాట్ 4) వాన్‌రూన్
44. 'మెయిజీ' అంటే?
    1) విజ్ఞతతో వ్యవహరించడం
    2) నియంతృత్వ పాలన
    3) పెద్ద భూస్వామ్య వర్గం
    4) దైవలోక చక్రవర్తి
45. చౌఎన్‌లై ప్రధానిగా 'ప్రజా రిపబ్లిక్' ఏ దేశంలో ఏర్పడింది?
    1) జపాన్ 2) చైనా
    3) ఆస్ట్రియా 4) ప్రష్యా
46. ఆటోవాన్ బిస్మార్క్ ప్రష్యా చాన్స్‌లర్‌గా ఎప్పుడు పదవీ బాధ్యతలు చేపట్టాడు?
    1) 1862 2) 1864
    3) 1866 4) 1868
47. 'నాదేశం నశించే పరిస్థితుల్లో నేను జన్మించాను' అని అన్నదెవరు?
    1) మొదటి విలియం
    2) 16వ లూయి 3) ముత్సుహిటో
    4) నెపోలియన్ బోనాపార్టే
48. ఫ్రాంక్‌ఫర్ట్ సంధి(1871) ఏయే దేశాల మధ్య జరిగింది?
    1) ఫ్రాన్స్, ప్రష్యా 2) ప్రష్యా, డెన్మార్క్
    3) డెన్మార్క్, ఆస్ట్రియా
    4) ఫ్రాన్స్, ఆస్ట్రియా
49. 'ఐరోపా జబ్బు మనిషి' అని ఏ దేశానికి పేరు ఉంది?
    1) జర్మనీ 2) టర్కీ
    3) ఇంగ్లండ్ 4) ఫ్రాన్స్
50. నెపోలియన్ బోనాపార్టే.. ప్రెస్‌బర్గ్ సంధి ఏ దేశంతో చేసుకున్నాడు?
    1) పోలాండ్ 2) డెన్మార్క్
    3) రష్యా 4) ఆస్ట్రియా
51. మొదటి ప్రపంచ యుద్ధం జరిగిన కాలం?
    1) 1914-1918 2) 1915-1918
    3) 1914-1917 4) 1914-1924
52. 'బ్యాటిల్ ఆఫ్ నేషన్స్' అని ఏ యుద్ధానికి పేరు?
    1) లీప్‌జిగ్ యుద్ధం 2) వాటర్లూ యుద్ధం
    3) జీనా యుద్ధం 4) ఆస్టర్లిట్జ్ యుద్ధం
53. 'పొడెస్టాస్ అనే ప్రభుత్వ ఉద్యోగుల పాలనలో స్థానిక స్వపరిపాలనా సంస్థలు ఏ దేశంలో పనిచేశాయి?
    1) జర్మనీ 2) ఇటలీ
    3) ఆస్ట్రియా 4) రష్యా
54. ముస్తాఫ కెమాల్ పాషా మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో ఏ ప్రాంతంలో బ్రిటన్ దాడిని తిప్పికొట్టాడు?
    1) కైరో 2) అంకారా
    3) గాల్లిపోలి 4) టోక్యో
55. నెపోలియన్ బోనా పార్టే.. స్పెయిన్ పాలకుడిగా నియమించిన అతని సోదరుడు ఎవరు?
    1) జెరోమ్ 2) టాలీరాండ్
    3) ఆర్థర్ వెల్లస్లీ 4) జోసెఫ్
56. రష్యాలో ట్రాట్‌స్కీ, ఆయన అనుచరులు శత్రు సైన్యాలను ఏమని పిలిచేవారు?
    1) తెల్ల సైన్యం 2) పచ్చ సైన్యం
    3) నీలి సైన్యం 4) ఎర్ర సైన్యం
57. రెండో ప్రపంచ యుద్ధ కాలంలో భారత్‌లో ఏ స్వాతంత్ర్యోద్యమం కీర్తిగాంచింది?
    1) శాసనోల్లంఘనోద్యమం
    2) సహాయ నిరాకరణోద్యమం
    3) సైమన్ కమిషన్ వ్యతిరేక ఉద్యమం
    4) క్విట్ ఇండియా ఉద్యమం
58. చైనాను పాలించిన మంచూ రాజవంశ ఆఖరి చక్రవర్తి ఎవరు?
    1) పూయీ 2) షియోవాంగ్టీ
    3) యువాన్ 4) ముత్సుహిటో
59. జపాన్‌ను తన ఆధీనంలోకి తెచ్చుకుని, (1945) మిత్ర రాజ్యాల సైన్యానికి నాయకత్వం వహించింది ఎవరు?
    1) జార్జి వాషింగ్టన్ 2) ట్రూమన్
    3) జనరల్ మెకార్థర్
    4) ఐసన్ హోవర్

సమాధానాలు

1) 2	2) 3	3) 1	4) 2	5) 4
6) 4	7) 1	8) 1	9) 1	10) 2
11) 2	12) 4	13) 1	14) 3	15) 1
16) 2	17) 4	18) 3	19) 1	20) 1
21) 4	22) 3	23) 2	24) 4	25) 1
26) 3	27) 4	28) 1	29) 3	30) 2
31) 3	32) 2	33) 2	34) 3	35) 2
36) 1	37) 4	38) 1	39) 4	40) 1
41) 1	42) 4	43) 3	44) 1	45) 2
46) 1	47) 4	48) 1	49) 2	50) 4
51) 1	52) 1	53) 2	54) 3	55) 4
56) 1	57) 4	58) 1	59) 3	



నాన్నా చెప్పవా

బుల్లెట్ ప్రూఫ్ రహస్యం ఏమిటి?



బుల్లెట్ ప్రూఫ్ గుండా బుల్లెట్ దూసుకుపోకుండా ఒక రకమైన ప్లాస్టిక్ నిరోధిస్తుంది. దానిని లామినేట్ అంటారు. మొదట గాజు, ఆ తరువాత ప్లాస్టిక్, మళ్ళీ గాజు ఇలా బుల్లెట్ ప్రూఫ్ అమరిక ఉంటుంది. ఇది మామూలు అద్దం కంటే మందంగా ఉంటుంది. ఇందులో మధ్యలో వాడే లామినేట్ ప్లాస్టిక్ పాలీ కార్బనేట్ పదార్థం. ఇది చాలా దృఢమైనదే కాక పారదర్శకంగానూ ఉంటుంది. కవచం వంటి ఈ బుల్లెట్ ప్రూఫ్ గుండా బుల్లెట్ (తూటా) దూసుకు రాలేదు. మొదటి పొర అయిన గాజు లోంచి చొచ్చుకుపోయినా ఆ తర్వాత పొర అయిన పాలీ కార్బనేట్ లామినేట్ బుల్లెట్‌కు గల దూసుకుపోయే శక్తిని అడ్డుకుంటుంది. దీంతో బుల్లెట్ లోనికి చొచ్చుకు పోలేదు.

గాలితో పని లేని జీవులున్నాయా?



ఉన్నాయనే అంటున్నారు పరిశోధకులు. మధ్యధరా సముద్ర గర్భంలో ఏ మాత్రమూ ప్రాణ వాయువు జాడ లేని ప్రాంతంలో కొత్త జీవరాశిని పరిశోధకులు కనుగొన్నట్టు సైన్స్ డైలీ ప్రకటించింది. చుట్టూ విషపూరిత సల్ఫైడ్‌లు కలిగిన వాతావరణంలో సముద్రగర్భంలో ఉన్న ఆ జీవులను లోరిసీఫెరా వర్గంలో చేర్చారు. ఈ జీవుల్లో జీవక్రియలు బాగానే సాగుతున్నాయని, అంతే కాకుండా ఏ మాత్రమూ ప్రాణ వాయువు లేని ప్రాంతంలో పునరుత్పత్తి ప్రక్రియ కూడా ఈ జీవుల్లో సజావుగా సాగుతోందని గుర్తించారు. ప్రస్తుతం వీటిపై పరిశోధన కొనసాగుతోంది.


రంగులు వేయండి








పైన ఉన్న వింత మనిషి కింద ఉన్న పండు దగ్గరికి రావాలి. దారి చూపండి.



పైన ఉన్న రెండు బొమ్మల మధ్య 15 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.

పూరించండి



పైన కొన్ని బాక్స్‌లు, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లిష్ పేరును మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తి చేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎదురుపైన కనిపించే బొమ్మ ఇంగ్లిష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!

పూరించండి – జవాబు
Vampire Bat

కింది పజిల్‌లో పక్కన ఉన్న బొమ్మల పేర్లు అడ్డం, నిలువులుగా ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

toy	b	o	a	t	p	p
boat	x	y	b	c	e	o
star	f	s	e	m	a	t
potty	s	t	a	o	c	t
peach	y	a	c	s	h	y
beach	p	r	h	y	o	t

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి



టీ20 లీగ్ విజేత భద్రాద్రి జట్టు



విన్నర్‌గా నిలిచిన భద్రాద్రి జట్టుతో డీఎస్పీ అలీ, టీవీకే.మనోహర్



రన్నరప్‌గా నిలిచిన ఖమ్మం జిల్లా జట్టుకు ట్రోఫీ అందిస్తున్న దృశ్యం

సూపర్‌బజార్(కొత్తగూడెం):

తెలంగాణ టీ20 లీగ్ మ్యాచ్‌లలో భాగంగా మూడు రోజులుగా స్థానిక ప్రకాశం స్టేడియంలో జరిగిన నాలుగు జిల్లాల క్రికెట్ లీగ్ మ్యాచ్‌లు శుక్రవారం ముగిశాయి. ఒక్కొక్క జట్టుకు మిగిలిన మూడు జట్లతో జరిగిన మ్యాచ్‌లలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జట్టు జైత్రయాత్రను కొనసాగించింది.

ఖమ్మం జట్టుపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జట్టు ఘనవిజయం

శుక్రవారం మధ్యాహ్నం ఖమ్మం జిల్లా జట్టు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జట్టు మధ్య జరిగిన చివరి లీగ్‌మ్యాచ్‌లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జట్టు ఘన విజయాన్ని నమోదు చేసుకుంది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జట్టు ప్రారంభం నుంచే ధాటిగా ఆడి 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 209 భారీ లక్ష్యాన్ని ప్రత్యర్థి జట్టు ముందు ఉంచింది.

చెలరేగిన సాయికుమార్..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జట్టు వైస్ కెప్టెన్ సాయికుమార్ మరోసారి చెలరేగి 53 బంతుల్లో 11 సిక్స్‌లు, 10 ఫోర్లతో 124 పరుగులు చేశాడు. మిగిలిన క్రీడాకారుల్లో రాజ్ కుమార్ 20 పరుగులు చేయగా, నందురెడ్డి 21 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఖమ్మం జిల్లా జట్టు బౌలర్లలో హరీష్ 52/2, అభిలాష్ 35/2 వికెట్లు తీశారు. అనంతరం 210 భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఖమ్మం జట్టు ఏ దశలోనూ పోటీ ఇవ్వలేకపోయింది. 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 120 పరుగులు మాత్రమే చేసింది.

- చివరి మ్యాచ్‌లో ఖమ్మం జిల్లా జట్టుపై విజయం
- 53 బంతుల్లో 124 పరుగులు చేసిన సాయికుమార్‌కు మ్యాన్ ఆఫ్‌ది సిరీస్



జరిగిన నాలుగు మ్యాచ్‌లలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జట్టు విజయాలు నమోదు చేసుకోవడంతోపాటు ఆ జట్టుకు వైస్ కెప్టెన్‌గా వ్యవహరించిన సాయికుమార్ అన్ని మ్యాచ్‌లలో ప్రతిభ చూపి ఆఖరు లీగ్ మ్యాచ్‌లో 53 బంతుల్లో 124 పరుగులు సాధించడంతో మ్యాన్ ఆఫ్‌ది సిరీస్ అవార్డును దక్కించుకున్నాడు. ఉమ్మడి జిల్లా క్రికెట్ అసోసియేషన్ తరపున మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డుతోపాటు రూ.20 వేల నగదు బహుమతిని కొత్తగూడెం డీఎస్పీ ఎస్.ఎం.అలీ, ఒలంపిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జీవీకే మనోహర్, ఉమ్మడి జిల్లా క్రికెట్ అసోసియేషన్ గౌరవ కార్యదర్శి చేకూరి వెంకట్ ముగింపు సభలో సాయికుమార్‌కు అందజేశారు.

సూర్యాపేట జట్టుపై మహబూబాబాద్ జట్టు విజయం

చివరిరోజైన శుక్రవారం ప్రకాశం స్టేడియంలో జరిగిన తొలి మ్యాచ్‌లో మహమూబాబాద్ – సూర్యాపేట జట్లు తలపడగా, మహబూబాబాద్ జట్టు విజయం సాధించింది. మొదట టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న సూర్యాపేట 20 ఓవర్లలో 113 పరుగులు చేసి ఆలౌటయింది. జట్టులోని బి.అనిల్ 37, ఎస్.కె.ఫజల్ 21 రన్లు చేశారు. మహబూబాబాద్ జిల్లా జట్టు బౌలర్లలో ఎ.గణేష్ 11 పరుగులిచ్చి 3 వికెట్లు, బి.కుమార్ 19 పరుగులిచ్చి 2 వికెట్లు, జి.సత్య 22 పరుగులిచ్చి 2 వికెట్లు సాధించారు. 114 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన మహబూబాబాద్ జిల్లా జట్టు వికెట్ నష్టపోకుండా 13 ఓవర్లలో 114 పరుగులు చేసి ఘనవిజయం సాధించింది. జట్టులోని బి.కుమార్ 67, ఎ.గణేష్ 37 పరుగులు చేశారు.

ఆదివాసీ యువత క్రీడల్లో రాణించాలి



వాలీబాల్ సర్వీస్ చేస్తున్న ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు

వాలీబాల్ టోర్నీ ప్రారంభంలో ట్రైకార్ చైర్మన్ తాటి

దమ్మపేట: ప్రభుత్వం అందిస్తోన్న ప్రోత్సాహాన్ని అందిపుచ్చుకుని ఆదివాసీ యువత అన్ని రంగాల్లో రాణించాలని ఎమ్మెల్యే, ట్రైకార్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు పిలుపు నిచ్చారు. మండల పరిధిలోని రాచూరిపల్లిలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలస్థాయి ఆదివాసీ వాలీబాల్ టోర్నమెంట్‌ను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా తాటి మాట్లాడుతూ గిరిజన సహకార ఆర్థికాభివృద్ధి కార్పొరేషన్ (ట్రైకార్) ద్వారా రూ.225 కోట్లతో రాష్ట్రంలో 20 వేల మంది గిరిజన లబ్ధిదారులకు ఉపాధి కల్పిస్తున్నట్లు తెలిపారు. గిరిజన యువకులు ఉపాధి రంగాల వైపుఅడుగులు వేయాలన్నారు. విద్యా, ఆర్థిక, క్రీడారంగాల్లో గిరిజన యువత రాణించాలని సూచించారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని నింపటంతో పాటు, స్నేహ భావాన్ని పెంచుతాయని తెలిపారు. అనంతరం తాటి వెంకటేశ్వర్లు వాలీబాల్ సర్వీస్‌చేసి ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మెచ్చా నాగేశ్వరరావు, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ పైడి వెంకటేశ్వరరావు, జారే ఆదినారాయణ, ఆత్మ కమిటీ చైర్మన్ కేవీ సత్యనారాయణ, దారా యుగంధర్, నా యుడు చెన్నారావు, శ్రీరాముల ప్రసాద్, తుడుందెబ్బ రాష్ట్ర నాయకుడు సోయం వీరభద్రం, జిల్లా కార్యదర్శులు తాటి సూరిబాబు, బండారు సూర్యనారాయణ, ఏటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కుర్సం రామారావు, అధికార ప్రతినిధి సోయం శ్రీనివాసరావు, ఆదివాసీ, నాయకపోడు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

వాలీబాల్‌లో రాష్ట్రానికి పేరు తేవాలి

సబ్ కలెక్టర్ పమెలా సత్పథి



సబ్ కలెక్టర్‌ను కలసిన జట్టు సభ్యులు

భద్రాచలంటౌన్: జాతీయ స్థాయిలో జరిగే వాలీబాల్ టోర్నమెంట్‌లో విజయం సాధించి రాష్ట్రానికి పేరు తేవాలని భద్రాచలం సబ్ కలెక్టర్ పమెలా సత్పథి అన్నారు. శుక్రవారం జాతీయ స్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొనే రాష్ట్ర జట్టు క్రీడాకారిణులు సబ్ కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ముఖ్యమన్నారు. రాష్ట్ర జట్టుకు ఎన్నికైన క్రీడాకారిణులు పట్టుదలతో ఆడి గెలవాలని కోరారు. కార్యక్రమంలో ఆర్డీఓ బి శివనారాయణరెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బోళ్ల వెంకటేశ్వర్లు, పీడీ పామర్తి శ్రీనివాసరావు, రాష్ట్ర జట్టుకు ఎన్నికైన క్రీడాకారిణులు కోటేశ్వరి, దివ్య, లావణ్య, గౌతమి, అంకిత, అనుకావ్యాంజలి, అనూష, దివ్య, సుజాత, ఉమ, పూజిత, ప్రీతి తదితరులు పాల్గొన్నారు.

ఖోఖోలో 'కల్యాణాశ్రమం' ప్రతిభ



ఖోఖో పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులు

చర్ల: మండల కేంద్రంలోని వనవాసీ కల్యాణాశ్రమం విద్యార్థులు ఇటీవల జాతీయ స్థాయిలో జరిగిన ఖోఖో పోటీలలో ప్రతిభకనబరిచారు. రాష్ట్రంలోని వనవాసీ కల్యాణ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏడు విద్యాలయాలకు చెందిన విద్యార్థులకు హైదరాబాద్‌లోని శ్రీరామ వనవాసీ కల్యాణాశ్రమంలో జూనియర్, సబ్‌జూనియర్ విభాగాల్లో ఖోఖో పోటీలు నిర్వహించారు. పోటీలకు చర్లలోని కల్యాణ్రామం 6వ తరగతి విద్యార్థి రవ్వా జగన్, 9వ తరగతి విద్యార్థి మిడియం అర్జున్ జూనియర్, సబ్ జూనియర్ విభాగాల్లో జాతీయ స్థాయిలో ప్రతిభ చూపి ద్వితీయ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా శుక్రవారం విద్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నిర్వాహకులు బీవీఎస్ఎల్ నర్సింహారావు, క్రీడా ప్రముఖ్ వాసం ముత్యాలరావు, అధ్యాపకులు గురుప్రకాశ్, ఆలెం కిశోర్‌లు విద్యార్థులను అభినందించారు.

టీఆర్ఎస్ అభ్యర్థుల నామినేషన్ ఉపసంహరణ



నామినేషన్ ఉపసంహరించుకుంటున్న టీఆర్ఎస్ అభ్యర్థులు

భద్రాచలం: పట్టణ 7వ సిగ్మెంట్ ఎంపీటీసీ ఎన్నికల బరిలో నిలిచిన టీఆర్ఎస్ అభ్యర్థులు ఇద్దరు తమ నామినేషన్‌లను శుక్రవారం ఉపసంహరించుకున్నారు. దీంతో సీపీఎం, టీడీపీ, బీజేపీ, టీఆర్ఎస్ నుంచి ఒక్కో అభ్యర్థి పోటీలో ఉన్నారు. సీపీఎం నుంచి కుంజా విజయ, టీడీపీ నుంచి తాటి సావిత్రి, బీజేపీ నుంచి సున్నం భూ లక్ష్మి, టీఆర్ఎస్ నుంచి విస్లావత్ స్వరూప ప్రసుత్తం బరిలో ఉన్నారు. శనివారం సాయంత్రం వరకూ నామినేషన్‌ల ఉప సంహరణకు గడువు ఉందని ఎంపీడీఓ రమాదేవి, తహసీల్దార్ పీవీ రామకృష్ణ తెలిపారు. అయితే నాలుగు పార్టీల నుంచి అభ్యర్థులు పోటీలో నిలిచే అవకాశాలు కనిపిస్తుండటంతో ఎన్నిక రసవత్తరంగా సాగే అవకాశాలు ఉన్నాయి. దీనిపై శనివారం పూర్తి స్థాయిలో స్పష్టత రానుంది. ఆ తరువాత ప్రచారం ముమ్మరం చేసేందుకు ఆయా పార్టీల నాయకులు సిద్ధమైయ్యారు.

రామయ్యను దర్శించుకున్న సుకుమా జిల్లా అడిషనల్ కలెక్టర్



ఆలయంలో చౌరాసియా కుటుంబ సభ్యులు

భద్రాచలం: శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని ఛత్తీస్‌గడ్ రాష్ట్రం సుకుమా జిల్లా అడిషనల్ కలెక్టర్ చౌరాసియా కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. శుక్రవారం ఆలయానికి విచ్చేసిన ఆయనకు అధికారులు మర్యాదలతో స్వాగతం పలికారు. ముందుగా ధ్వజస్థంభం వద్ద నమస్కరించుకొని అంతరాలయంలోని మూలవరులకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయం ప్రాంగణంలో ఉన్న శ్రీలక్ష్మీ తాయారమ్మ, అభయాంజనేయ స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

రవాణా చార్జీ పెంచండి

ఆయిల్‌ఫెడ్ ఎండీకి పామాయిల్ రైతు సంఘం వినతి

దమ్మపేట:

పామాయిల్ గెలల రవాణాకు ఇస్తున్న రేట్లు సరిపోవడం లేదని, చార్జీలు పెంచేలా చర్యలు తీసుకోవాలి తెలంగాణా ఆయిల్‌ఫెడ్ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ వీరబ్రహ్మయ్యను పామాయిల్ రైతు సంఘం నాయకులు శుక్రవారం కలిసి విన్నవించారు. దమ్మపేట మండలం అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీకి వచ్చిన ఎండీని తెలంగాణ పామాయిల్ రైతు సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆలపాటి రామచంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శి శీమకుర్తి వెంకటేశ్వరరావులు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పామాయిల్ రైతులకు రవాణా చార్జీలను 2015లో 15 కిలో మీటర్లలోపు టన్ను పామాయిల్ గెలల రవాణాకు రూ 225, ఆ దూరం పైన రూ 300 గా నిర్ణయించారని ఎండీకి తెలిపారు. కానీ పెరిగిన డీజిల్, ట్రాక్టర్ల నిర్వహణలు పెరిగాయని, ప్రస్తుతం ఇస్తున్న చార్జీలు రైతులకు సరిపోవడం లేదని తెలిపారు. అప్పారావుపేటలో పామాయిల్ కర్మాగారం నిర్మాణం వల్ల రైతులకు ఓయూఆర్ శాతం 17.96 నుంచి 18.43 శాతం పెరిగిందని హర్షం వ్యక్తం చేశారు. దీంతో పాటు గింజలు శాతం 9 నుంచి 10 శాతం వరకు పెరిగిందని సంతృప్తి వ్యక్తం చేశారు. గతేడాది అశ్వారావుపేటలో పామాయిల్ ఫ్యాక్టరీ సక్రమంగా నడవకపోవడంతో రైతులు చాలా నష్టపోయారని ఎండీకి తెలిపారు. ఫ్యాక్టరీని ఆధునీకరించడంతో అశ్వారావుపేటలో కూడా ఓయూఆర్ శాతం పెరిగిందని తెలిపారు. పామాయిల్ టన్ను ఎఫ్‌ఎఫ్‌బీ రేటు రూ 10 వేలు తగ్గకుండా ఉండేలా ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని కోరారు. అప్పారావుపేట, అశ్వారావుపేట ఫ్యాక్టరీల పరిధిలో ఎఫ్‌ఎఫ్‌బీ కటింగ్ చేయటానికి అధునాతన యంత్రాలను ఆయిల్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలని విన్నవించారు. పామాయిల్ ఉప ఉత్పత్తులు 50 శాతం సబ్సిడీపై పామాయిల్ రైతులకు ఎప్పుడూ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని వారు ఎండీ కోరారు. అనంతరం ఎండీ వీరబ్రహ్మయ్యను వారు సన్మానించారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పైడి వెంకటేశ్వరరావు, నెక్కంటి సాయిబాబు, కేవీ సత్యనారాయణ, సుంకవల్లి వీరభద్రరావు, కొల్లు వెంకటరమణ, తాటి పోతురాజు, గుమ్మడవు విష్ణు తదితరులున్నారు.



వీరబ్రహ్మయ్యను సన్మానిస్తున్న రైతులు

న్యూస్‌బాక్స్

కులాల ఆధిపత్య నిర్మూలనే లక్ష్యం

చంద్రుగొండ: కులాల ఆధిపత్య నిర్మూలనే టీమాస్ లక్ష్యమని ఈ దిశగా టీమాస్ కృషి చేస్తుందని సంఘం జిల్లా కన్వీనర్ మచ్చా వెంకటేశ్వర్లు చెప్పారు. చంద్రుగొండలో శుక్రవారం జరిగిన మండలశాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. భౌగోళిక తెలంగాణ మాత్రమే వచ్చిందని సామాజిక తెలంగాణ కోసం మరో పోరాటం చేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఉద్యమకారులను, మేధావులను టీఆర్‌ఎస్ ప్రభుత్వం నిర్బంధాలతో అణిచివేస్తుందన్నారు. సమావేశంలో ఐలూరి రామిరెడ్డి, వీ శ్రీనివాసరావు, పీ వెణు, వారాధి సత్యనారాయణ, జైతూన్‌బేగం, రాయి రాజా, శివ, పాల్గొన్నారు.

మరుగుదొడ్ల మెటీరియల్ పంపిణీ



మెటీరియల్ అందిస్తున్న సర్పంచ్ రంగా

అన్నపురెడ్డిపల్లి: శుక్రవారం అబ్బుగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా పంచాయతీ పరిధిలో నిర్మిస్తున్న వ్యక్తిగత మరుగుదొడ్లకు ముందుస్తుగా మెటీరియల్‌ను సర్పంచ్ జర్పుల రంగా పంపిణీ చేశారు. లబ్ధిదారులకు మెటీరియల్ భాగంగా బేసిన్, రేకులు, డోరులు, వరలను పంపిణీ చేసినట్లు పంచాయతీ కార్యదర్శి విజయ్ తెలిపారు.

ట్రైకార్ లబ్ధిదారులకు ఇంటర్వ్యూ



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు

ములకలపల్లి: ఈ ఏడాది ట్రైకారు రుణాలకు ఎంపిక చేసుకున్న లబ్ధిదారులకు స్థానిక ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ధన్‌సింగ్ శుక్రవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండలానికి మంజూరైన 98 ట్రైకార్ యూనిట్లకు, మొత్తం 310 మంది ఎస్టీ సభ్యులు హాజరయ్యారని ఎంపీడీఓ తెలిపారు. ఎంపికైన లబ్ధిదారుల పేర్ల జాబితా ఈ నెల 12న ప్రకటిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ శాంతమ్మ, ఏటీడీఓ లక్ష్మణ్‌బాబు, వైస్ ఎంపీపీ రమణ, మార్కెట్ కమిటీ చైర్మన్ తానం లక్ష్మి, ఏపీజీబీబీ, ఎస్‌బీఐ బ్యాంకు మేనేజర్లు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆందోళన



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ములకలపల్లి: మందా కృష్ణను విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గంటా వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం ములకలపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట జరుగుతున్న రెండో రోజు నిరహార దీక్షల్లో భాగంగా ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ కోసం శాంతియుతంగా పోరాటం చేస్తున్న మందా కృష్ణను ప్రభుత్వం అన్యాయంగా అరెస్ట్ చేసిందన్నారు. వెంటనే విడుదల చేయాలని తహసీల్దార్ రామ్‌నరేష్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ సభ్యుడు గంటా శ్రీనివాసు, నాయకులు పాల్గొన్నారు.

చంద్రుగొండలో రాస్తారోకో

చంద్రుగొండ: మంద కృష్ణమాదిగ అరెస్టును నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ మండలశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం చంద్రుగొండలోని ప్రధాన సెంటర్‌లో రాస్తారోకో చేశారు. పోలీసులు అదుపులో ఉన్న మంద కృష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళనలకు అఖిలపక్ష పార్టీల నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి చాపలమడుగు వెంకటేశ్వర్లు, గద్దల విజయ్, మండల నాయకులు జుంజునూరి శేషగిరిరావు, కాంగ్రెస్, టీడీపీ, సీపీఎం, కేవీపీఎస్ నాయకులు ఎండీ సాబీర్‌హుస్సేన్, కేశబోయిన నర్సింహారావు, వారాధి సత్యనారాయణ, వంకాయలపాటి శ్రీనివాసరావు, రాయి రాజా, యాస నరేష్, తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ



చెక్కులు అందజేస్తున్న ఎంపీపీ కృష్ణారావు

అశ్వారావుపేటరూరల్: స్వచ్ఛభారత్ పథకం ద్వారా లబ్ధిదారులు నిర్మించుకున్న మరుగుదొడ్లకు తొలి విడతగా మంజూరైన చెక్కులను శుక్రవారం ఎంపీపీ బరగడ కృష్ణారావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. మండల పరిధిలోని పండువారిగూడెం గ్రామానికి చెందిన 23 మంది లబ్ధిదారులకు రూ.6వేల చొప్పున ఎంపీపీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మరుగుదొడ్ల నిర్మాణాలను వేగవంతం చేసుకోవాలని, సకాలంలో నిర్మించుకుంటేనే బిల్లులు మంజూరు అవుతాయని తెలిపారు. మరుగుదొడ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులు కాకపోతే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దొడ్డా ప్రసాద్, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ రాము తదితరులు ఉన్నారు.

గుడ్లు, పండ్లు పంపిణీ

ములకలపల్లి: ఇవ్వడంలో ఉన్న ఆనందం, పుచ్చుకోవడంలో ఉండదని అన్నా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు డిల్లీ వెంకటేశ్వర్లు అన్నారు. కొత్తగూడెం శ్రావణీ మెడికల్ డిస్ట్రీ బ్యూటర్స్‌కు చెందిన లక్ష్మణ్, రాధికల కుమార్తె లహరి 17వ పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం రాజపురంలో అనాథాశ్రమంలో కేక్ కట్‌చేసి ఘనంగా జరుపుకున్నారు. అరటిపళ్లు, కోడిగుడ్లు అందజేశారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు మడి వెంకటేశ్వర్లు, నాగమణి, కృష్ణ పాల్గొన్నారు.



మన అశ్వారావుపేట
సాక్షి భద్రాద్రి కొత్తగూడెం
శనివారం | జనవరి | 6 | 2018



తెలుగు

ఒక్క క్షణం: సాయిసుమన్ అశ్వారావుపేట) 11.15, 2.30, 6.30, 9.30. **2 కంట్రీస్:** బాలాజీ (దమ్మపేట) 11.30, 2.30, 6.30, 9.30, వెంకటదుర్గ (అశ్వారావుపేట) 11.15, 2.30, 6.30,9.30;

షార్ట్‌సర్క్యూట్‌తో మోటార్లు దగ్ధం



కాలిన మోటార్లను చూపుతున్న రైతులు

చంద్రుగొండ: విద్యుత్ షాట్‌సర్క్యూట్‌తో రైతులకు చెందిన వ్యవసాయ మోటార్లు కాలిపోయిన సంఘటన మండలంలోని మంగయ్యబంజర్ గ్రామంలో శుక్ర వారం జరిగింది. వివరాలిలా ఉన్నాయి. గ్రామశివా రులోని ఎల్‌టీ విద్యుత్ లైన్ తెగి మోటార్లుకు సరఫరా అవుతున్న లైన్‌పై పడింది. దీంతో 63కేవీ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయింది. దీంతో షాట్‌సర్క్యూట్‌తో ఆ లైన్‌పై ఉన్న పది వ్యవసాయ మోటార్లు కాలిపోయాయి. దీంతో బాధిత రైతులు మాళోత్ చందు, బాణోత్ భాగ్య, బాణోత్ బాలు, భూక్యా లక్ష్మణ్, మాళోత్ లాలు, మాళోత్ సోమి, గుగులోతు కిషన్, ఉన్నం నర్సింహారావు, భూక్యా శ్రీను లబోదిబో మంటున్నారు. టీఆర్‌ఎస్‌పార్టీ మండల అధ్యక్షుడు మాళోతు భోజ్యానాయక్ బాధిత రైతులతో ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు.

ప్రకృతి వైద్యుడు రామచంద్రరావు మృతి



నివాళులర్పిస్తున్న తాటి వెంకటేశ్వర్లు



నివాళులర్పిస్తున్న కమిషనర్, (ఇన్‌సెట్) రాము (ఫైల్)

దమ్మపేట: మండల పరిధిలోని పట్వారీగూడెం, సుధాప ల్లి, అంకంపాలెం పరిసర ప్రాంతాల్లో ప్రకృతి వైద్యుడుగా సుపరిపరిచితుడైన కోటగిరి రామచంద్రరావు (రాము) (75) శుక్రవారం గుండెపోటుతో మృతి చెందాడు. గురువారం రాత్రి భోజనం తర్వాత నిద్రకు ఉపక్ర మించిన ఆయన శుక్రవారం ఉదయం ఎంతకీ లేవకపో వడంతో అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు స్థానిక వైద్యులకు చూపించారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు గుర్తించారు. రామచంద్రరావు మృతదేహాన్ని స్థానిక ఎమ్మెల్యే, ట్రైకార్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు సంద

ప్రముఖుల నివాళి

ర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కొత్తగూడెం ఎమ్మెల్యే జలగం వెంకటరావు ఫోన్‌లో ఆయన కుమా రుడు రామకృష్ణను పరామర్శించారు.

ఏపీ పీఆర్ కమిషనర్ సంతాపం: రాము మృతదే హాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ ఎం సుధాకరరావు సందర్శించి నివాళులర్పించారు. రాము మృతి పట్ల రైతు సమన్వయ సమితి మండల కనీ ్వనర్ పైడి వెంకటేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్‌కేవీ సత్య నారాయణ, సత్తుపల్లి మాజీ సర్పంచ్ కోటగిరి మురళీ కృష్ణారావు, చెలికాని సూరిబాబు, కోటగిరి మోహ నరావు, చెలికాని ప్రసాద్ (పటేల్), చెలికాని హరినాథ్, కోటగిరి యుగంధర్, గోదా రామారావు, బొల్లికొండ ప్రభాకర్, వాసం శ్రీను, రెడ్డిమళ్ల చిట్టినాయన తదిత రులు సంతాపం వ్యక్తం చేశారు.

సీఐ అబ్బయ్యకు శుభాకాంక్షలు



అశ్వారావుపేటరూరల్: అశ్వారావుపేట సీఐ అబ్బయ్యకు స్థానిక పవన్ కల్యాణ్ సేవా సమితి సభ్యులంతా కలిసి శుక్రవారం శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో సీఐను కలిసిన సేవా సమితి సభ్యులు ముందుగా పుష్పగుచ్ఛాలు అందించారు. అనంతరం సీఐగా పదోన్నతి పొందడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జనసేన బాధ్యులు డేగల రాము, ఎండీ ఆసిఫ్ ఆలీ, వేముల ప్రతాప్, ఎస్‌కే షఫి ఉన్నారు.

శ్రీనును పరామర్శించిన ఎమ్మెల్యే

అశ్వారావుపేటరూరల్: ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన టీఆర్‌ఎస్ నాయకుడు పెన్నడ శ్రీనును శుక్ర వారం రాష్ట్ర ట్రైకార్ చైర్మన్, అశ్వారావుపేట నియోజక వర్గం ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు పరామర్శించారు. పెన్నడవారి మకాం గ్రామానికి చెందిన శ్రీను ఆరోగ్య పరిస్థితిని ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట సర్పంచ్ మిద్దిన కొండయ్య, ఆత్మ కమిటీ చైర్మన్ కేవీ సత్యనారాయణ, దమ్మపేట నాయకులు పైడి వెంక టేశ్వరరావు తదితరులు ఉన్నారు.

130 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తాం

తల్లాడ: మండలంలోని సిరిపురం మేజరుకు సాగర్ నీటిని 130 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తామని ఎన్ ఎస్పీ ఎస్ఈ సాయిబాబా రైతులకు హామీ ఇచ్చారు. శుక్రవారం ఖమ్మం ఎన్ఎస్పీ కార్యాలయంలో బిల్లు పాడు, కొత్తవెంకటగిరి, అంజనాపురం, అన్నారుగూడెం, గాంధీనగర్‌తండా, తల్లాడ, తెలగవరం గ్రామాల రైతు లు.. ఎస్ఈని కలిసి సిరిపురం మేజరుకు తొమ్మిది రోజు లపాటు నీటిని విడుదల చేయాలని కోరారు. తల్లాడ సబ్ డివిజనల్ కార్యాలయం వద్ద రైతులు గురువారం వంటా వార్పు చేసి ఆందోళన నిర్వహించిన విషయం విధితమే. ఈ నేపధ్యంలో అఖిల పక్ష రైతు సంఘం ఆధ్వ ర్యంలో ఎస్ఈని కలిసి పరిస్థితిని వివరించారు. కార్యక్ర మంలో రైతు సంఘం నాయకులు తాతా భాస్కర్‌రావు, దిరిశాల భద్రయ్య, గుంటుపల్లి వెంకటయ్య, ఇంజం కృష్ణార్జున్‌రావు, దీవెల సీతారామయ్య, పైడిపల్లి రవి, గురుజాల రామారావు, మువ్వా మురళి, కేతినేని చలప తి, ఇంజం కృష్ణయ్య, కర్లకంటి భూషణం, బాణోత్ బాలు, బోడా నరసింహా, ఉప్పర్ల శ్రీను, రాయల రమేష్, మానుపాటి వెంకటి పాల్గొన్నారు.

ప్రమాదాలకు నెలవు

అశ్వారావుపేటరూరల్: ఈ చిత్రంలో కనిపిస్తున్న దృశ్యం చూస్తే చాలు ఆ ప్రదేశం ఎంత ప్రమాద కరంగా ఉందో ఇట్టే అర్ధమవుతుంది. మండల పరిధిలోని అనంతారం గ్రామంలోని రామాలయం మూలమలుపు వద్ద ప్రధాన రహ దారిపై దుబ్బ ఇసుక పేరుకుపోవడంతో ప్రమా దాలకు నెలవుగా మారింది. అసలే ఇసుక, అపై ప్రమాదకరమైన మలుపు దీంతో వాహనాలదారు లకు నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నారు. మలుపు వద్ద దుబ్బ ఇసుక పేరుకుపోవడంతో ఇప్పటికే వాహనాలదారులు ప్రమాదాల బారిన పడగా, మరికొంత మంది గాయాల పాలవు తున్నారు. ఇంత ప్రమాదకరంగా ఇసుక పేరుకు పోయినా అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



మూలమలుపు వద్ద పేరుకుపోయిన దుబ్బ

సంక్షిప్తం

ఈ నెల 11న ట్రైకార్ ఇంటర్వ్యూలు

చంద్రుగొండ: ఎస్టీ కార్పొరేషన్ (ట్రైకార్) ద్వార ఉపాధి రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 11న ఇంటర్వ్యూ య్యలు ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ కె.మహాలక్ష్మి శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండ లాలకు చెందిన అభ్యర్థులు 11వ తేది ఉదయం 11గంటలకు ఎంపీడీఓ కార్యాలయానికి తమ సర్టిఫికెట్లతో హాజరు కావాలని సూచించారు. లాటరీ పద్ధతిలో ఎంపిక చేస్తామన్నారు.

ఈ నెల 9న ఎంపీపీ సమావేశం

చంద్రుగొండ: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 9న ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ కె.మహాలక్ష్మి శుక్రవారం ఓ ప్రకట నలో పేర్కొన్నారు. మండలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథ కాలపై చర్చ, అన్ని శాఖల పనితీరుపై సమీక్ష ఉంటుందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొనాలని సూచించారు.

సర్వసభ్య సమావేశం

అశ్వారావుపేటరూరల్: అశ్వారావుపేట మండల పరిషత్ సర్వస భ్య సమావేశాన్ని ఈ నెల 9న నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ శ్రీలలిత తెలిపారు. ఈ మేరకు ఆమె శుక్రవారం విలేకరులతో మాట్లాడు తూ.. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10.30 గంటలకు సర్వసభ్య సమావేశం జరుగుతుందని అన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ములకలపల్లి: మండలంలో శనివారం సుమారు 6 గంటల పాటు విద్యుత్ నిలిపిచేస్తునట్లు విద్యుత్ ఏఈ సతీష్ కుమార్ తెలిపారు. ములకలపల్లి, జగన్నాథపురం, చాపరాలపల్లి పంచాయతీలకు వెళ్లే విద్యుత్ లైన్లుకు తాకుతున్న చెట్లను తొలగించేందుకు విద్యుత్ సర ఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు.

సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడిగా రవీందర్



ములకలపల్లి: ములకలపల్లి మండల కార్యద ర్శిగా పనిచేస్తున్న తానం రవీందర్‌కు జిల్లా నూతన కమిటీలో స్థానం కల్పించినందుకు శుక్ర వారం సీపీఎం మండల కమిటీ ధన్యావాదాలు తెలిపారు. తానం రవీందర్ 2006 నుంచి పార్టీలో క్రియా శీలకంగా పనిచేస్తూ పోడు భూములు, ఇళ్లస్థలాలు, గిరిజన పోరాటాలు చేస్తూ, ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తున్నం దుకు జిల్లా కమిటీ సభ్యుడిగా ఎన్నుకున్నారు.

పామాయిల్ తోటలో అగ్ని ప్రమాదం

అశ్వారావుపేటరూరల్: స్థానిక భద్రాచలం రోడ్‌లోని మూడో కిలో మీటర్ సమీపంలోని పామాయిల్ తోటలో శుక్రవారం అగ్ని ప్ర మాదం జరిగింది. అశ్వారావుపేటకు చెందిన సత్యనారాయణకు చెందిన పామాయిల్ తోటలో ప్రమాదవశాత్తు మంటలు వ్యాపించ డంతో తోటలగల పామాయిల్ చెట్లు, డ్రిప్ పరికరాలు కాలిపోయా యి. సమాచారం అందుకున్న స్థానిక ఫైర్ అధికారు లు, సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. సుమారు రూ.70వేల వరకు నష్టం వాటిల్లినట్లు సమాచారం.

వృద్ధుడికి గాయాలు

అన్నపురెడ్డిపల్లి: మండల కేంద్రంలో మిషన్ భగీరథ పైపు లైను నిర్మాణానికి తీసిన గుంతలో పడి ఓ వృద్ధుడికి తీవ్ర గాయాలయ్యా యి. మండల కేంద్రంలో ప్రధాన రహదారి వెంట పైపు లైన్ గుంత తీశారు. శుక్రవారం మండల పరిధిలోని మద్రిగూడెం గ్రామానికి చెందిన భట్లు రాములు అనే వృద్ధుడు పింఛన్ తీసుకునేందుకు మండల కేంద్రంలోని ఏపీజీవీబీ బ్యాంక్ వద్దకు వచ్చా డు. ఈ క్రమంలో గుంతల వద్ద నడవడానికి ఇబ్బందికరంగా మారి జారి పడ్డాడు. ఈ ప్రమాదంలో అతని తలకు గాయాలయ్యాయి.





భద్రాచలంఅర్బన్: పట్టణంలోని సీతారామ్ నగర్‌కాలనీ సెయింట్ పాల్స్ చర్చి సమీపంలోని వీధులో డ్రెయినేజీలో పూడిక తీసిన పంచాయతీ వారు మట్టికుప్పలను తొలగించలేదు. వీటిలో పందులు, కుక్కలు తిరుగుతూ వీధులను అపరిశుభ్రంగా మారుస్తున్నాయి. వాహనదారులు మట్టి కుప్పల మీదుగా తిరుగుతుండటంతో అది జారి తిరిగి కాలువల్లో చేరి నీటి ప్రవాహానికి అడ్డుపడుతోంది. కుప్పలను తొలగించి వీధులను శుభ్రంచేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

పంపిన వారు: చింతనిప్పుల నాగేశ్వరరావు, సీతారామ్ నగర్ కాలనీ

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 99080 81167

- అనుమతులు లేకుండా ఇసుక రవాణా
- పట్టపగలే గోదావరి నుంచి తోలకం
- పట్టించుకోని అధికారులు
- వ్యాపారులదే ఇష్టారాజ్యం

ఇసుక దందా..



ఇసుక రవాణా చేస్తున్న వ్యాపారులు (ఇన్‌సెట్) తరలించేందుకు సిద్ధంగా ఉన్న ఇసుక

పర్ణశాల: మండలంలో గోదావరి పరివాహక ప్రాంతాల నుంచి ఇసుకను అక్రమంగా రవాణా చేస్తూ కొందరు వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. దుమ్ముగూడెం మండలంలోని రేగుబల్లి, నర్సాపురం, సీతారాంపురం గ్రామాల్లో గోదావరిలో ర్యాంపులు ఏర్పాటు చేసుకోని రాత్రి, పగలు ఇసుకను తరలించి పట్టణ ప్రాంతాల్లో నిర్మించే వివిధ నిర్మాణాలకు ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారు. అధికారులు పట్టించుకోకపోవడంతో వ్యాపారులకు అడిందే ఆటగా మారింది. అప్పుడప్పుడు పోలీసు, రెవెన్యూ అధికారులు దాడులు చేస్తూ హడావిడి చేస్తూ చేతులు దులుపుకుంటున్నారు. గతేడాది రెవెన్యూ అధికారులు ర్యాంపుకు వెళ్లే దారిని జేసీబీతో కందకాలు తవ్వించి అడ్డుకున్నారు. కొద్ది రోజులకే అక్రమార్కులు కందకాలను పూడ్చి మళ్లీ దారిని ఏర్పాటు చేసి యథావిధిగా రవాణ, అమ్మకాలు సాగిస్తున్నారు. కొందరు ట్రాక్టర్ యజమానులు మరుగుదోడ్లు, డబుల్ బెడ్‌రూం ఇళ్ల పేరుతో పోస్టర్లు పేట్టుకోని రవాణా చేస్తుండగా మరి కొందరు తెచ్చిన ఇసుకను రహస్య ప్రాంతాల్లో ఉంచి రాత్రుళ్లు మైదాన ప్రాంతాలకు తరలిస్తున్నారు. ప్రతి రోజు మండలంలో వేలాది రూపాయల ఇసుక వ్యాపారం జరుగుతునట్లు తెలుస్తోంది. పట్టపగలే అక్రమ రవాణా సాగుతుంటే రెవెన్యూ బాగానే ముట్టినట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికై అధికారలు స్పందించి ఇసుక అక్రమ రవాణాను అడ్డుకుని వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

వరుస దాడులు చేస్తూనే ఉన్నాం:



మండంలోని సీతారాంపురం వద్ద ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్న వ్యాపారులపై దాడులు చేసి ట్రాక్టర్లను సీజ్ చేస్తున్నాం. రెండురోజుల క్రితం కొత్త మారేడుబాకలో సీసీ రోడ్డు నిర్మాణానికి ఇసుకను తరలించేందుకు సంబంధిత కాంట్రాక్టర్‌కు అనుమతి ఇచ్చాం. రాత్రి సమయంలో అక్రమ రవాణపై స్థానికులు సమాచారం ఇస్తే దాడులు చేస్తాం.

– సునీత ఎలిజిబెత్, తహసీల్దార్, దుమ్ముగూడెం

న్యూస్‌బాక్స్

ఎంపీటీసీ ఎన్నికకు విస్తృత ప్రచారం

భద్రాచలం: పట్టణంలోని 7వ సెగ్మెంట్‌కు ఈనెల 11న జరుగనున్న ఎంపీటీసీ ఉప ఎన్నికకు బరిలో ఉన్న అభ్యర్థుల గెలుపు కోసం ఆయా పార్టీల నాయకులు శుక్రవారం విస్తృత ప్రచారం చేశారు. అశోక్‌నగర్ కాలనీలో టీడీపీ అభ్యర్థి తాటి సావిత్రి గెలుపు కోసం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోనేరు చిన్న, టీఆర్‌ఎస్ అభ్యర్థి విస్లావత్ స్వరూప తరుపున ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, సీపీఎం అభ్యర్థి కుంజా విజయ తరుపున రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్, బీజేపీ అభ్యర్థి సున్నం భూ లక్ష్మి గెలుపు కోరుతూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా నాయకులు ఎర్రం రాజు బెహరాతో పాటు పలువురు నాయకులు కాలనీల్లో తిరుగుతూ ప్రచారం చేశారు.

లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి



మాట్లాడుతున్న హేమసుందర్

చర్ల: లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండలాధ్యక్షుడు పాండ్రు హేమసుందర్ డిమాండ్ చేశారు. మండలంలోని ఆర్ కొత్తగూడెంలో మండల ఉపాధ్యక్షుడు నూపా రమేష్ అధ్యక్షతన జరిగిన పరిషత్ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్టీ జాబితాను ఏబీసీడీలుగా విభజించాలనే డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు తుర్రం రాజు, కారం సుదాకర్, చిక్కాల పృద్వీరాజు, సోయం నర్సింహారావు, సున్నం శ్యామల, సున్నం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

బీజేపీ జిల్లా కమిటీకి వినతి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

భద్రాచలంఅర్బన్: ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని స్థానిక మాదిగ రిజరేషన్ పోరాట సమితి రాష్ట్ర నాయకులు అలవాల రాజా పెరియార్ ఆపార్టీ నాయకులకు విన్నవించారు. శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ కార్యాలయాల ముట్టడిలో భాగంగా స్థానిక పార్టీ కార్యాలయాన్ని ఎమ్మార్పీఎస్ నేతలు ముట్టడించి పార్టీ ప్రతినిధులను అడ్డగించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేర్చాలన్నారు. బిల్లుపై తెలంగాణ రాష్ట్ర ఏంపీలతో పార్లమెంట్‌లో ఒత్తిడి తెస్తామని అన్నారు. వర్గీకరణ గురించి ప్రశ్నించినందుకు మంద కృష్ణ మాదిగను అరెస్టు చేయించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు దేవంగి రమణయ్య, నాయకులు కొప్పుల తిరుపతి, మల్లూరు, మండలాధ్యక్షుడు కొమ్మగిరి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కోట ప్రభాకర్, ఉంగటూరి వీర రఘువులు, ముత్తయ్య, సురేష్, పాపయ్య, రామ చంద్రం, రవి, వీరస్వామి, రాము, నరసింహారావు, శివ, ప్రవీణ్, శ్రీను పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్‌కు ఉద్యోగుల శుభాకాంక్షలు



సబ్ కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న శంకర్ రెడ్డి

భద్రాచలం: భద్రాచలం సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన పమెలా సత్పథికి పలువురు అధికారులు, ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం టీఎన్‌జీఓ డివిజన్ అధ్యక్షుడు డెక్కా నర్సింహారావు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఆమెను కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. తన పరిధిలో ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఉద్యోగస్తులు సేవా భావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సెక్రటరీ గగ్గూరి బాలకృష్ణ, పడిగ నర్సింహారావు, జి. శ్రీనివాస్, భూక్యా రామకృష్ణ, లింగమూర్తి, ఆంజనేయులు, రమేష్, ఈశ్వర్, గణేష్, విజయ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా రోటరీ క్లబ్ అధ్యక్షుడు, గాంధీపథం అంతర్జాతీయ అధ్యక్షుడు బూసిరెడ్డి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో సభ్యులు సబ్ కలెక్టర్‌ను కలసి శుభాకాక్షలు తెలిపారు. క్లబ్ ద్వారా చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరించారు. ఎస్‌కె అజీమ్ తదితరులు పాల్గొన్నారు.



వెండితెర



ఎంసీఏ
ఏషియన్ ఉదయభాస్కర్
11.00, 2.00, 6.00, 9.00.

హలో
విజయభాస్కర్
11.00, 2.00, 6.00, 9.00.

అడ్వెంచర్
గోపాలకృష్ణ
11.00, 2.00, 6.00, 9.00.

13న ఉర్సు మహోత్సవం

భద్రాచలంఅర్బన్: చర్ల రోడ్డు రాజుపేట కాలనీలో ఉన్న 'హజరత్ షహెన్ షా సయ్యద్ మహబూబ్ సుభాని దర్బార్ షరీఫ్' దర్గాలో ఈనెల 13వ తేదిన ఉర్సు మహోత్సవం నిర్వహించనున్నట్లు నిర్వహకులు ఎండి.తాజుద్దీన్ బాబా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆరోజు తెల్లవారుజామున గం.3.30 నుంచి రాత్రి 8గంటల వరకు మజారే షరీఫ్‌కు గుసుల్, గంధం, చాదర్ పోషి, సలామ్ ఫాతెహా, అన్నదానం, జెండా నిషాన్, దీపాలంకరణ, ఖురాన్ పఠనం తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆహ్వాన పత్రాలను ట్రైకార్ చైర్మన్ తాటి వెంకటేశ్వరరావు, టీఆర్‌ఎస్ పార్టీ మహిళ విభాగ అధ్యక్షురాలు ఏండీ ముంతాజ్‌కు అందజేసినట్లు తెలిపారు.

వైద్య శిబిరం విజయవంతం

భద్రాచలంటౌన్: పట్టణంలోని మారుతి నర్సింగ్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైందని మారుతి నర్సింగ్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్ ఎల్ కాంతారావు తెలిపారు. కళాశాల, ఎన్ఎస్ఎస్ యూనిట్, అవోపా, లయన్స్‌క్లబ్, వికాసతరంగిణి, మమత జనరల్ ఆస్పత్రి సంయుక్తంగా నిర్వహించిన ఈశిబిరంలో సుమారు 350 మందికి పరీక్షలు చేసి 250 మందికి కంటి అద్దాలు, 60 మందికి శుక్లాలు ఉన్నట్లు గుర్తించారు. ఈ శిబిరాన్ని ఖమ్మం మమత ఆస్పత్రి ప్రొఫెసర్ డాక్టర్ విజయ్‌కుమార్, భద్రాచలం జ్యూడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కేకేవీ బులికృష్ణ ప్రారంభించారు. అనంతరం విజయ్ కుమార్‌ను సత్కరించారు. లయన్ సూర్యనారాయణ, జి.రాజారెడ్డి, సానికొమ్ము బ్రహ్మారెడ్డి, గట్టు వెంకటాచారి, వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ ప్రొగ్రాం కోఆర్డినేటర్ చారుగుళ్ల శ్రీనివాస్, వాసవియన్ రేపాక రామారావు, డాక్టర్ జీవీవీ సుదర్శన్, టి.సిద్ధులు పాల్గొన్నారు.

కొత్తపల్లి పాఠశాలను సందర్శించిన పేనల్ బృందం

పర్ణశాల: కొత్తపల్లి ఉన్నత ఆశ్రమ పాఠశాలను శుక్రవారం జిల్లా సంక్షేమశాఖ ఆధ్వర్యంలో పేనల్ బృందం సందర్శించిచారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల పనితీరు, సీసీఈ పద్ధతులు, విద్యార్థుల ప్రగతి, కరికులమ్ తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. టీం లీడర్ ఎల్.రామారావు, ప్రధానోపాధ్యాయుడు జగపతిరావు, పేనల్ బృందం సభ్యులు, పాల్గొన్నారు.

వైభవంగా ధనుర్మాస వ్రత మహోత్సవం

భద్రాచలంఅర్బన్: పట్టణ సీతారామ్ నగర్ కాలనీలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాస వ్రత మహోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం స్వామి వారు ముత్యపు పందిరిలో 'జగన్మోహిని' అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. సాయంకాల పూజ అనంతరం స్వామి వారి 'తీరువీధి సేవ', భక్తుల కోలాట ప్రదర్శన చేశారు. వేంకటేశ్వర సాయి సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈవేడుకలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రధాన అర్చకులు నారయణచారి తెలిపారు.



జగన్మోహిని అవతారంలోస్వామివారు

దోమతెరల పంపిణీలో గందరగోళం

వైద్య సిబ్బందిని అడ్డగింత

భద్రాచలం: ముదిరాజ్ బజార్ అంగన్‌వాడీ సెంటర్ వద్ద శుక్రవారం వైద్య ఆరోగ్య సిబ్బంది దోమతెరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జాబితాలో పేర్లు లేకపోవటాన్ని సుభాస్ నగర్ కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేసి వైద్య సిబ్బందిని అడ్డుకున్నారు. దీంతో దోమతెరల పంపిణీ కార్యక్రమం గందరగోళంగా మారింది. జాబితాలో పేర్లు ఉన్న వారిని వరుస క్రమంలో పిలువకపోవటంతో అంతా ఒక్కసారిగా గదిలోకి వెళ్లడంతో తోపులాట జరిగింది. వందల సంఖ్యలో ప్రజానీకం రావటంతో వారిని సముదాయించే పరిస్థితి లేకపోవటంతోనే ఈ పరిస్థితి ఏర్పడిందని కాలనీ వాసులు తెలిపారు. ఇదిలా ఉండగా భద్రాచలం పట్టణంలోని కొన్ని కాలనీలకు దోమతెరలను పంపిణీ చేయటకపోవటంపై ఆయా కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముదిరాజ్ బజార్‌ను అనుకుని ఉన్న సుభాస్ నగర్ కాలనీ వాసులకు ఎందుకు తెరలు పంపిణీ చేయలేదని వైద్య శాఖ సిబ్బంది తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హెల్త్ ఎడ్యుకేటర్ రాజ్‌కుమార్, హెచ్ఈవో కృష్ణయ్య అన్నారు.



దోమతెరల కోసం తోపులాట

లారీ యజమానులకు అవగాహన సదస్సు

భద్రాచలంఅర్బన్: పట్టణ లారీ యజమానుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక సంఘ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించినట్లు సంఘం సభ్యులు తెలిపారు. ఈ సదస్సులో తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ, కార్మిక శాఖ యాక్ట్ 1961, 1963 ప్రకారం ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల అమలు తీరుపై చర్చించి పాటించవలసిన జాగ్రత్తలను యజమానులకు వివరించారు. అదేవిధంగా ప్రతి యజమాని తమ వాహనాలను కార్మిక శాఖ వైబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలన్నారు. సదస్సులో భద్రాచల రవాణశాఖ యూనిట్ అధికారి వెంకట పుల్లయ్య, కార్మిక శాఖ సహాయ అధికారి రవి, లారీల యజమానులు, సిబ్బంది పాల్గొన్నారు.

8న పంచాయతీలో రాపత్తు మహోత్సవం

భద్రాచలంఅర్బన్: ముక్కోటి అనంతరం భద్రాచల సీతారామచంద్ర స్వామి వారికి పట్టణంలోని వివిధ ప్రభుత్వ శాఖల వారు రోజుకోక శాఖ చొప్పున స్వామి వారికి రాపత్తు ఉత్సవం నిర్వహించడం ఆనవాతీగా వస్తోంది. ఇందులో భాగంగా ఈనెల 8వ తేదీ సోమవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలోని శ్రీ నృసింహదాసు మండపంలో ప్రధాన ఆలయానికి చెందిన భద్రాద్రి సీతారాముల ఉత్సవ మూర్తులకు నారాయణుని అలంకారంలో ఊరేగింపుగా తీసుకువచ్చి రాపత్తు ఉత్సవం నిర్వహించనున్నట్లు కార్యదర్శి సిహెచ్.శ్రీనివాసరావు, సర్పంచ్ భూక్యా శ్వేత తెలిపారు. సాయంత్రం 5 గంటలకు నిర్వహించే ఉత్సవంలో గ్రామస్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకోవాలని పేర్కొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

చర్ల: వ్యవసాయానికి ఇరవై నాలుగు గంటలు విద్యుత్ సరఫరా చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌ను అభినందిస్తూ మండలంలోని పలు గ్రామాల రైతులు శుక్రవారం ఆయన చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. మండలంలోని జీపీపల్లిలో ఆత్మ కమిటీ చైర్మన్ పోలిన రామచంద్రరరావు, ఆదర్శరైతు కడెం సర్వేశ్వరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక, వీరాపురం, మొగళ్లపల్లి గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ రంగం అభివృద్ధికి కేసీఆర్ సేవలను కొనియాడారు. సీఎంతో పాటు జిల్లా మంత్రి తుమ్మల చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఎంపీపీ గీదా కోదండరామయ్య, జెడ్పీటీసీ సభ్యురాలు తోటమళ్ల హరిత, టీఆర్ఎస్ మండల కార్యదర్శి నక్కిబోయిన శ్రీనివాసయాదవ్, ఎస్సీ సెల్ డివిజన్ నాయకులు తోటమళ్ల వరప్రసాద్, టీఆర్ఎస్ కార్యనిర్వాహక మండల కార్యదర్శి లంకా వెంకట్, నాయకులు ఎస్టీ అబీజ్, ముమ్మనేని అరవింద్, నాగేశ్వరావు పాల్గొన్నారు.



పాలాభిషేకం చేస్తున్న రైతులు

ఆశ్రమ పాఠశాల తనిఖీ

భద్రాచలం: పట్టణంలోని బాలుర ఆశ్రమ పాఠశాలను గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు సీహెచ్ రామ్మూర్తి శుక్రవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెనూ సక్రమంగా అమలు చేయాలని, విద్యార్థులపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని అన్నారు. తరగతుల నిర్వాహణ, భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట ఏటీడీఓ జహీరుద్ధీన్, బి.తారాచంద్, బి.నాగులు తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

పర్ణశాల: మండల కేంద్రంలోని విద్యశాఖ కార్యాలయంలో టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్‌ను ఎంఈవో సున్నం సమ్మయ్య ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి జి.స్వర్ణజ్యోతి, మండలాధ్యక్ష, కార్యదర్శులు రూపావినయ్, సంగం శ్రీనివాసరావు, ప్రసాద్‌మూర్తి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

Zone Guide

రేపు రామయ్యకు రాపత్తు పూర్ణసేవ

భద్రాచలంటౌన్: శ్రీ సీతారామచంద్ర స్వామివారి దేవస్థానంలోని చిత్రకూట మండపంలో ఆదివారం రామయ్యకు రాపత్తు పూర్ణసేవను నిర్వహిస్తున్నట్లు జీయర్ మఠం అధ్యక్షుడు జనార్ధన్ భట్టార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాపత్తు ముగింపు సేవను రాపత్తు పూర్ణసేవగా పిలుస్తారని పేర్కొన్నారు. ఈసేవను శ్రీమత్ ఉభయ వేదాంతాచార్య పీఠంవారి ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ అహోబిల రామానుజ జీయర్ స్వామివారి పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించవలసిందిగా ఆయన కోరారు.

9న అప్రెంటీస్ శిక్షణకు ఇంటర్వ్యూలు

భద్రాచలం: ఐటీడీఏ పరిధిలోని గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువకులకు (ఎస్టీ, ఎస్సీ, బీసీ)లకు అప్రెంటీస్‌లో శిక్షణ కల్పించే నిమిత్తం ఈనెల 9వ తేదీన హైదరాబాద్‌కు చెందిన రెడ్డి ల్యాబ్స్ వారిచే భద్రాచలంలోని కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ప్రాజెక్టు అధికారి రాజీవ్‌గాంధీ హన్మంతు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు శిక్షణ కాలంలో రూ.8 వేలు స్టైఫండ్ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. 18 నుంచి 24 ఏళ్ల మధ్య వయస్సు ఉండి, అప్రెంటీస్ పోర్టల్, ఐటీఐ ఉత్తీర్ణులైన వారు అర్హులన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు అధార్ కార్డు, 2 పాస్ ఫోటోలు, విద్యార్హత, కుల, ఆదాయ, రేషన్ అన్ని రకాల ఒర్జినల్ సర్టిఫికెట్లుతో స్థానిక ఐటీడీఏ కార్యాలయంలోని భవిత సెల్ నందు ఉదయం 10గంటలకు నిర్వహించనున్న ఇంటర్వ్యూలకు హాజరు కావాలని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు. వివరాలకు సెల్ నం:9100026084, 8790616260లకు సంప్రదించాలని సూచించారు.

పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

పర్ణశాల: ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని కోరుతూ ఎమ్మార్‌పీఎస్ వ్యస్థాపక అధ్యక్షుడు మందా కృష్ణ మాదిగ చేస్తున్న దీక్షకు మద్దతుగా మండలంలో శుక్రవారం దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యాక్షుడు కొప్పుల తిరుపతి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి అమోదించాలని డిమాండ్ చేశారు. కొప్పుల మల్లూరు, చెన్నం కృష్ణ, లక్ష్మణ,నాగరాజు, రాము, నర్సింహారావు, వెంకటరమణ, సావిత్రి, కృపకర్, కమలాకర్ పాల్గొన్నారు.

ఎక్సైజ్ సిబ్బంది దాడులు

పర్ణశాల: మండలంలో భద్రాచలం ఎక్సైజ్ సీఐ జయశ్రీ ఆధ్వర్యంలో శుక్రవారం దాడులు నిర్వంహిచి ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని చిన్ననల్లబల్లికి చెందిన వ్యాపారీ పత్తి సత్యానారాయణ పై దాడి చేసి సారా తయారికి వినియోగించే 400 కేజీల పంచదారా, 10 కేజీల బెల్లం, 3 కేజీల పటికా స్వాధీనం చేసుకునట్లు తెలిపారు. అనంతరం పెద్దనల్లబల్లి వద్ద ద్విచక్ర వాహనంపై నాటు సారాను తరలిస్తున్న ఇద్దరి వ్యక్తులను అదుపులోకి తీసుకునట్లు ఆమె తెలిపారు. భద్రాచలం ఎక్సైజ్ ఎస్ఐ ముత్యాలు పాల్గొన్నారు.



నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్‌రూం ఇళ్ల వద్ద ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలు

మణుగూరురూరల్: మణుగూరు మండల కేంద్రంలోని 220కేవీ సబ్ స్టేషన్ వద్ద ప్రభుత్వం నిర్మిస్తున్న డబుల్‌బెడ్‌రూం ఇళ్ల వద్ద హెచ్‌టీ లైన్ విద్యుత్ తీగలు అత్యంత ప్రమాదకరంగా ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వాటిని తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9492959511

న్యూస్‌బాక్స్

జిల్లా వెయిట్ లిఫ్టింగ్ జట్ల ఎంపిక

మణుగూరుటౌన్: ఈ నెల 6, 7 ,8వ తేదీలలో గోదావరిఖనిలో జరిగే సబ్ జూనియర్, జూనియర్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు జిల్లా జట్టులను ఎంపిక చేశారు. ఈ ఎంపికలు శుక్రవారం స్థానిక పీవీ కాలనీలోని భద్రాద్రి స్టేడియంలో జిల్లా అధ్యక్షుడు మోహన్‌రావు అధ్యక్షతన నిర్వహించారు. సబ్ జూనియర్ బాలికల విభాగంలో మణుగూరుకు చెందిన ప్రియాంక, ఎస్‌కే ఆసియాభేగం, దివ్య, యశస్విని, తేజస్విని, ఇల్లెందుకు చెందిన అక్షిత, రోషిణి పాశి, శిరీష ఎంపికయ్యారు. బాలుర విభాగంలో ఇల్లెందుకు చెందిన కార్తిక్, సోహైల్, సన్నీ, చందన్, ఎస్‌కె చాంద్‌పాషా, ఎండీ రఫీ, ఎస్‌కె ఖాద్ బాషా ఎంపికయ్యారు. జూనియర్ బాలికల విభాగంలో మణుగూరుకు చెందిన ప్రియవాణి, దీక్షిత, ప్రవళిక, ఇల్లెందుకు చెందిన శైలజ, సరస్వతి, గంగాభవాని, విద్యారాణి, హారిక, శ్రావణి, స్వర్ణలతో పాటు బాలురు విభాగంలో మణుగూరుకు చెందిన మహేష్, నరేందర్, ప్రవీన్, గణేష్, కొత్తగూడెంకు చెందిన నయిమ్‌ను ఎంపిక చేశారు.

'సీతారామ' నిర్వాసితులకు పరిహారమందించాలి



కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న జెడ్పీటీసీ, భూనిర్వాసిత రైతులు

బూర్గంపాడు: సీతారామ ప్రాజెక్టు కాల్వల కింద భూములు కోల్పోతున్న నిర్వాసిత రైతులందరికీ పరిహారం అందించాలని జెడ్పీటీసీ సభ్యులు బట్టా విజయ్‌గాంధీ శుక్రవారం జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతును కోరారు. భూనిర్వాసిత రైతులతో కలసి ఆయన కలెక్టర్‌ను కలసి తమ సమస్యలను విన్నవించి వినతిపత్రం అందించారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు జెడ్పీటీసీ తెలిపారు. కలెక్టర్‌ను కలసినవారిలో భూనిర్వాసితులు బొర్ర భద్రయ్య, తాటి సూరయ్య,భడిశ మల్లయ్య, తాటి సత్యనారాయణ, తాటి సావిత్రి, కారం జోగమ్మ తదితరులున్నారు.

నిధులెన్ని కావాలో.. నివేదికివ్వండి

- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు
- అంగన్‌వాడీ అధికారులతో సమీక్ష సమావేశం



అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పాయం

మణుగూరు: ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బంగ్లాస్ ఏరియాలోని ఇల్లెందు గెస్ట్ హౌస్‌లో ఐసీడీఎస్ అధికారులతో శుక్రవారం నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. పాయం మాట్లాడుతూ.. మణుగూరు ప్రాజెక్ట్ పరిధిలో 204 అంగన్‌వాడీ కేంద్రాలకుగాను, 113 కేంద్రాలకు సొంత భవనాలు ఉన్నాయన్నారు. ఇందులో 922 మంది గర్భిణులు, 993 మంది బాలింతలు, 6950 మంది పిల్లలున్నారని ఐసీడీఎస్ సీడీపీవో సరస్వతి తెలిపారు. ఇందులో 12 కేంద్రాలు శిథిలావస్థలో ఉన్నట్లు చెప్పారు. బూర్గంపాడు ప్రాజెక్ట్ పరిధిలో 156 కేంద్రాలు ఉండగా 77 కేంద్రాలకు సొంత భవనాలు ఉన్నాయని ప్రాజెక్ట్ సీడీపీఓ డి.సలోమి తెలిపారు. ఈ కేంద్రాలలో 786 మంది గర్భిణులు, 957 మంది బాలింతలు, 5691 మంది పిల్లలు ఉన్నారన్నారు. ఇందులో 14 కేంద్రాలు శిథిలావస్థలో ఉన్నాయన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో మంచినీరు, మరుగుదొడ్లు, కరెంట్ సమస్యలున్నాయని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే ఎమ్మెల్యే.. విద్యుత్ శాఖ ఏఈ రమేష్‌బాబును వీటన్నింటికి విద్యుత్ సమస్యలకు ఎంత ఖర్చు అవుతుందో అంచనా వేయమన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రవిని ప్రతి అంగన్‌వాడీ హెడ్ బోర్ ఏర్పాటుకు అంచనాలు సిద్ధం చేయమన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సూరపాక విజయనిర్మల, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు ధనలక్ష్మి, రాణి, రోహిణి, సక్కుబాయి, అన్నపూర్ణ, సుశీల, రాజేశ్వరి, టీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

మణుగూరుటౌన్: మణుగూరు మండల మున్నూరు కాపు సంఘం 2018 నూతన సంవత్సర క్యాలెండర్‌ను స్థానిక సంఘం కార్యాలయంలో గురువారం రాత్రి మండల కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. సంఘం మండల కమిటీ అధ్యక్షుడు వలసాల వెంకటరామారావు, యువజన సంఘం అధ్యక్షుడు గాండ్ల సురేష్, కుర్రి నాగేశ్వర్‌రావు, పసునూరి ఉప్పలయ్య, ఎడపల్లి వెంకటయ్య, గువ్వా రాంబాబు, గోపిశెట్టి శివయ్య, నారాయణ, మేడా నాగేశ్వర్ రావు, బతుత్ల శ్రీను, జి.కోటేశ్వర్‌రావు, టి.క్రిష్ణ, ఎస్.మార్కండేయ, బండి శ్రీను, జె.చిట్టిబాబు, పి.శేఖర్, కె.సంతోష్‌కుమార్, శ్రీను పాల్గొన్నారు.

శవపంచనామా గది సమీపంలో వాటర్‌ట్యాంకా...?



వాటర్‌ట్యాంకు పనులను పరిశీలిస్తున్న డీఎంఅండ్‌హెచ్‌ఓ

బూర్గంపాడు: మిషన్ భగీరథలో భాగం స్థానిక సివిల్ ఆస్పత్రి ఆవరణలో చేపట్టిన వాటర్‌ట్యాంకు నిర్మాణం వివాదస్పదమయింది. సివిల్ ఆస్పత్రిలోని శవపంచనామా గది సమీపంలో వాటర్‌ట్యాంకు ఎలా నిర్మిస్తారని స్థానికులు జిల్లా వైద్యారోగ్యశాఖకు ఫిర్యాదు చేశారు. దీంతో డీఎంఅండ్‌హెచ్‌ఓ దయానందస్వామి శుక్రవారం సివిల్ ఆస్పత్రిలో వాటర్‌ట్యాంక్ నిర్మాణాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా స్థానికులు తమ అభ్యంతరాలను వ్యక్తం చేశారు. దయానందస్వామి స్పందిస్తూ ఈ విషయం ఇప్పటివరకు తమకు తెలియదన్నారు. విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్నారు.

టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

మణుగూరురూరల్: మణుగూరు మండల టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్‌ను శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో మండల విద్యాశాఖ అధికారి డి.శ్రీనివాస్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో హెచ్ఎం పటేల్ లక్ష్మీనారాయణ, యూటీఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు కారం సీతరామయ్య, తేజావత్ వెకన్న, గుగ్గులోత్ పూల్‌సింగ్, జగదీశ్వర్‌రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, రాంబాబు, సుధారాణి, పార్వతి, కిషోరి, భాదియా, రాజ్‌కుమార్, పద్మ, బాస్కర్, విజయలక్ష్మి పాల్గొన్నారు.

కేవీపీఎస్ ఆధ్వర్యంలో...



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

మణుగూరురూరల్: కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్)2018 క్యాలెండర్‌ను శుక్రవారం సింగరేణి ఏరియా ఆస్పత్రి వైద్యులు రాజారమేష్, డాక్టర్ ఘంటయ్య ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీమాస్ మండల కన్వీనర్ బండి రాజేష్, కేవీపీఎస్ జిల్లా నాయకుడు కొడిశాల రాములు, కన్నెకంటి మధార్‌లు పాల్గొన్నారు.


'గౌతమీ స్ఫూర్తి' ఆర్థికసాయం



రాముకు ఆర్థికసాయం అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

అశ్వాపురం: తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చింతిర్యాల కాలనీకి చెందిన చిన్నారి దార రక్షిత(9) వైద్య ఖర్చులకు భారజల కర్మాగార గౌతమీ స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో.. శుక్రవారం రూ.2500 ఆర్థికసాయం చిన్నారి తండ్రి రాముకు అందజేశారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ చిన్నారికి ప్రతి ల రూ.2500 అందజేస్తున్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కే.సోమయ్య, బీజేవీ.సదానంద్, బాలసుబ్రహ్మణ్యం, ఆర్.వెంకటేశ్వర్లు, పీఎన్‌వీకే.రావు తదితరులు పాల్గొన్నారు.

మన పినపాక
సాక్షి భద్రాద్రి కొత్తగూడెం
శనివారం | జనవరి | 6 | 2018



వెండితెర



MCA మిడిల్‌క్లాస్ అబ్బాయి: సీతారామ చిత్ర మందిర్, (బండారుగూడెం)
ఒక్కక్షణం : సత్యభాస్కర పిక్చర్ ప్యాలెస్, హలో: శివం(సారపాక) బూర్గంపాడు,

నేడు 'మిషన్' పనుల పరిశీలన

అశ్వాపురం: కుమ్మరిగూడెంలో ప్రభుత్వం నిర్మిస్తున్న మిషన్ భగీరథ ఇంటెక్‌వెల్, మిట్టగూడెం రథంగుట్ట వద్ద వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంటు, రిజర్వాయర్ల పనులను నేడు సీఎంఓ సెక్రటరీ స్మితా సబర్వాల్, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి సందర్శించనున్నారు. శనివారం ఉదయం 8 గంటలకు వారు హెలీకాప్టర్ ద్వారా మణుగూరు చేరుకొని రోడ్డు మార్గంలో కుమ్మరిగూడెం చేరుకొని ఇంటెక్‌వెల్ పరిశీలిస్తారు. మిట్టగూడెం రథంగుట్ట వద్ద జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. డీఈ ఏసుబాబు ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు.

లైన్‌యంగ్ యూత్ వితరణ

మణుగూరురూరల్: మణుగూరు మండల లైన్ యంగ్ యూత్ 5వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం శేషగిరినగర్ ప్రభుత్వ పాఠశాలలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులకు మధ్యాహ్నం భోజనాలు ఏర్పాటు చేశారు. పాఠశాలకు బీరువాను వితరణగా అందజేశారు. ఈసందర్భంగా మండల విద్యాశాఖ అధికారి డోలి శ్రీనివాసరావు లైన్ యంగ్‌యూత్ చేస్తున్న సేవలను కొనియాడారు. హెచ్‌ఎం గోపీ, లక్ష్మణ్, యూత్ సభ్యులు దేవీలాల్, రమేష్, హరి, తారాప్రసాద్, పెద్దిరాజు, ప్రతాప్, మహేష్, రాజేష్, పవన్, సురేష్, రవిందర్, మోతిలాల్ పాల్గొన్నారు.

బ్రాహ్మణ సమాఖ్య వితరణ



ఆర్థికసాయం అందజేస్తున్న దృశ్యం

మణుగూరు: రోడ్డు ప్రమాదంలో పాదం కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న... కాలనీకి చెందిన శ్రీ రంగనాథ్, వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పూజారిగా విధులు నిర్వహిస్తూ తన సోదరిని కోల్పోయిన దామోదరాచారికి... మణుగూరు బ్రాహ్మణ సమాఖ్య తరపున ఒక్కొక్కరికి రూ.5వేలను సమాఖ్య తరపున శుక్రవారం వితరణగా అందజేశారు. భీముడు, జేవీఎస్ చంద్రశేఖర్, చకిలం సత్యనారాయణ, వి.రామారావు, వెంకటరమణ, ఫణితేజ, రవిచంద్ర పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత

మణుగూరు: ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును ఎమ్మెల్యే పాయం వెంటేశ్వర్లు శుక్రవారం సమితి సింగారంలోని బాధితురాలి స్వగృహంలో చెక్కును అందజేశారు. బూర్గంపాడుకు చెందిన సీహెచ్ కళావతి సహాయ నిధికి ఎమ్మెల్యే ద్వారా దరఖాస్తు చేసుకోగా రూ.60వేలు మంజూరు అయ్యాయి. మార్కెట్ కమిటీ చైర్మన్ సూరపాక విజయనిర్మల టీఆర్‌ఎస్ మండల నాయకులు తిరుమలేష్, సత్తిబాబు, బర్ల సురేష్, గాండ్ల సురేష్ తదితరులున్నారు.

గంగిరెద్దుల సందడి



నాగినేనిప్రోలులో గంగిరెద్దుల సందడి

బూర్గంపాడు:

ధనుర్మాసం ప్రారంభమైంది. పల్లెలు సంక్రాంతి సంబరాలకు సన్నద్ధమవుతున్నాయి. ఈ తరుణంలో గంగిరెద్దులు గ్రామాలలో సందడి చేస్తున్నాయి. నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో గంగిరెద్దులవాళ్లు ఇంటింటికీ తిరుగుతు గంగిరెద్దు ఆటలతో అందరినీ అలరిస్తున్నారు. గంగిరెద్దుల ఆటలతో చిన్నారులు సంబరపడిపోతున్నారు.

పీహెచ్‌సీనికి 'కాయకల్ప'

అశ్వాపురం: మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కాయకల్ప బృందం శుక్రవారం సందర్శించింది. బృందం సభ్యుడు, భద్రాచలం ఏరియా ఆస్పత్రి సూపరింటెంటెండ్ డాక్టర్ ఎంపీ.కోటిరెడ్డి ఆధ్వర్యంలో పీహెచ్‌సీని పరిశీలించారు. ఆస్పత్రిలోని సౌకర్యాలు, పరిశుభ్రతపై సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో కాయకల్ప అవార్డుకు ఎంపికైన పీహెచ్‌సీకి రూ.2 లక్షలు, మిగిలిన పీహెచ్‌సీలకు రూ.50వేల నగదు అందజేయనున్నారు. కాయకల్ప బృందం జిల్లాలోని 27 పీహెచ్‌సీలను పరిశీలించి నివేదికను హైదరాబాద్ పంపించనున్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌ఓ కే.దయానందస్వామి, క్వాలిటీ కంట్రోల్ మేనేజర్ శృతి, వైద్యాధికారులు బీ.వీరబాబు, చైతన్య, సిబ్బంది పాల్గొన్నారు.



అశ్వాపురం పీహెచ్‌సీలో మొక్కలను పరిశీలిస్తున్న కాయకల్ప బృందం

మందకృష్ణ అరెస్ట్‌కు నిరసనగా దీక్ష

మణుగూరురూరల్: ఈనెల 3న మందకృష్ణ మాదిగను అక్రమంగా అరెస్ట్ చేసి జైలుకు పంపడాన్ని నిరసిస్తూ శుక్రవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తహసీల్ ఎదుట రిలే నిరాహర దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సంఘం నాయకుడు బోయిళ్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ప్రభుత్వ నిరంకుశ విధానాన్ని ప్రతిఒక్కరు వ్యతిరేకించాలన్నారు. దీక్షకు పలువురు సంఘీభావం తెలిపారు. జనగం కుమారస్వామి, కాంగ్రెస్ నాయకులు ఈరెల్లి సత్యనారాయణ, యాదగిరిగౌడ్, తుడుందెబ్బ నాయకులు, సీపీఐ, సీపీఎం, సీఐటీయూ, బీసీ సంఘాల నేతలు ఉన్నా. దీక్షల్లో పి.రాములు, దేపాక నర్సయ్య, కొమ్ముహుస్సేన్, వెంకటేశ్వర్లు, కొండయ్య, గద్దల సాయిబు, వెంకటేష్ పాల్గొన్నారు.

'సహకార' సేవలు సద్వినియోగం చేసుకోవాలి

అశ్వాపురం: నెల్లిపాక సహకార సంఘం సేవలను... రైతులు సద్వినియోగం చేసుకోవాలని నెల్లిపాక పీఏసీఎస్ అధ్యక్షుడు మర్రి మల్లారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని డీసీసీబీ బ్రాంచ్‌లో సంఘం పరిధిలోని 56 మంది రైతులకు రూ.15 లక్షల యాసంగి వ్యవసాయ రుణాలను శుక్రవారం పంపిణీ చేశారు. ఆయన మాట్లాడారు. రైతుల సౌకర్యార్థం సంఘం ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. సంఘం సీఈఓ శివకుమార్, డైరెక్టర్లు కోడి అమరేందర్, కమటం సురేష్ పాల్గొన్నారు.

లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి



వినతిపత్రం అందజేస్తున్న ఏటీఎఫ్ నేతలు

మణుగూరురూరల్: లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని కోరుతూ ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్(ఏటీఎఫ్) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం తహసీల్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తుడుందెబ్బ రాష్ట్ర నా యకుడు కృష్ణ, ఏటీఎఫ్ జిల్లా కార్యదర్శి సీహెచ్ రమేష్‌బాబు మాట్లాడు తూ... చట్టబద్ధత లేని 149 జీఓ ద్వారా ఎస్టీ జాబితాలో చేరిన లంబాడీలను వెంటనే ఎస్టీ జాబితా నుంచి తొలగించాలన్నారు. ఆదివాసీల మలిదశ ఉద్యమం జోడే ఘాట్ సాక్షిగా అదిలాబాద్‌లో ప్రారంభమైందన్నారు. ఆదివాసీలు ఐక్యంగా ఉండి పోరాటాన్ని కొనసాగించాలన్నారు. అనంతరం తహసీల్ సిబ్బంది గోపికి వినతిపత్రం అందజేశారు. ఏటీఎఫ్ నాయకులు బాలరాజు, బ్రహ్మం, గణేష్‌బాబు, రాంబాబు, అబ్బయ్య, కవిత పాల్గొన్నారు.

అశ్వాపురం: లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని, ఎస్టీ గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్త కార్యక్రమంలో భాగంగా ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్(ఏటీఎఫ్) ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్ యూడీసీ రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. నాయకులు మాట్లాడుతూ... లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించేవరకు ఆందోళనలు, పోరాటాలు ఉధృతం చేస్తామన్నారు. ప్రభుత్వం ఆదివాసీ ఉద్యమాన్ని 144 సెక్షన్, నిర్బంధాలతో ఉద్యమాన్ని అణిచివేయాలని చూస్తే ఊరుకోబోమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర నాయకుడు కే.కృష్ణ, ఏటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కుర్సం అంజయ్య, కార్యదర్శులు చాప రమేష్‌బాబు, పూనెం బాలరాజు పాల్గొన్నారు.

సమాచారం

10న జాతరకు వేలంపాట

మణుగూరుటౌన్/రూరల్: సమితి సింగారం పంచాయతీలోని తోగ్గూడెం గ్రామంలో మినీ మేడారంగా ప్రసిద్ధి చెందిన సమ్మక్క–సారలమ్మ దేవస్థానం నందు జాతర సమయంలో షాపులకు వేలంపాటను ఈనెల 10న నిర్వహిస్తున్నట్లు దేవాలయం పూజారమ్మ పర్శిక రాజమ్మ తెలిపారు. కొబ్బరి కాయలు, తలనీలాలు, కొబ్బరి చిప్పలు, బెల్లంలతో పాటు మిగతా షాపులకు వేలంపాటలు నిర్వహిస్తామని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు 9701160043, 7095257929, 9553919627, 8985298180 నెంబర్లలో సంప్రదించాలన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సమక్షంలో ఆలయ కమిటీ చైర్మన్‌గా వూకె వీరయ్య, కోశాధికారిగా పి.పుల్లారావు, వైస్ చైర్మన్‌గా బొగ్గం రాజు, కమిటీ మెంబర్లుగా వీరభద్రం, కొమరం పైదులు, సచ్చు వెంకటేశ్వర్లు, బోడిక నరేష్, బాణాల నరసింహాచారి, మడకం శ్రీను, అడపాల సత్యవతి, కొమరంలను ఎన్నుకున్నట్లు తెలిపారు.

కొబ్బరికాయలు, లడ్డు వేలం పాట

మణుగూరుటౌన్: ఫిబ్రవరి 13, 14వ తేదీలలో మహాశివరాత్రి పురస్కరించుకొని శ్రీ నీలకంఠేశ్వర స్వామి దేవస్థానంలో ఈ నెల 11 న కొబ్బరికాయలు, లడ్డు అమ్ముకొనుటకు వేలంపాట నిర్వహిస్తున్నట్లు దేవపస్థానం ఈఓ తిరుపతిరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగినవారు పాల్గొనవచ్చని కోరారు.

రేపు ముగ్గుల పోటీలు

మణుగూరుటౌన్: వాసవీ క్లబ్, వాసవీ వనితా క్లబ్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం గుట్టమల్లారంలోని గౌతమ్ పాఠశాలలో ఉదయం 10.30కు ముగ్గుల పోటీలు నిర్వహించనున్నారు. ఎవరికివారే రంగులను తెచ్చుకోవాలి. 9542178249, 9848042865 నంబర్లలో సంప్రదించవలసిందిగా వాసవీ క్లబ్ అధ్యక్షుడు నర్సింహారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

10 నుంచి క్రికెట్ టోర్నీ

బూర్గంపాడు: ఈ నెల 10వ తేదీ నుంచి స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో యూసుఫ్ మెమోరియల్ 10వ జిల్లాస్థాయి క్రికెట్ టోర్నీని నిర్వహించనున్నట్లు నిర్వహక కమిటి ప్రతినిధులు తెలిపారు. శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో.. విజేత జట్టుకు రూ .20వేల నగదు బహుమతి, ట్రోఫీ, రన్నర్ జట్టుకు రూ.10వేల నగదు బహుమతి, ట్రోఫీని అందించనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగినవారు 8వ తేదీ లోపు నిర్వాహక కమిటీ వద్ద ఎంట్రీ ఫీజు చెల్లించి పేర్లు నమోదు చేయించుకోవాలని కోరారు.

ప్రమోషన్ల కాపీల అందజేత

మణుగూరుటౌన్: రాష్ట్ర ప్రభుత్వం బదిలీ వర్కర్లను జనరల్ మజ్దూర్‌లుగా ఇటీవల కాలంలో పదోన్నతి కల్పించింది.

శుక్రవారం మణుగూరు సింగరేణి ఏరియా పరిధిలోని కొండాపురం భూగర్భ గని ఆవరణలో పదోన్నతి పొందిన కార్మికులకు గని ఏజెంట్ లలిత్‌కుమార్ పదోన్నతి కాపీలను కార్మికులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. అభివృద్ధి పథంలో గని నిర్వహణకు అనుసరించాల్సిన విధి విధానాలను వివరించారు.

హలో సాక్షి..

ఇల్లెందు	9705348031
ఇల్లెందు అర్బన్	9848914357
ఇల్లెందు రూరల్	9848834400
టేకులపల్లి	9849246913
కామేపల్లి	9705444250

సాక్షి భద్రాద్రి కొత్తగూడెం
శనివారం | జనవరి | 6 | 2018
మన ఇల్లెందు



పద్మకు నివాళి



మృతదేహం వద్ద గడిపల్లి కవిత, చంద్ర అరుణ

ఇల్లెందు: భర్త ఘాతుకానికి బలైన బండారు పద్మ మృతదేహాన్ని స్థానిక కాకతీయ నగర్‌లోని ఆమె ఇంటిలో శుక్రవారం జడ్పీ చైర్‌పర్సన్ గడిపల్లి కవిత, ఎమ్మెల్యే కోరం కనకయ్య, జెడ్పీటీసీ సభ్యురాలు చంద్ర అరుణ సందర్శించారు, నివాళులర్పించారు. కుటుంబీకుల నుంచి వివరాలు తెలుసుకున్నారు.

ఇల్లెందుఅర్బన్: పద్మను చంపిన ఆమె భర్త బండారు ప్రభాకర్‌ను కఠినంగా శిక్షించాలని జెడ్పీటీసీ సభ్యురాలు, పీఓడబ్ల్యూ రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ ప్రభుత్వాన్ని కోరారు.



మృతదేహం వద్ద ఎమ్మెల్యే కోరం

న్యూస్‌బాక్స్

ఏటీఏ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంఈఓ పిల్లి శ్రీనివాసరావు తదితరులు

ఇల్లెందుఅర్బన్: ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్(ఏటీఏ) ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం ఇల్లెందులో ఎంఈఓ పిల్లి శ్రీనివాసరావు ఆవిష్కరించారు. అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి వూకె నాగులస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి పూనెం సారయ్య, నాయకులు తాటి వెంకటేశ్వర్లు, అరెం లక్ష్మీనారాయణ, మోకాల ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూలో చేరిక



సీఐటీయూలో చేరిన ట్రాక్టర్ ఓనర్స్, డ్రైవర్స్‌తో నాయకులు

ఇల్లెందు: ఇల్లెందులోని ట్రాక్టర్ డ్రైవర్లు, ఓనర్లు సీఐటీయూలో చేరారు. శుక్రవారం సీఐటీయూ కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ సమక్షంలో సీఐటీయూ సభ్యత్వం పుచ్చుకున్నారు. నాయకులు మెలుగు శ్రీనివాస్, అర్జున్‌రావు, బక్కయ్య, శ్రీదర్, కృష్ణ, డి.యాకయ్య, నబీ, కిరణ్, వజ్జా సురేష్, సర్వయ్య పాల్గొన్నారు. మండల కమిటీని సమావేశం ఎన్నుకుంది. అధ్యక్షుడిగా సాపాటి రాజు, కార్యదర్శిగా ఉస్మాన్, కార్యదర్శివర్గ సభ్యులుగా రవి, వెంకన్న తదితరులు ఎన్నికయ్యారు.

కొత్త కాలనీ సమస్యలు పరిష్కరించాలి

ఇల్లెందు: జేకే ఓసీ విస్తరణ నిర్వాసితుల కోసం నిర్మించిన కొత్త కాలనీలోని సమస్యలను పరిష్కరించాలని వైఎస్‌ఆర్‌సీపీ పట్టణ అధ్యక్షుడు కాళీచరణ్ అశోక్ డిమాండ్ చేశారు. ఇల్లెందులోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం పట్టణ కమిటీ సమావేశంలో మాట్లాడుతూ.. కాలనీలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉందని, దోమల బెడద ఎక్కువైందని, జ్వరాలు వస్తున్నాయని, విద్యుత్ అంతరాయం పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. వీటిని పరిష్కరించాలని సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. నాయకులు ఈసం వెంకటరమణ, రమేష్, నగారపు రాములు తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణ విద్యాలయం సీజ్

ఇల్లెందుఅర్బన్: పట్టణంలోని కోర్టు ఏరియాలోగల ప్రభుత్వ గుర్తింపు లేని శ్రీ రామకృష్ణ విద్యాలయాన్ని సీజ్ చేయాలని ఇల్లెందు ఎంఈఓ పిల్లి శ్రీనివాసరావును డీఈఓ వాసంతి ఆదేశించారు. డీఈఓ ఆదేశాలతో ఆ పాఠశాలను శుక్రవారం ఎంఈఓ తనిఖీ చేశారు. విద్యార్థుల వివరాలను అక్కడి సిబ్బంది నుంచి తెలుసుకున్నారు. పాఠశాలను మూసివేయాలంటూ ఉత్తర్వులను ఆ పాఠశాల యాజమాన్యానికి అందించారు. ''ఈ పాఠశాల విద్యార్థులకు ఎదురయ్యే ఎలాంటి ఇబ్బందులకు విద్యాశాఖ బాధ్యత వహించదు'' అని స్పష్టం చేశారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు.



పాఠశాల సిబ్బందికి ఉత్తర్వు అందిస్తున్న ఎంఈఓ శ్రీనివాసరావు

బైపాస్ నిర్మించాలని వినతిపత్రం



ఎమ్మెల్యేకు వినతిపత్రమిస్తున్న ఇళ్ల యజమానులు

టేకులపల్లి: టేకులపల్లి మీదుగా భద్రాచలం వరకు జాతీయ రహదారి నిర్మించనున్న నేపథ్యంలో 75 అడుగులు రోడ్డు వెడల్పు చేస్తే తాము విపరీతంగా నష్టపోతామని ఆ దారి వెంటనున్న ఇళ్ల యజమానులు శుక్రవారం ఇక్కడ ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్యతో చెప్పారు. ఆయనకు వినతిపత్రం ఇచ్చారు. రోడ్డు వెడల్పుతో తమకు కలిగే ఇబ్బందులను, నష్టాన్ని వివరించారు. రోడ్డు వెడల్పులో ఎవరికీ నష్టం వాటిల్లకుండా బైపాస్ నిర్మించేందు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని, విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

ఈ ప్లాంట్ ప్రారంభమెన్నడో...!

ఇల్లెందుఅర్బన్: మండలంలోని రాఘబోయినగూడెం పంచాయతీ మొట్లగూడెం గ్రామస్తులకు మినరల్ వాటర్ తక్కువగా ధరకు అందించేందుకు లక్ష్యంగా ఏర్పాటు చేసిన వాటర్‌ప్లాంట్ గ్రామ పంచాయతీ అధికారుల నిర్లక్ష్యంతో రెండేళ్లుగా నిరుపయోగంగా ఉంటుంది.ఇప్పటికైనా అధికారులు స్పందించి రానున్న వేసవి కాలం దృష్ట్యా వాటర్‌ప్లాంట్‌ను వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. దీనిపై ఆర్‌డబ్ల్యూఎస్ వర్క్ ఇన్‌స్పెక్టర్‌ను 'సాక్షి' వివరణ కోరింది. ''ప్లాంట్ నిర్మాణం పనులు పూర్తయ్యాయి. కాకపోతే ప్లాంట్ బోర్ కొనసాగింపు విషయమై గ్రామ పెద్దలతో చర్చించాల్సి ఉండటం వల్ల ప్లాంట్ ప్రారంభం జాప్యం జరిగింది. త్వరలో ప్రారంభించేందుకు చర్యలు చేపడుతాం'' అని చెప్పారు.



నిరుపయోగంగా మారిన వాటర్ ప్లాంట్

కార్మికులకు మెరుగైన వైద్య సేవలందించాలి

ఇల్లెందుఅర్బన్: 21 ఇన్‌క్లైన్ భూగర్భగని కొనసాగేంత వరకు ఇల్లెందు ఏరియా వైద్యశాల ద్వారా కార్మికులకు మెరుగైన వైద్యసేవలందించాలని ఐఎన్‌టీయూసీ కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు కొండూరి చిన్న యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన ఏరియా వైద్యశాల వద్ద విలేకరులతో మాట్లాడుతూ.. గనిని మూసివేయక ముందే ఏరియా వైద్యశాలను ఎత్తివేయాలని యాజమాన్యం కుట్రలకు పాల్పడుతున్నదని ఆరోపించారు. వైద్యశాల ఎత్తివేత ప్రయత్నాల్లో భాగంలోనే డాక్టర్లకు కాల్ డ్యూటీలు, వంట గది మూసివేత, ఇతరత్రా మార్పులు చేసినట్టు చెప్పారు. వైద్యశాలను ఎత్తివేస్తే సహించేది లేదని, పెద్దఎత్తున ఆందోళనకు దిగుతామని యాజమాన్యాన్ని ఆయన హెచ్చరించారు.

పాఠశాలను సందర్శించిన ఎంపీడీఓ

ఇల్లెందుఅర్బన్: మండల పరిధిలోని లలితాపురం ప్రాథమిక పాఠశాలను శుక్రవారం ఎంపీడీఓ జాఫర్ ఖాన్ ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలల్లోని వసతులను పరిశీలించారు. పాఠశాలల్లోని వసతుల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అదనపు గది నిర్మాణం కోసం ఉపాధ్యాయులు కోరారు. త్వరలో అదనపు గది నిర్మాణంకోసం కృషి చేస్తానని ఎంపీడీఓ హామీ ఇచ్చారు. బాగా చదవాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులను కోరారు.



మన ఇల్లెందు
సాక్షి భద్రాద్రి కొత్తగూడెం
శనివారం | జనవరి | 6 | 2018

వెండితెర



తెలుగు

హలో: శ్రీ సీతారామ 70 ఎంఎం ఏ/సీ (9059602828), 11.00, 2.00, 6.00, 9.00.

ఎంసీఏ: కళాంజలి 70 ఎంఎం ఏ/సీ (ఇల్లెందు 98850 61620), 11.00, 2.00, 6.00, 9.00.

2 కంట్రీస్: లలిత్ కళామందిర్ 70 ఎంఎం (ఇల్లెందు 98850 61620), 11.00, 2.00, 6.00. 9.00.

రోడ్డుపై అడ్డంగా...

ఇల్లెందుఅర్బన్: పట్టణంలోని కరెంట్ ఆఫీస్ ఏరియాలోని ప్రధాన రహదారిపైగల విద్యుత్ స్తంభం ప్రమాదభరితంగా మారింది. ఈ రహదారి వెంట నిత్యం వంద వాహనాలు ప్రయాణిస్తుంటాయి. వాహన చోదకులు అజాగ్రత్తగా నడిపితే పెను ప్రమాదం జరిగే పరిస్థితి ఉంది. ఎలాంటి ప్రమాదం జరగక ముందే స్తంభం తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.



అమ్మో.. ఆంబజార్





ఆంబజార్‌లో భగీరథ పైపులైన్ పనుల దృశ్యాలు

ఇల్లెందు: ఇల్లెందు ఆంబజార్‌లో వ్యాపారులు హైరానాకు గురవుతున్నారు. పట్టణంలోని ఆంబజార్ వ్యాపార కూడలి గోతుల మయంగా మారింది. గత 20 రోజులుగా మిషన్ భగీరథ పైపులైన్ పనుల త్రవ్వకం సాగుతోంది. దీంతో ఇల్లెందు ఆంబజార్ బొందలగడ్డగా మారింది. 20 రోజులగా వ్యారాలు సాగటం లేదని, షాపుల్లోకి దుమ్మూ, దూళీ వచ్చి చేరుతోందని వ్యాపారులు హైరానాకు గురవుతున్నారు. గత నెల రోజులుగా పట్టణంలోని కరెంటాపీఎస్ నుంచి జగదాంబా సెంటర్ వరకు సాగిన పైపులైన్ పనులు ప్రధాన మార్గం గుండా వెళ్లకుండా ఆంబజార్ మీదుగా తీసుకెలుతుండటంతో ఇక్కడి వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆంబజార్ మీదుగా సాగుతున్న పనులు రోజుకి 100 మీటర్ల దూరం కూడా వెళ్లటం లేదు. దీంతో రోడ్డంతా మిషన్లు, పైపులతో నిండిపోవటంతో మోటార్లు బైక్‌లు, ఆటోలు, ఇతర వాహనాలు వచ్చే పరిస్థితి లేకుండా పోయింది. 20 రోజులుగా వ్యాపారం సాగకపోవటం వల్ల తమ జీవనం ఎలా సాగేదంటూ వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం ఆంబజార్ వ్యాపారులంతా మిషన్ వద్దకు చేరుకుని త్రవ్విన చోట పైపులు వేసి పూడ్చి వేయాలని, దుమ్మూ, దూళీ లేవకుండా నీటితో స్ప్రేయింగ్ చేయించాలని వారు కోరారు. 20 రోజులుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆంబజార్ వైపు కనీసం ఒక్క ప్రజాప్రతినిధి కూడా కన్నెత్తి చూడటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంబజార్ బజార్‌ల గుండా పైపులైన్ పనుల వల్ల వ్యాపారులు షాపులు బంద్ చేసుకోవాల్సి వచ్చింది. గత 20 రోజులుగా పైపులైన్ పనులు సాగుతున్న వైపు షాపులన్నీ మూతపడి వ్యాపారులు దిగాలు పడుతున్నారు. అంతేకాదు రోడ్డంతా గోతుల మయంగా మారింది. రోజుకు 100 నుంచి 200 మీటర్ల దూరం మాత్రమే పైపులైన్ పనులు సాగుతుండటంతో ఒకే వీధిలో పది రోజుల కాలం పడుతుందని, తమ వ్యాపారాలు ఏమయిపోతాయని వ్యాపారులు ప్రశ్నిస్తున్నారు.

ప్రమాదభరితంగా మిషన్ భగీరథ పైపులు

టేకులపల్లి: మిషన్ భగీరథ పనులు , సంబంధిత శాఖ అధికారులు నిర్లక్ష్యం విద్యార్థులకు శాపంగా మారుతోంది. మిషన్ భగీరథ కోసం తవ్వకాలు జరపడం, సకాలంలో పూడ్చకపోవడంతో ఇప్పటికే అనేక మంది అదుపు తప్పి పడి గాయాలపాలైన సంఘటనలు తరుచూ జరుగుతూనే ఉన్నాయి. మండల కేంద్రంలోని రామాలయం వద్ద గల ఓ ప్రవేట్ పాఠశాల వద్ద తవ్వకాలు జరిపారు. పైపులను వేయకుండా పాఠశాలకు అడ్డంగా వేసి ఉంచారు. దీంతో చిన్నారులు పాఠశాలలోకి వెళ్లేందుకు, పాఠశాల నుంచి బయటకు వెళ్ళేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొందరు పిల్లలు కింద కూడా పడిన సంఘటనలు జరిగాయి. స్థానికులు ఎన్ని పర్యాయాలు చెప్పినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు.



మోటార్ కార్మికుల వేతనాలు పెంచాలి

ఇల్లెందుఅర్బన్: మండలలోని ముకుందాపురం గ్రామంలోగల మోటార్ కార్మికులకు వెంటనే వేతనాలు పెంచాలని యాజమాన్యాలను ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు డి.ప్రసాద్, ప్రధాన కార్యదర్శి తోడేటి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యహరిస్తే ఆందోళన తప్పదని హెచ్చరించారు. శుక్రవారం ముకుందాపురం క్యాంప్ సెంటర్‌లో మోటార్ కార్మికుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. లారీల డ్రైవర్లు, క్లీనర్లకు వేతనాలు చాలడం లేదని, వారి జీవనం దుర్భరంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. వేతనాలు పెంచాలని నెల కిందటే నోటీసులు ఇచ్చినప్పటికీ స్పందన లేదని విమర్శించారు. వేతనాల పెంపుపై యాజమాన్యాలు ఇప్పటికైనా చర్చలకు రాకపోతే సమ్మె తప్పదన్నారు. సమావేశంలో నాయకులు పాయం వెంకన్న, సారంగపాణి, యాకుబ్, ఏపె వెంకన్న, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ ఉత్తీర్ణత సాధించాలి

ఇల్లెందుఅర్బన్: ఈ ఏడాది పదవ తరగతి పరీక్షల్లో సంపూర్ణ ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులంతా సమష్టిగా కృషి చేయాలని ఎంపీడీఓ జాఫర్‌ఖాన్ కోరారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయం సమావేశం మందిరంలో ప్రభుత్వ పాఠశాలల హెచ్ఎంలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రైవేటుకు ధీటుగా విద్యాబోధన చేసే సత్తా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు ఉందన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు కావాల్సిన మౌలిక వసతుల కల్పన కోసం తాము కృషి చేస్తామన్నారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలన్నారు. ఎంఈఓ పిల్లిశ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు చేయాలి

కామేపల్లి: సీపీఎస్ రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానం కొనసాగించాలని సీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాయల కరుణాకర్ డిమాండ్ చేశారు.

Zone Guide

12 నుంచి క్రికెట్ టోర్నీ

టేకులపల్లి: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని టేకులపల్లి మండలం రేగుల తండా యూత్ ఆధ్వర్యంలో ఈనెల 12, 13, 14, 15, 16 తేదీలలో మండల కేంద్రంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం వివరాలు వెల్లడించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎదురుగా ఉన్న గ్రౌండ్‌లో టోర్నమెంట్ ఉంటుందన్నారు. ఎంట్రీ ఫీజు వెయ్యి రూపాయలు చెల్లించి జట్టు పేరు నమోదు చేసుకోవాలన్నారు. విజేతలకు ప్రథమ రూ.16వేలు, ట్రోఫీ, ద్వితీయ రూ.10వేలు, ట్రోఫీ అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. 20 జట్లను తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. 12 న ప్రారంభోత్సవం రోజున జట్టు సభ్యులు పాల్గొని టీషర్టు, బ్యాట్‌ను పొందాలని, లేని యెడల రద్దు చేస్తామని తెలిపారు. ప్రతి జట్టు సభ్యులు తమ ఆధార్ కార్డు వెంట తెచ్చుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 9701248583, 9908000707 నెంబర్లకు ఫోన్ చేసి తెలుసుకోవాలని కోరారు.

సీపీఎం జిల్లా కమిటీలోకి రేపాకుల శ్రీనివాస్

టేకులపల్లి: సీపీఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీలోకి టేకులపల్లి మండలం నుంచి ప్రాతినిధ్యం లభించింది. ఈనెల 2,3,4 తేదీలలో భద్రాచలంలో జరిగిన ఆ పార్టీ జిల్లా మహాసభలో టేకులపల్లి మండల సీపీఎం కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్‌ను జిల్లా కమిటీ సభ్యుడిగా ఎన్నుకున్నారు. 2000 సంవత్సరం నుంచి 2005 వరకు ఎస్ఎఫ్ఐ ఇల్లెందు డివిజన్ కార్యదర్శిగా, 2006లో డీవైఎఫ్ఐ ఖమ్మం జిల్లా సభ్యుడిగా , 2007 నుంచి నేటి వరకు గత పది సంవత్సరాలుగా టేకులపల్లి మండల పార్టీ కార్యదర్శిగా ఆయన ఉన్నారు.

రోడ్డు విస్తరణతో ఆందోళన

టేకులపల్లి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడా పారిశ్రామిక వేత్తలకు , కార్పోరేట్ సంస్థలకు లాభాలను ఆర్జించే విధంగా చట్టాలను మార్చుతూ బహుళజాతి కంపెనీలకు అనుకూలంగా రోడ్ల విస్తరణ చేపడుతున్నారని న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎట్టి ప్రసాద్, బానోతు ఊక్లా పేర్కొన్నారు. ఈమేరకు శుక్రవారం మండలంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన పార్టీ సమావేశంలో వారు మాట్లాడుతూ రోడ్ల విస్తరణలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు , నివాసాలు, వ్యాపార సముదాయాలు కనుమరుగు అవుతాయన్నారు. చిన్న చిన్న వ్యాపారాలతో జీవనోపాధి పొందుతున్న చిరు వ్యాపారులు రోడ్ల విస్తరణ వల్ల బతుకుదెరువు కోల్పోతారని అన్నారు. నాయకులు మల్లికార్జున్‌రావు, నెల్లూరి నాగేశ్వర్‌రావు, నోముల భానుచందర్, తోట కూరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



సైదులు పెంచుతున్న వివిధ రకాల మొక్కలు

పడేయకుండీ..!

పనికిరాని ప్లాస్టిక్ డబ్బాల్లో మొక్కల పెంపకం ● చిరుద్యోగి సైదులు 'పచ్చటి' ప్రయత్నం

అశ్వారావుపేటరూరల్:

కాదేదీ వ్యర్థం అన్నట్లు..వినియోగించిన ప్లాస్టిక్ డబ్బాలను ఎంచక్కా పూలకుండీలుగా చేసేశారు. వాటిల్లో పచ్చటి మొక్కలను పెంచి..ఆహ్లాదాన్ని పంచుతున్నారు అశ్వారావుపేట ఐటీడీఏ సబ్ డివిజన్ కార్యాలయంలో అటెండర్‌గా పని చేస్తున్న ఎం.సైదులు. ఈయన ఆఫీస్ సమీపంలోని ప్రభుత్వ క్వార్టర్‌లో నివాసం ఉంటూ..వృథాగా పడి ఉన్న మంచినూనె క్యాన్లు, పాడైన మినరల్ వాటర్ క్యాన్లు, పగిలిన టబ్, పనికిరాని ప్లాస్టిక్ బకెట్లు, చెత్త వేసుకునే డస్ట్ బిన్లు, ప్లాస్టిక్ జగ్గులు, పెద్దపెద్ద మూతలు, వృథా పైపులు, చిన్నపాటి రేకు డబ్బాలను పూలకుండీలుగా మార్చారు. పూలు, పండ్ల మొక్కలు, ఔషధ, క్రోటాన్ మొక్కలను సంరక్షిస్తున్నారు. కలబంద, కనకాంబరాలు, గోరింటాకు, బంతి పూల మొక్కలు, పామాయిల్, నిమ్మ, జామ, కరివేపాకు, మందారం, సీతాఫలం, గూలాబీ, పనస, బొప్పాయి ఇలా తీరొక్క మొక్కలు చక్కగా పెరుగుతున్నాయి. మనసు పెడితే..ఏదీ నిరుపయోగం కాదని, మన ఇళ్లల్లో ఉండే ప్లాస్టిక్ డబ్బాలను పడేయకుండా ఎంచక్కా మొక్కలు పెంచేయండని ఆయన సూచిస్తున్నారు.



ప్లాస్టిక్ ఖాళీ నూనె డబ్బాల్లో..



మట్టి కుండలో మొక్క..



డస్ట్‌బిన్లలో..



మూలన పడేసిన మినరల్ వాటర్ క్యాన్‌లో..



డబ్బు ఆదా..ఆనందం

ఖాళీ డబ్బాల్లో చాలాకాలంగా మొక్కలు పెంచుతున్నా. అవి పెరిగి పూలు పూస్తుంటే ఎంతో ఆనందంగా అనిపిస్తోంది. డబ్బు పెట్టి కొనకుండానే పూల కుండీలుగా మనమే చేసుకోవచ్చు. మొక్కలు పెరిగితే ఇంటి ముందు చాలా మంచిగా అనిపిస్తుంది.

– ఎం.సైదులు, ఐటీడీఏ చిరుద్యోగి, అశ్వారావుపేట



ఇంటి వద్ద ఖాళీ ప్రదేశంలో..

అనారోగ్యం

గప్‌చిప్స్‌గా..



బొమ్మలు కలిగిన చిప్స్ ప్యాకెట్లు



ఆటబొమ్మలు..ప్రమాద ఘంటికలు

పిల్లల గొంతులో, కడుపులో ఇరుక్కుపోయి చిక్కులు

చిప్స్ కావాలి..పిల్లలు ఒక్కటే మారాం. అందులో ఉండే..ఆటవస్తువుల కోసం ఏడిచిమరీ కొనమంటారు. రకరకాల నాణేలు, విజిళ్ల, ఉంగరాలు, కార్టూన్ బొమ్మలు చేతబట్టి ఆడుకునే క్రమంలో మింగేస్తున్నారు. గొంతులో ఇరుక్కొని ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారు. కొన్నిరకాల నాసిరకం చిప్స్ తిని అనారోగ్యం పాలవుతున్నారు. తల్లిదండ్రుల అప్రమత్తతతోనే పిల్లలను కాపాడుకోగలుగుతారని వైద్యులు సూచిస్తున్నారు. ఆటబొమ్మలు కాస్తా..ప్రమాద ఘంటికలు మోగిస్తున్న తీరుపై 'సాక్షి' ప్రత్యేక కథనం.

కొత్తగూడెంటౌన్:

ఇటీవల కాలంలో కొన్ని రకాల చిప్స్ ప్యాకెట్లలో వివిధ రకాల ఆట బొమ్మలు వస్తున్నాయి. వీటితో ఆడుకునేందుకు పిల్లలు పదేపదే ఆ ప్యాకెట్లను కొనేలా ఆయా కంపెనీలు మరింత వ్యాపారం పెంచుకుంటున్నాయి. బడా కంపెనీలను పోలినట్లే..స్థానికంగా కొందరు రంగురంగుల ప్యాకెట్లలో చిప్స్, వివిధ బిర్యానీల పేరిట తిను బండారాలను అమ్మేస్తున్నారు. రూపాయి నుంచి మొదలైన ప్యాకెట్ ధర రూ.2, రూ.5, రూ.10 చొప్పున విక్రయిస్తున్నారు. చిన్నారులు ఏడుస్తున్నారని పెద్దలు కూడా ఆయా చిప్స్ ప్యాకెట్లను అమ్ముతున్నారు. కానీ.. చాలా మంది పిల్లలు ఆడుకుంటూ ఆట వస్తువులను మింగేస్తున్నారు. అవి కడుపుల్లో ఇరుకుపోయి..పిల్లలను అల్లడంతల్లడం చేసేస్తున్నాయి. ముఖ్యంగా స్పిన్నింగ్ వీల్స్ దగ్గర నుంచి కాయిన్లు, విజిళ్ల, చేతి ఉంగరాలు, వాచ్ బ్యాటరీలు, కార్టూన్ బొమ్మలు, ఇతర పలు రకాల ఆటవస్తువులు చిప్స్ ప్యాకెట్లలో వస్తున్నాయి. చిప్స్, ఇతర తినుబండారాలు తిన్నాక ఆట వస్తువులను నోట్లో పెట్టుకుని ఆడుకుంటూ తెలిసో, తెలియకో మింగేస్తున్నారు. బొమ్మలు రెండు నుంచి మూడు అంగులాల సైజ్‌లో ఉండడం, తినుబండారాల రుచి వాటికి కూడా అంటుకుని ఉంటుండడంతో కావాలనే కొన్నిసార్లు నోట్లో వేసుకుంటున్నారు. ఇవి ఇరుక్కుపోయి మాట రాకపోవడం, బలవంతంగా దగ్గు వస్తుండటం, ఆయాసం రావడం, గాలి కష్టంగా పీల్చడం వంటి లక్షణాలను గుర్తిస్తే వెంటనే ప్రాథమిక చికిత్స అందించాలి. ప్రమాదాన్ని గుర్తించిన వెంటనే చిన్నారులను వెనుకభాగం నుంచి పొట్టపై చేతులుపెట్టి, గట్టిగా అధిమి పట్టుకుని నొక్కాలి. మరో విధానంలో పిల్లలను తల కిందులుగా వేలాడదీసి ఉంచడం వల్ల గొంతులోగానీ, అన్నవాహికలోగానీ ఇరుక్కుపోయిన వస్తువులు బయటకొస్తాయి.





జాగ్రత్తలు ఇలా..

- పిల్లలు ఆడుకునేప్పుడు వారి నోటికంటే కొంచెం పెద్దసైజులో ఉండే ఆట వస్తువులు ఇవ్వాలి.
- తినుబండారాలతో వచ్చే ఆట వస్తువులను కొద్దిసేపు ఆడుకోనిచ్చి, వాటిని దూరంగా పడేయాలి.
- పిల్లలు ఆడుకునేప్పుడు తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు వారిని గమనిస్తుండాలి.
- చిన్న,చిన్న వస్తువులను ఇళ్లల్లో పిల్లలకు అందకుండా, ఎత్తులో దాయాలి.
- చిన్నారులు నోట్లో ఆటవస్తువులు పెట్టుకున్నప్పుడల్లా వారిని వారించాలి.



చిన్నారి అన్నవాహికలో ఇరుక్కున్న నాణెం ఎక్స్‌రే



చిన్నారి ఊపిరితిత్తుల్లోకి వెళ్లిన ఆట వస్తువు

ఇవి ప్రమాదకరమే..

ఇటీవల చిన్నపిల్లలు ఆట వస్తువులను నోట్లో పెట్టుకుని అనుకోకుండా మింగేస్తున్నారు. దీంతో వారు ప్రమాదాలకు గురవుతున్నారు. కాయిన్స్ మింగారని, ఆట వస్తువులు గొంతులోకి, కడుపులోకి జారిపోయాయని మా ఆస్పత్రికి ఇలాంటి కేసులు తరచుగా వస్తూనే ఉన్నాయి. తల్లిదండ్రులే తమ పిల్లలను పర్యవేక్షించుకోవాలి. ఒకవేళ మింగితే వెంటనే ఆస్పత్రికి తేవాలి. ఈ చిప్స్ ప్యాకెట్లలోని వస్తువులు చిన్నారులకు ప్రమాదకరంగా మారుతున్నాయి.

– డాక్టర్ జి.రవిబాబునాయక్, ఈఎన్‌టీ స్పెషలిస్ట్, కొత్తగూడెం





ఎంతకని తిరగాలి..?

నగదు డ్రా చేయడానికి పట్టణంలోని అన్ని ఏటీఎంల వద్దకు వెళ్లాను. ఎక్కడ చూసినా డబ్బులే లేవు. అసలు కొన్నిచోట్ల పనిచేయడమే లేదు. బ్యాంకు అధికారులు స్పందించాలి. ఖాతాదారులకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరుతున్నా.

– పి.రవిరాజు, కొత్తగూడెం



ఎప్పుడూ రద్దీగా ఉండే హెడ్డాఫీస్ ఏటీఎం వెలవెలబోతూ..



సింగరేణి హెడ్డాఫీస్ వద్ద నగదు లేని ఏటీఎంలు

దేవుడ్రా



రామవరంలో నగదు నిల్వలు లేని ఎస్‌బీఐ ఏటీఎం

ఏటీఎంలు పనిచేయక, డబ్బులు రాక జనం తిప్పలు

చుంచుపల్లి: బ్యాంకుల ఏటీఎం కేంద్రాల్లో వినియోగదారులు డబ్బులు తీసుకునేందుకు వెళితే నిరాశే ఎదురవుతోంది. ముఖ్యమైన బ్యాంకుల ఏటీఎం సెంటర్ల వద్ద 'ఔట్ ఆఫ్ సర్వీస్' అనో, 'క్యాష్ నాట్ అవైలబుల్ ' అనో కనిపిస్తోంది. కొన్ని కేంద్రాలయితే చాలా కాలంగా ఉపయోగంలోనే ఉండట్లేదు. అత్యవసరంగా నగదు తీసుకోవాల్సిన వారు..సమయానికి ఇవి పనిచేయక, చేతిలో పైసలు లేక దేవుడా..అని ఆవేదన చెందుతున్నారు. కొత్తగూడెం పట్టణ పరిసర ప్రాంతాల్లో 20కిపైగా ఏటీఎంలలో సరైన నగదు నిల్వలు లేవు. నగదు జమ చేసే సిబ్బందిపై పర్యవేక్షణ లేక ఈ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. కొత్తగూడెం హెడ్డాఫీస్, చిట్టి రామవరం, రామవరం, పోస్టాఫీస్ సెంటర్, సూపర్‌బజార్, ఎస్‌బీహెచ్ పోస్టాఫీస్, గణేష్ టెంపుల్, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి సెంటర్లలో గల వివిధ బ్యాంకుల ఏటీఎంలలో డబ్బు నిల్వలు లేవు. నిత్యం రద్దీగా ఉండే రామవరం ప్రధాన సెంటర్ ఏటీఎం పూర్తిగా పనిచేయట్లేదు.





ఖమ్మం బైపాస్‌రోడ్డు ఏటీఎం పనిచేయక.. పైపులు పెట్టుకున్న దుకాణదారుడు

ఖమ్మంలో మొరాయింపు..

ఒకవైపు పండుగ సీజన్ మొదలైంది. మరోవైపు నెలలో మొదటి వారం జీతాలు తీసుకునే సమయం. అయినా ఖమ్మం నగరంలోని ఏటీఎంలు పనిచేయట్లేదు. కొన్నింటిలో నగదు లేదని చెబుతుండగా..మరికొన్ని సాంకేతిక సమస్యలతో నిరుత్సాహ పరుస్తున్నాయి. నగరంలో చాలా ఏటీఎంలలో ఇదే పరిస్థితి కనిపిస్తోంది.

– సాక్షిఫొటో జర్నలిస్ట్, ఖమ్మం



ఇబ్బంది పడ్డా..

కొత్తగూడెం ఏటీఎంలలో డబ్బులు లేక చాలా ఇబ్బంది పడ్డా. పొద్దటి పూట ఏ సెంటర్‌కు పోయినా..డ్రా చేసుకునే చాన్సే ఉండడం లేదు. ఇలా అయితే..మేమేం చేయాలి. ఎప్పటికప్పుడు డబ్బు నిల్వలు జమ చేసేలా చూడాలి.

– కె.దేవాదానం